జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 12 జూలై 2026 | సంపుటి: 19 | సంచిక: 127 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , ఆషాఢ మాసము , తిథి: అష్టమి - 12:24:15 వరకు నక్షత్రంరేవతి - 16:01:03 వరకు కరణంకౌలవ - 12:24:15 వరకు, తైతిల - 23:37:15 వరకు పక్షంకృష్ణ యోగంఅతిగణ్ఢ - 12:37:21 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## భారత్-న్యూజిలాండ్ బంధం మరింత బలోపేతం

- ఈ ప్రయాణం ముందుందు మరింత విజయవంతమవుతుంది
- ప్రవాస భారతీయులు కృషి ఇందుకు ప్రధాన కారణం
- న్యూజిలాండ్ పర్యటనలో ప్రవాస భారతీయులతో మోడీ
- ముగిసిన ప్రధాని మోడీ వారం రోజుల విదేశీ పర్యటన

ఆక్లాండ్,జులై 1(ప్రజాజ్యోతి): భారత్-న్యూజిలాండ్ వాకా(బోటు) ఇప్పుడు నూతన మిగతా1 2లో..

## సెమికండక్టర్ రంగంలో మరో కీలక ముందడుగు

హైదరాబాద్‌లో తొలి సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీ హబ్
టీ-వర్క్స్‌లో హబ్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్,జులై 1(ప్రజాజ్యోతి): సెమికండక్టర్ రంగంలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక ముందడుగు వేసింది. దేశంలోనే తొలి సీఎంపీ కెమికల్ మెకానికల్ పాలిషింగ్ ప్యాడ్ టెక్నాలజీ హబ్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. టీ-వర్క్స్‌లో ఏర్పాటు మిగతా 2లో..



# ఇక మూగబోయేనోయి..

## ప్రముఖ గాయని జానకి కన్నుమూత

భారతీయ సినీ సంగీత ప్రపంచంలో తనకంటూ ఒక సువర్ణాధ్యాయాన్ని లిఖించుకున్న ప్రముఖ గాయని, 'దక్షిణ భారత గాన కోకిల'గా ప్రఖ్యాతి గాంచిన ఎస్.జానకి (శిష్టా శ్రీరామమూర్తి జానకి) ఇకలేరు. గత కొంతకాలంగా వయోభారంతో బాధపడుతున్న ఆమె, శనివారం, జూలై 11న కర్ణాటకలోని మైసూరులో గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఆమె వయసు 88 సంవత్సరాలు. ఆరు దశాబ్దాల పాటు తన గాన మాధుర్యంతో కోట్లాది మంది సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేసిన జానకమ్మ మరణంతో భారతీయ సినీ సంగీత ప్రపంచంలో ఒక శకం ముగిసినట్లయింది. ఆమె మనవరాలు అప్సర వైద్యుల ఈ విషయాన్ని ధ్రువీకరించారు.

- వయోభారంతో మైసూరులో మృతి
- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి
- 9 ఏళ్ల నుండే నేపథ్య గాయనిగా ప్రయాణం
- దాదాపు ఆరు దశాబ్దాల పాటు సినీ ప్రయాణం
- వేలాది పాటలు ఆలపించిన గాయని జానకి
- 50 వేలకు పైగా పాటలు పాడిన గాన కోకిల
- జానకికి నాలుగుసార్లు జాతీయ పురస్కారం

మైసూరు,జులై 11(ప్రజాజ్యోతి): సుస్వరాల గొంతుక మూగబోయింది. తన గాన మాధుర్యంతో తెలుగు శ్రోతలను అలరించిన గంధర్వ గాయని పరలోకానికేగారు. ప్రముఖ గాయని ఎస్.జానకి కన్నుమూశారు. మైసూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. ఆమె వయసు 88 సంవత్సరాలు. వయోధిక సమస్యలతో ఆమె కన్నుమూసినట్లు మనవరాలు అప్సర విద్యుల ఇన్‌స్టా వేదికగా ప్రకటించారు. దక్షిణ భారత గానకోకిలగా పేరుగాంచిన ఆమె అన్ని భాషల్లో కలిపి ఆమె సుమారు మిగతా 2లో..

### జానకి మరణంపై ప్రముఖుల సంతాపం

ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన

హైదరాబాద్,జులై11(ప్రజాజ్యోతి): ప్రముఖ గాయని ఎస్. జానకి మృతి పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. దక్షిణ భారత సినీ సంగీత ప్రపంచంలో జానకి తన గళమాధుర్యంతో సంగీతాభిమానుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని తెలిపారు. అనేక చిత్రాల్లో పాత్ర సన్నివేశాలకు, సందర్భాలకు అనుగుణంగా నవరసాలను పలికిస్తూ పాడిన పాటలు శ్రోతలను మంత్ర ముగ్ధులను చేశాయని పేర్కొన్నారు. వారు తెలుగు వారు కావడం తెలుగు ప్రజలకు గర్వకారణమని పేర్కొన్నారు. తెలుగు, తమిళం, హిందీతో పాటుగా మొత్తం

## వియత్నాంలో ఘోర ప్రమాదం

- పర్యాటక బోటు బోల్తా పడి 19మంది జలసమాధి
- పలువురు పరిస్థితి విషమం.. ఆస్పత్రిలో చికిత్స
- విహార యాత్రకు వెళ్లిన తెలుగువాళ్లలో పలువురు మృతి
- మృతుల్లో కడప, మచిలీపట్నలంకు చెందిన వారు
- రంగంలోకి దిగిన భారత ఎంబసీ, హెల్ప్‌లైన్ ఏర్పాటు
- వియత్నాం ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని మోడీ దిగ్భ్రాంతి
- బాధిత కుటుంబాలకు ప్రధాని సానుభూతి ప్రకటన



హనోయ్,జులై 1(ప్రజాజ్యోతి): వియత్నాంలో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఫు క్వాక్ ద్వీపం సమీపంలో భారతీయ పర్యాటకులతో వెళ్తున్న బోటు ఒక్కసారిగా తీవ్రమైన అలలకు బోల్తా పడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 19 మంది తెలుగు పర్యాటకులు జలసమాధి అయ్యారు. వెంటనే రంగంలోకి దిగిన సహాయ బృందాలు రక్షణ చర్యలు చేపట్టారు. స్థానిక అధికారులతో కలిసి నేవీ సిబ్బంది సహాయ చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఇందులో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. భారత కాలమాన ప్రకారం మిగతా 2లో..




# ప్రభుత్వంపై ప్రతిపక్షాల దుష్ప్రచారం

కాళేశ్వరంపై బీఆర్ఎస్ నేతలు అవాస్తవాలు మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని 3 బ్యారేజీల్లో నీరు నింపకూడదని ఎన్డీఎస్ఏ తెలిపిందని, ఆ నివేదిక మేరకే కమిటీ వేసి బ్యారేజీల పునరుద్ధరణకు యత్నిస్తామని తెలిపారు. బ్యారేజీలు పునరుద్ధరించే వరకు గేట్లు ఎత్తి ఉంచాలని ఎన్డీఎస్ఏ ఆదేశించిందని, ఒకవేళ గేట్లు ఎత్తకుండా మూసివేస్తే బ్యారేజీలు పూర్తిగా దెబ్బతింటాయని, గేట్లు దించకుండా అక్కడ నీళ్లు లిఫ్ట్ చేయడం కుదరదని తెలిపారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు.

- కాళేశ్వరం నీళ్లు ఎత్తిపోయడం కుదరదు
- మేడిగడ్డ గేట్లు ఎత్తే ఉంచాలని ఎన్‌డిఎస్‌ఎ ఆదేశాలు
- గేట్లు మూస్తేనే నీరు ఎత్తి పోయడానికి అవకాశం
- గేట్లు మూస్తే ప్రాజెక్ట్ కొట్టుకు పోతుందని హెచ్చరిక
- ప్రజలను తప్పదోవ పట్టించేలా ఈటల వ్యాఖ్యలు
- బిఆర్ఎస్ నేతల సూచనలతోనే మాట మార్చిన ఈటల
- జలశక్తి మంత్రిత్వ శాఖను కలిసి అనుమతి తెస్తే అభ్యంతరం లేదు
- ఈటెల, బిఆర్ఎస్ నేతలకే నిర్వహణ బాధ్యత అప్పగిస్తా
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ స్పష్టీకరణ

హైదరాబాద్,జులై11(ప్రజాజ్యోతి): కాళేశ్వరం విషయంలో తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టాలని బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మాజీమంత్రి హరీశ్‌రావు సూచనల మేరకే ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడారని ఆరోపించారు. మిగతా 12లో..

## సీఎం రేవంత్‌తో ఎమిరేట్స్ ప్రతినిధుల భేటీ

విమాన సర్వీసులను పెంచాలని కోరిన సిఎం

హైదరాబాద్,జులై 1(ప్రజాజ్యోతి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎమిరైట్స్ వైమానిక సంస్థ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సార్థన్ శనివారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎంతో చర్చించారు. ఎమిరైట్స్ వైమానిక సంస్థ 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సీఎంను మర్యాదపూర్వకంగా ఎమిరైట్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ కలిశారు. హైదరాబాద్‌లో ఎమిరైట్స్‌ఎ- 38 సర్వీసులను ప్రారంభించేందుకు ఈ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సుముఖత వ్యక్తం చేశారు.


మిగతా 12లో..

## దారుణ హత్యలు

- షాబాద్ పరిధిలో కనీవినీ ఎరుగని దారుణం
- ఆరుగురని దారుణంగా హత్య చేసిన సైకో
- ఫోక్సో కేసు పెట్టారని ముగ్గురి హత్య
- విచిత్రంగా భార్యా ఇద్దరు పిల్లల నరికివేత
- అనంతరం గ్రామం నుంచి పరార్
- నిందితుడి కోసం గాలిస్తున్న పోలీసులు
- సైకోను పట్టుకోవాలంటూ గ్రామస్థుల ఆందోళన
- పోలీస్ స్టేషన్ ముందు గ్రామస్థుల ధర్నా
- ఎమ్మెల్యే కాలే యాదయ్యను నిలదీసిన ప్రజలు
- ఎస్ఐ సస్పెన్షన్.. నిందితుడి ఆచూకీకి రివార్డు
- ఘటనా స్థలిని పరిశీలించిన సిపి తరుణ్ జోషి
- నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు
- సొంత భార్యా పిల్లను చంపడంపై సిపి అనుమానం

రంగారెడ్డి,జూలై11(ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లాలోని షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. పోక్సో కేసులో జైలు నుంచి వచ్చిన ఓ కిరతాకుడు నరమేథం సృష్టించాడు. ఏకంగా ఆరుగురిని దారుణంగా నరికి చంపాడు. ఆరుగురు హత్యకు గురైన ఘటన కలకలం సృష్టించింది. షాబాద్ మండల కేంద్రంలోని దైవాలగూడలో శుక్రవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. పోక్సో కేసు పెట్టారనే కక్షతో రాజ్‌కుమార్ (28) అనే దుర్మార్గుడు ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. మిగతా 2లో..

రంగారెడ్డి జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. రాజ్ కుమార్ అనే వ్యక్తి ఆరుగురిని కత్తితోపోడిచి దారుణంగా హత్య చేశాడు. భార్య, ఇద్దరు పిల్లలతో పాటు మరో ముగ్గురిని హత్య చేశాడు. పోక్సో కేసు పెట్టారన్న కక్షతో నిందితుడు ఈ హత్యకు పాల్పడ్డాడు. మే 16వ తేదీన బాధితురాలి తల్లి కేసు పెట్టారు. ఈ నేపథ్యంలో 28 సంవత్సరాల వయస్సున్న రాజ్ కుమార్ బెయిల్‌పై తిరిగొచ్చి కక్షతో బాధిత బాలిక, బాలిక తల్లి, నానమ్మ, నిందితుడి భార్య సరిత, మూడేళ్ల కుమార్తె, రెండేళ్ల కుమారుడు హత్యకు గురైనట్లు పోలీసులు తెలిపారు.



## బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా తెలంగాణ

హైదరాబాద్, చెన్నై, బెంగళూరును కలుపుతూ కారిడార్

- దేశంలో 7 బుల్లెట్ ట్రైన్లకు మూడు తెలంగాణకే
- దేశ వ్యాప్తంగా 1,300 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ
- ఇప్పటికే 260 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పూర్తి
- ఎలక్ట్రానిక్స్, ఐటీ, చిప్ డిజైన్ రంగాల్లో ముందంజ
- సెమీ కండక్టర్ రంగంలో నైపుణ్యాలకు కొరత
- యువత ఈ అవకాశాలు అందిపుచ్చుకోవాలి
- సాంకేతికత పాత్ర అంశంపై అశ్వినీ వైష్ణవ్

హైదరాబాద్, జులై 1(ప్రజాజ్యోతి): తెలంగాణకు రైల్వే బడ్జెట్‌ను కేంద్రం భారీగా పెంచిందని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. తెలంగాణ బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా మారబోతోందని మిగతా 12లో..





## కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ కరువు

- గోదావరిలో నీళ్లు ఉన్నా ఉపయోగించుకోని దరిద్రం
- కావాలనే నీటిని వృధాగా వదులుతున్నారు
- మీడియా సమావేశంలో మరోమారు కేటీఆర్ విమర్శలు
- కావాలనే కన్నెపల్లి పంపులు తెరవడం లేదు
- మరోమారు ప్రభుత్వంపై హరీష్ రావు ఆరోపణలు

హైదరాబాద్,జులై11(ప్రజాజ్యోతి): ఇది కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. 2022 వరదల మిగతా 12లో..

## రాష్ట్రంలో మూడో డిస్కం సేవలు

టీజీఆర్‌పీడీసీఎల్‌కు గ్రీన్ సిగ్నల్
వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కొనసాగింపు
మోటర్లకు మీటర్లు బిగించవద్దని ఆదేశం
నాలుగు నెలల తర్వాత కార్యకలాపాలు

హైదరాబాద్,జులై11(ప్రజాజ్యోతి): తెలంగాణ రైతు విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఆర్‌పీడీసీఎల్)కు విద్యుత్ నియంత్రణ మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈఆర్‌సీ ఆదేశాలతో రాష్ట్రంలో మూడో డిస్కం సేవలు అందుబాటులోకి వచ్చాయి. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ను యథావిధిగా కొనసాగించాలని, మోటర్లకు మీటర్లు బిగించవద్దు అని కమిషన్ ఆదేశించింది. ఉద్యోగుల హక్కులు, సీనియారిటీ, పెన్షన్, రిజర్వేషన్ రోస్టర్, పదోన్నతి అవకాశాలకు ఎలాంటి నష్టం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయాలని మిగతా 12లో..

# సంపాదకీయం

## గందరగోళంగా సర్ ప్రక్రియ !

సర్ ప్రక్రియలో గందరగోళం కనిపిస్తోంది. బిఎల్‌వోలు ఎక్కడా సరిగా కనిపించడం లేదు. ముఖ్యంగా హైదరాబాద్ పట్టణంలో గేటెడ్ కమ్యూనిటీల్లో వారి ఆచూకీ లేదు. కనీసం సంప్రదించిన దాఖలాలు లేవు. మరోవైపు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ సర్ తుది అంకానికి చేరుకుంది. అధికారికంగా 14వ తేదీ ఆఖరు గడువు అయినా ఎన్యూమరేషన్ ఫారాలను బీఎల్‌వోలకు అందజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. డిజిటలైజేషన్‌కు సమయం కావాల్సి ఉండడంతో అధికారులు ముందస్తు జాగ్రత్త తీసుకుంటున్నారు. మరోవైపు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నా ప్రజల్లో ఆశించిన స్పందన రావడం లేదని అధికారులు వాపోతుండగా ఆ ఫారాలను పూరించడం కష్టతరమని రాజకీయ పార్టీల ఏజెంట్లు వ్యాఖ్యానిస్తున్నారు. 'సర్' పక్రియలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. చివరి రోజులు సర్వర్ సమస్య తలెత్తకుండా చూసుకోవాల్సి ఉంటుంది. ఇకపోతే ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఒక వ్యక్తికి ఒక్కచోటే ఓటు ఉండాలని.. అలాకాకుండా రెండు, అంతకన్నా ఎక్కువ చోట్ల ఓటు ఉంటే అది చట్టవిరుద్ధమని తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలా ఉంటే ఏడాది జైలు శిక్ష, జరిమానా పడుతుందని హెచ్చరించారు. ఇదంతా ఒక ఎత్తయితే ప్రవాసుల ఓట్ల గురించి ఎక్కడా ప్రస్తావించడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి లక్షల మంది జీవనోపాధి కోసం విదేశాల్లో ఉంటున్నారు. వారు అడపాదడపా వచ్చి వెళుతుంటారు. వారి గురించి ఎన్నికల సంఘం తెలియ చేయాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలోని ఓటరు జాబితా ఆధారంగా.. ఎవరికైనా రెండు చోట్ల ఓటు ఉంటే గుర్తించగలుగుతారు. అదే రెండు రాష్ట్రాల్లో ఉంటే దాన్ని ఈసీఐ గుర్తించాల్సి ఉంటుంది. ఒకే వ్యక్తికి రెండు మూడు చోట్ల ఓట్లు ఉన్నట్లు గుర్తిస్తే, విచారణ జరిపి చర్యలు తీసుకుంటారని అంటున్నారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇచ్చి రెండు చోట్లా ఓటుహక్కు పొందినవారికి ఈసీఐ జారీచేసే నోటీస్ ఆధారంగా... ఏడాది జైలు శిక్షతో పాటు పెనాల్టీ కూడా పడుతుందని సీఈవో హెచ్చరించారు. 'సర్' ముఖ్య ఉద్దేశం.. ఓటర్ల జాబితాలో చనిపోయిన వారి పేర్లను తొలగించడం, ఇతర తప్పులను సరిదిద్ది జాబితాను పూర్తిస్థాయిలో ఆధునీకరించడం లక్ష్యం. ప్రతి ఒక్క ఓటరూ ఈ పక్రియలో పాల్గొనాల్సిందేనని.. సాధారణ పౌరుల నుంచి సీఎం, పీఎం దాకా ప్రతి ఒక్కరూ ఎన్యూమరేషన్ ఫారం నింపాల్సిందేనని.. ఎవరికీ మినహాయింపులు ఉండవని ఇసి స్పష్టం చేసినా, సామాన్యుల చెంతకరు వెళ్లాల్సిన బిఎల్‌వోలు వెళ్లకుంటే దానికి ఎవరు బాధ్యతులన్నది ప్రశ్న. జీవనోపాధికై గల్ఫ్ తదితర దేశాలకు వెళ్లిన తెలుగువారిలో అత్యధికులు గ్రామీణులే. వీరి విద్యార్హతలు అంతంత మాత్రమే. చిన్న చితకా పనులు చేస్తూ ప్రతి నెలా క్రమం తప్పకుండా కొంత డబ్బును తమ కుటుంబాలకు పంపుతూ స్వదేశంలోని కుటుంబాలను పోషించుకుంటున్నారు. నే ఈ శ్రామిక జనులలో ఎక్కువ భాగం బడుగు, బలహీన వర్గాల వారే. పరాయి దేశంలో నివసిస్తున్నా, వారి మనసంతా సొంతూరు చుట్టే ఉంటుంది. సర్ కార్యక్రమంలో భాగంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మొదలైన ఆ 'సవరణ' పక్రియ అసంఖ్యాక ప్రవాసులపై ప్రత్యక్ష, పరోక్ష ప్రభావం చూపించడం ఖాయం. ఇప్పటి వరకు 'సర్' పూర్తయిన రాష్ట్రాలలో లక్షలాది వలస కార్మికులు, మహిళలు నష్టపోయారు. ఉపాధి వలసలు ఎక్కువగా ఉన్న తెలుగు రాష్ట్రాల్లో 'సర్' ప్రభావం ఉంటుంది. ప్రవాస కార్మికులు అవగాహనా రాహిత్యంతో ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు. వారికి సరైన మార్గదర్శకత్వం చేసే నాయకత్వం కూడా కరువయింది. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం, ఒక వ్యక్తి ఒక ప్రదేశంలో ఆరు నెలలకు మించి నివాసం ఉండని పక్షంలో అతను లేదా ఆమె పేరును తొలగించడం ఖాయం. ప్రవాసులే కాదు, రాజకీయ నాయకులు సైతం ఓటరుగా తాము నమోదైన ప్రదేశాలలో నివసిస్తూ ఉండరనేది వేరే విషయం. ప్రవాసులు తమ పాస్‌పోర్టుల్లో చిరునామాగా పేర్కొన్న ప్రదేశంలో ప్రవాస ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉన్నది. అయితే దేశవ్యాప్తంగా ఇలా ప్రవాస ఓటరుగా నమోదు చేసుకునే వారి సంఖ్య స్వల్పమే. ప్రవాస ఓటరుగా నమోదయితే రేషన్‌కార్డు గల్లంతవుతుందనే భయానికి తోడుగా పేర్లు, వయస్సులోని వ్యత్యాసాల కారణంగా ఈ రకమైన నమోదుకు అత్యధికులు ఇష్టపడడం లేదు. ప్రవాసులకు సంబంధించిన ఈ కీలక అంశాలపై సరైన సమాచారంతో సుదూర దేశంలో బతుకు దెరువు పొందుతున్న వారికి స్థానిక నాయకులు దిశా నిర్దేశర చేయవల్సిన అవసరం ఉంది. విదేశాలలో, ప్రత్యేకించి గల్ఫ్ దేశాలలో ఉపాధి పొందుతున్న తెలుగువారు లక్షల సంఖ్యలో ఉన్నారు. ఈ తెలుగు ప్రవాసుల ఉనికి విషయమై ఉభయ తెలుగు రాష్ట్రాల్ లో పాలకులకుగానీ, రాజకీయ పక్షాలకుగానీ ఎలాంటి సూచనలు చేయడం లేదు. ఇలా ఇక్కడ లేని వారి పేర్లు తొలగిస్తే విదేశాల్లో బతుకుదెరువు కోసం పోయిన వారి ఓట్లు గల్లంతు అవుతాయి. తెలంగాణలోని నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ లాంటి జిల్లాలోని పలు గ్రామాల వారు అనేక మంది గల్ఫ్ దేశాలలో జీవనోపాధి పొందుతున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలోని గ్రామీణ ప్రాంతాలతో పాటు హైదరాబాద్ మహానగర పాతబస్తీలోని అన్ని నియోజకవర్గాల నుంచి కూడా గల్ఫ్‌కు వలస వచ్చిన ఓటర్లు గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. వీరంతా జాగ్రత్త పడకపోతే ఓటు గల్లంతు ఖాయం.

## జానకి మరణంపై ప్రముఖుల సంతాపం

మొదటిపేజీ తరువాయి..

17 భాషల్లో 50 వేలకు పైగా పాటలు పాడి ఎన్నో జాతీయ పురస్కారాలు అందుకున్నారని గుర్తుచేశారు. జానకమ్మ గారి మరణం భారతీయ చలన చిత్ర పరిశ్రమకే కాకుండా కోట్లాది సంగీతాభిమానులకు తీరని లోటు అని పేర్కొన్నారు. భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ జానకి గారు కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇక ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా జానకి మృతిపై విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సంతాపం తెలిపారు. "దక్షిణాది గానకోకిల, పద్మభూషణ్ గ్రహీత (తిరస్కరించినప్పటికీ గౌరవించబడే) ఎస్. జానకి అమ్మగారి మరణవార్త మమ్మల్ని తీవ్రంగా కలచివేసింది. తెలుగు నేల కన్న గర్వకారణమైన కుమార్తె జానకమ్మ. ఆమె ఆరు దశాబ్దాల పాటు సాగించిన స్వర ప్రయాణం భారతీయ చలనచిత్ర సంగీత చరిత్రలో సాటిలేని ఒక అద్భుతమైన వారసత్వాన్ని నిర్మించింది. తన అమృత గాత్రంతో తరతరాల శ్రోతలను మంత్రముగ్ధులను చేసిన ఆమె పాటలు ఎప్పటికీ సజీవంగా ఉంటాయి. భారతీయ చలనచిత్ర సంగీతానికి ఆమె అందించిన అమూల్యమైన సేవలు మరియు ఘనతలు శాశ్వతంగా గుర్తింపబడతాయి. ఈ కష్టసమయంలో ఆమె కుటుంబ సభ్యులకు, కోట్లాది మంది అభిమానులకు, మరియు యావత్ సంగీత ప్రపంచానికి మా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాము. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాము." అంటూ ట్వీట్ చేశారు. ఇక మెగాస్టర్ చిరంజీవి కూడా ఎక్స్ ద్వారా జానకి మృతికి సంతాపం తెలిపారు. 'జానకమ్మ గారి మరణవార్త నా హృదయాన్ని ఎంతో కలచివేసింది. నా సినీ ప్రయాణంలో ఎన్నో మరపురాని పాటలకు ఆమె తన అపురూపమైన గాత్రాన్ని అందించారు. మేము తెరపై పలికించిన ఎన్నో భావోద్వేగాలకు ప్రాణం పోసింది ఆమె స్వరమే.నా కెరీర్‌లో ప్రేక్షకులు ప్రేమగా గుర్తుంచుకున్న ఎన్నో పాటల వెనుక జానకమ్మ గారి మధుర గాత్రం ఉంది. ఆ పాటలు వినిపించిన ప్రతిసారీ, ఆ రోజులు... ఆ జ్ఞాపకాలు... మళ్లీ కళ్లముందు సజీవంగా నిలుస్తాయి. జానకమ్మ గారు ఒక గాయని మాత్రమే కాదు... భావాన్ని స్వరంగా మార్చిన అసాధారణ కళాకారిణి. ఆమె పాడిన ప్రతి పాట ఒక జ్ఞాపకం... ఒక అనుభూతి... ఒక జీవితకాలపు అనుబంధం. ఈ రోజు మనం సంగీత ప్రపంచంలోని ఓ మహోన్నత శిఖరాన్ని కోల్పోయాం. కానీ ఆమె గానం ఎన్నో తరాలకు స్ఫూర్తిగా, మన జీవితాలకు నేపథ్య సంగీతంగా చిరకాలం మార్మోగుతూనే ఉంటుంది. శ్రీమతి ఎస్. జానకి గారి కుటుంబ సభ్యులకు, ఆత్మీయులకు, ఆమెను అభిమానించే కోట్లాది సంగీతాభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. జానకమ్మ గారు... మీ స్వరం ఎప్పటికీ అమరం. ఓం శాంతి.' అంటూ సానుభూతి తెలిపారు. ఇక బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా జానకి మృతిపై స్పందించారు. 'ప్రముఖ గాయని ఎస్ జానకి గారి మరణవార్త ఎంతో బాధాకరం! తన మధురమైన గాత్రంతో నవరసాలు పండించగలిగే దిగ్గజ గాయని ఎస్ జానకి గారు. సుమారు ఆరు దశాబ్దాల పాటు, వివిధ భారతీయ భాషల్లో కొన్ని వేల పాటలు పాడి భారతీయులను అలరించారు.జానకి గారు తన బాల్యంలో కొన్నేళ్లు నేను ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలో నివాసం ఉన్నారు. జానకి గారి మరణం సంగీత ప్రపంచానికి, భారతదేశ చలనచిత్ర రంగానికి తీరని లోటు. వారు భౌతికంగా మనకు దూరమైనా, వారి పాటలు సదా మనల్ని అలరిస్తూనే ఉంటాయి. ఎస్ జానకి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను' అంటూ నివాళులు అర్పించారు.

## సెమీకండక్టర్ రంగంలో మరో కీలక ముందడుగు

చేసిన ఈ హబ్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు శనివారం ప్రారంభించారు. జపాన్‌కు చెందిన తోహో కోకి సంస్థ సాంకేతిక సహకారంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రాన్ని దేశంలోని ప్రముఖ సెమీకండక్టర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పుకొచ్చారు. జపాన్‌తో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తూ అత్యాధునిక సెమీకండక్టర్ టెక్నాలజీ అభివృద్ధికి ఈ హబ్ వేదికగా నిలుస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. చిప్ తయారీ పక్రియలో అత్యంత కీలకమైన సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీ ఇకపై హైదరాబాద్‌లో అందుబాటులోకి రావడంతో దేశీయ సెమీకండక్టర్ పరిశ్రమకు ఊతం లభించనుంది. ఈ హబ్ ద్వారా విద్యార్థులు, స్టార్టప్‌లు, పరిశోధకులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణతో పాటు పరిశోధన, ఉత్పత్తి అభివృద్ధికి అవసరమైన సహకారం అందించనున్నారు. ఈ సందర్భంగా వచ్చే 18 నుంచి 24 నెలల్లో దేశీయంగా సీఎంపీ ప్యాడ్ల తయారీని ప్రారంభించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. సెమీకండక్టర్ తయారీకి అవసరమైన కీలక సాంకేతికతలను తెలంగాణలోనే అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. పరిశోధన నుంచి నైపుణ్యాభివృద్ధి, ప్రోటోటైపింగ్, చిప్ తయారీ వరకు సమగ్ర సెమీకండక్టర్ ఎకోసిస్టమ్‌ను నిర్మించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని మంత్రి శీధర్ బాబు వెల్లడించారు.

# ఇక మూగబోయేనోయి..

మొదటిపేజీ తరువాయి..

50 వేలకు పైగా పాటలను పాడారు. 1938 ఏప్రిల్ 23న గుంటూరు జిల్లా రేపల్లె మండలం పల్లపట్ల గ్రామంలో ఎస్.జానకి జన్మించారు. తెలుగు చలన చిత్రసీమంలో ఆణిముత్యాల్లాంటి పాటలకు ఆమె ప్రాణం పోశారు. తెలుగు, తమిళ, మలయాళం, కన్నడ భాషల్లో అద్భుతమైన పాటలను పాడారు. ఆమె గాన మాధుర్యానికి నాలుగు జాతీయ అవార్డులు సహా, 33 వివిధ సినీ అవార్డులు వరించాయి. సంగీత ప్రపంచానికి ఆమె సేవను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2013లో పద్మభూషణ్‌తో సత్కరించింది. తొలితరం ఘంటసాల నుంచి మలితరం బాలసుబ్రహ్మణ్యంతో కలిసి అద్భుత గీతాలు ఆలపించారు. పగలే వెన్నెలా అంటూ పలకరించిన మన జానకి లేదన్న విషయం సినీ ప్రపంచాన్ని దిగ్భ్రమకు గురిచేసింది. ప్రియమైన అమ్మమ్మ, దిగ్గజ గాయని ఎస్.జానకి కన్నుమూశారన్న వార్త తెలియజేయడానికి ఎంతో విచారిస్తున్నా. కుటుంబ సభ్యుల ప్రేమ, ఆప్యాయత మధ్య ప్రశాంతంగా మనల్ని విడిచి వెళ్లిపోయారు. ఆమె అద్భుతమైన జీవితాన్ని గడిపారు. తన గానంతో లక్షల మందికి ఆనందింపజేశారు. ఆమె ఒక దిగ్గజ గాయని. ఆమె పాటలు మధుర జ్ఞాపకాలు. ఈ దుఃఖ సమయంలో మా కుటుంబ ఏకాంతను గౌరవించాల్సిందిగా కోరుతున్నా' అని అప్సర తెలిపారు. ఎస్ జానకి మృతితో భారతీయ సంగీత ప్రపంచంలో ఓ సువర్ణ అధ్యాయానికి ముగింపు పడిందని చెప్పవచ్చు. ఏప్రిల్ 23, 1938న అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీ (ప్రస్తుత ఆంధ్రప్రదేశ్)లోని గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా పల్లపట్ల గ్రామంలో ఎస్ జానకి జన్మించారు. ఆమె తండ్రి శిష్టా శ్రీరామమూర్తి ఆయుర్వేద వైద్యునిగా, అలాగే ఉపాధ్యాయునిగా సేవలు అందించారు. జానకి బాల్యం సిరిసిల్లలో గడిచింది. తొమ్మిదేళ్ల వయసులో మొదటిసారి స్టేజ్ పెర్ఫార్మన్స్ ఇచ్చారు. అందరి ముందు సింగింగ్‌లో తన ప్రతిభ చాటారు. ఆ తర్వాత నాదస్వర విద్వాంసులు పైడిస్వామి దగ్గర సంగీతంలో ప్రాథమిక పాఠాలు అభ్యసించారు. అయితే... శాస్త్రీయ సంగీతంలో ఎవరి దగ్గర శిక్షణ తీసుకోలేదు. తమిళ సినిమా 'విధియిన్ విలయాత్తు' (1957)తో 19 ఏళ్ల వయసులో నేపథ్య గాయనిగా జానకి ప్రయాణం ప్రారంభమైంది. అక్కడ నుంచి ఆవిడ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం ఏర్పడలేదు. సుమారు ఆరు దశాబ్దాల పాటు సాగిన ఎన్నో అద్భుతమైన పాటలను శ్రోతలకు అందించారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ తదితర భాషల్లో సుమారు 48 వేలకు పైగా పాటలను ఆలపించారు.ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, జానకి కాంబినేషన్ పాటలు ఎవర్ గ్రీన్ హిట్స్. వాళ్లిద్దరూ కలిసి వేలాది పాటలు ఆలపించారు. అవన్నీ అజరామరంగా నిలిచాయి. సుమారు ఆరు దశాబ్దాల సుదీర్ఘ కెరీర్ తర్వాత 2016లో రిటైర్మెంట్ తీసుకున్నారు. ఇకపై పాటలు పాడానని చెప్పారు. అయితే... 2018లో తమిళ సినిమా 'పన్నాడి'లో తన చివరి పాటను పాడారు. జానకి గాత్రంలో మాధుర్యానికి నాలుగుసార్లు జాతీయ పురస్కారం లభించింది. ఇక రాష్ట్ర పురస్కారాల సంగతి అయితే చెప్పాల్సిన అవసరం లేదు. వివిధ రాష్ట్రాల నుంచి 33 అవార్డులు లభించాయి. భారత ప్రభుత్వం 2013లో పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రకటించగా... జానకి తీసుకోవడానికి నిరాకరించారు. సంగీత, చిత్రసీమకు తాను చేసిన సేవలకు అత్యున్నత పురస్కారమైన 'భారతరత్న' రావాలని పేర్కొన్నారు. జానకి కుటుంబ సభ్యుల విషయానికి వస్తే... 959లో వి. రామ్ ప్రసాద్‌తో జానకి వివాహం జరిగింది. ఆయన 1997లో గుండెపోటుతో మరణించారు. జానకి అసలు పేరు శిష్టా శ్రీరామమూర్తి జానకి. 1938 ఏప్రిల్ గుంటూరు జిల్లా, రేపల్లె తాలూకా, పల్లపట్ల గ్రామంలో శ్రీరామమూర్తి, సత్యవతి దంపతులకు జన్మించారు. జానకి తండ్రి శ్రీరామమూర్తి ఉపాధ్యాయుడు, ఆయుర్వేద వైద్యుడు. ఉద్యోగ రీత్యా ఈయన కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్లలో ఉండేవారు. చాలాకాలం పాటు ఆమె సిరిసిల్లలోనే పెరిగారు. ఆవిడ 60 ఏళ్ల సినీ ప్రస్థానంలో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో దాదాపు 50 వేలకు పైగా పాటలు పాడారు. వీటిలో మలయాళం, కన్నడ భాషలలో పాడినవే ఎక్కువ. ఆమె ఉత్తమ గాయనిగా 4 సార్లు జాతీయ పురస్కారం పొందారు. వివిధ రాష్ట్రాల నుంచి 31 సార్లు అవార్డులు అందుకున్నారు. 12సార్లు నంది అవార్డులు అందుకున్నారు.ఇళయరాజా సంగీత దర్శకత్వంలో పాడిన పాటలు, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంతో కలసి పాడిన పాటలు ఎంతో ప్రసిద్ధి చెందాయి. మైసూరు విశ్వవిద్యాలయం నుండి జానకమ్మ గౌరవ డాక్టరేట్ పొందారు. తమిళనాడు ప్రభుత్వం నుంచి కలైమామణి పురస్కారం పొందారు. దక్షిణ భారత కళాకారులకు సరియైన గుర్తింపు లభించడం లేదని 2013లో భారత ప్రభుత్వం ప్రకటించిన పద్మ భూషణ్ పురస్కారాన్ని ఈ మహాగాయని తిరస్కరించారు.

1957లో విధియిన్ విలయాట్టు అనే తమిళ సినిమాతో తన కెరీర్ ను ప్రారంభించిన జానకి సెప్టెంబరు 2016 న తాను పాడటం ఆపేస్తున్నట్లు ప్రకటించారు. 1938 ఏప్రిల్ 23న గుంటూరు జిల్లా రేపల్లె తాలుకా పల్లపట్ల గ్రామంలో శ్రీరామమూర్తి, సత్యవతి దంపతులకు జానకి జన్మించారు. జానకి తండ్రి శ్రీరామమూర్తి ఉపాధ్యాయుడు, ఆయుర్వేద వైద్యుడు. ఉద్యోగ రీత్యా ఆయన కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్లలో ఉండేవారు. చిన్నతనం నుంచి జానకి సంగీతం పట్ల ఎంతో మక్కువ చూపేవారు. తన మూడవ ఏట నుంచే అనేక కార్యక్రమాల్లో పాల్గొనడం మొదలుపెట్టారు. ఉద్దండులైన సంగీత విద్వాంసుల దగ్గర శిష్యరికం చేశారు. బాల్యంలోనే సినీ సంగీతం పట్ల ఆకర్షితులయ్యారు. లతా మంగేష్కర్, పి.సుశీల, జిక్కి, పి.లీల పాడిన పాటలు తన కార్యక్రమాల్లో పాడుతూ ఉండేవారు. నాదస్వర విద్వాన్ పైడిస్వామి దగ్గర సంగీతం నేర్చుకున్న జానకి తన 19వ ఏట, తన మామయ్య సలహా మేరకు, చెన్నైలోని స్టూడియోలో పాడటం ప్రారంభించారు. తొలినాళ్లలో ఏవీయం స్టూడియో గాయనిగా ఉండి, 1957లో టి.చలపతిరావు సంగీత దర్శకత్వంలో రూపొందిన తమిళ చిత్రం విధియిన్ విలాయత్తులో తన గాత్రాన్ని అందించడంలో, జానకమ్మ సినీ ప్రస్థానం మొదలయ్యింది. ఎమ్మెల్యే చిత్రం ద్వారా తెలుగువాళ్లకు దగ్గరయ్యారు. ఈ చిత్రంలో పాటలు ఆమెకు ఎంతో పేరు తెచ్చిపెట్టాయి. అలా సెలయేరులా మొదలైన ఆమె గానం... ఎన్నో మలుపులు తిరుగుతూ ఓ మహా సాగరంలా మారి తెలుగువాళ్లను మంత్రముగ్దులను చేశాయి.

## భారత్-న్యూజిలాండ్ బంధం మరింత బలోపేతం

మొదటిపేజీ తరువాయి..

ప్రయాణాన్ని ఆరంభిం చేందుకు సిద్ధంగా ఉందని, ఇరు దేశాల మధ్య భాగస్వామ్యం మరింత బలోపేతం కానుందని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రయాణం మున్ముందు మరింత విజయవంతమవుతుందనే పూర్తి నమ్మకం తనకుందన్న మోదీ.. అది తనవల్ల కాదని, అందుకు న్యూజిలాండ్‌లోని భారతీయులే కారణమన్నారు. న్యూజిలాండ్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండో రోజు పర్యటన కొనసాగింది. శనివారం ఆక్లాండ్‌లో ఆయన ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు స్నేహం, విశ్వాసం, విలువలు, బలమైన భవిష్యత్తు కోసం పరస్పర నిబద్ధతపై నిర్మితమయ్యా యని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు మోదీ. న్యూజిలాండ్ సంప్రదాయంలో విశిష్ట స్థానం కలిగిన 'వాకా'ను గురించి ప్రస్తావిస్తూ.. 'అదో పడవ మాత్రమే కాదని, ఉమ్మడి ప్రయాణానికి చిహ్నం' అని పేర్కొన్నారు. ఆక్లాండ్ నుంచి వెల్లింగ్టన్ వరకు, క్రైస్ట్‌చర్చ్ నుంచి క్వీన్స్‌టౌన్ వరకు విస్తరించి ఉన్న భారతీయ సమాజమే ఈ స్వర్ణయుగ ప్రయాణానికి నిజమైన నావికులని కొనియాడారు. భారతీయుల ప్రతిభను గుర్తించి సరైన అవకాశాలు కల్పించే అద్భుత దేశం న్యూజిలాండ్ అని అన్నారు. ఎయిర్ న్యూజిలాండ్ సీఈఓగా నిఖిల్ రవిశంకర్, గవర్నర్ జనరల్‌గా ఆనంద్ సత్యానంద్, క్రికెట్‌లో రచిన్ రవీంద్ర, ఇష్ సోధి, అజాజ్ పటేల్ వంటి భారత సంతతి వ్యక్తులు రాణించడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. అలాగే ఆ దేశంలోని పలు ప్రాంతాలకు బాంబే హిల్స్, కోరమాండల్, కలకత్తా స్ట్రీట్, ఢిల్లీ క్రెసెంట్, అమృత్‌సర్ స్ట్రీట్ వంటి భారతీయ పేర్లుండటాన్ని ఇరు దేశాల మధ్య ఉన్న అనుబంధానికి సంకేతమని పేర్కొన్నారు. ఈ దేశంతో తనకు 30 ఏళ్ల అనుబంధం ఉందని గుర్తుచేసిన మోదీ.. రాజకీయాల్లోకి రాకముందే న్యూజిలాండ్‌ను సందర్శించే అవకాశం వచ్చిందని చెప్పారు.

# వియత్నాంలో ఘోర ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

ఉదయం 11: 30 గంటలకు బోటు ప్రమాదం జరిగినట్లుగా తెలుస్తోంది. ఓ మొబైల్ కంపెనీ తరపున డీలర్స్ టూరిస్ట్‌లుగా వెళ్లారు. ఏపీ నుంచి 30, తెలంగాణ నుంచి 45 మంది వెళ్లారు. ప్రమాదం జరిగిన సమయంలో ఎవరూ కూడా లైఫ్ జాకెట్లు వేసుకోలేదని తెలుస్తోంది. ఇక మృతుల వివరాల కోసం అధికారులు హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేశారు. బాధిత కుటుంబాలు కంట్రోల్ రూమ్‌లను సంప్రదించవచ్చని, ఎలాంటి సహాయానికైనా, సందేహాలకైనా తాము అందుబాటులో ఉన్నామని భారత మిషన్ తెలిపింది. మొత్తం బోటులో 75 మంది భారతీయులు ఉండగా.. ఎక్కువగా తెలుగు రాష్ట్రాలకు చెందినవారు, తమిళనాడు వాసులు చనిపోయినట్లుగా తెలుస్తోంది. అయితే వారి పూర్తి వివరాలు, స్వస్థలాలు, కుటుంబ సభ్యుల సమాచారం సేకరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. భారత రాయబార కార్యాలయం కూడా వియత్నాం అధికారులతో సంప్రదింపులు జరుపుతూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. బోటు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులా, సాంకేతిక లోపమా, లేక మరే ఇతర కారణమా అన్న కోణంలో అధికారులు విచారణ చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక దర్యాప్తు అనంతరం వెల్లడికానున్నాయి. ఈ విషాద ఘటనతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. తెలుగు రాష్ట్రాల్లోని బంధువులు, స్నేహితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాలను స్వదేశానికి తరలించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం అధికారికంగా ధ్రువీకరించింది. ప్రస్తుతం స్థానిక అధికారులు ఘటనా స్థలంలో ముమ్మరంగా గాలింపు, సహాయక చర్యలు చేపడుతున్నారు. ఈ ప్రమాదానికి సంబంధించిన కచ్చితమైన వివరాలు, బోటులో మొత్తం ఎంతమంది పర్యాటకులు ఉన్నారు.. వారి ప్రస్తుత పరిస్థితి ఏమిటన్నది ఇంకా పూర్తిగా తెలియరాలేదు. ఈ ఘటనపై భారత రాయబార కార్యాలయం సామాజిక మాధ్యమం 'ఎక్స్ లో స్పందిస్తూ.. 'ఓ విషాదకరమైన ఘటనలో, కొన్ని గంటల క్రితం వియత్నాంలోని ఫు క్వాక్ ద్వీపం సమీపంలో పలువురు భారతీయ పర్యాటకులతో వెళ్తున్న బోటు బోల్తాపడింది. స్థానిక అధికారులు రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నాం' అని పేర్కొంది. ప్రమాదానికి గురైన పర్యాటకుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించేందుకు, అవసరమైన సహాయం చేయడానికి భారత ప్రభుత్వం వియత్నాంలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటుచేసింది. ప్రమాద సమయంలో బోటులో సుమారు 30 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన సుమారు 18 మంది మరణించినట్లు సమాచారం. కృష్ణా జిల్లా మచిలీపట్నానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కిషోర్ కుటుంబం కూడా ఈ విహారయాత్రలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో కిషోర్ భార్య మరణించగా, అపస్మారక స్థితిలోకి వెళ్లిన కిషోర్‌ను స్థానిక ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. స్థానిక అధికారుల సహాయక చర్యలు పూర్తిగా ముగిసిన అనంతరం ఈ వివరాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. కడప జిల్లాకు చెందిన డిస్ట్రిబ్యూటర్ శ్రీధర్, మచిలీపట్నంకు చెందిన జయశ్రీ మరణించారు. కడపకు చెందిన మరో డిస్ట్రిబ్యూటర్ నయీం ఒడ్డున ఉండటంతో ప్రాణాలు దక్కించుకున్నారు. ట్రిప్‌లో భాగంగా వీరు మూడు పడవల్లో సముద్రంలో విహార యాత్రకు వెళ్లారు. మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో హాన్ మే రుట్ నుంచి అన్‌థోయ్ పోర్టుకు ఒక స్పీడ్ బోట్ బయల్దేరింది. అందులో 32 మంది భారతీయులు, నలుగురు సిబ్బంది ఉన్నారు. ఈ పడవ తీరానికి 400 మీటర్ల దూరంలో ఉండగా.. సముద్రంలో ఒక్కసారిగా బోల్తా పడింది. దీంతో ప్రయాణికులు నీటిలో మునిగిపోయారు. ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన సమీపంలోని ఇతర పర్యాటక బోట్ల నిర్వాహకులు.. అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే, బోటు పూర్తిగా తలకిందులు కావడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. అటు అలల ఉధృతి కూడా తీవ్రంగా ఉండటంతో టూరిస్టులను కాపాడటం కష్టంగా మారింది. వీరిలో కొందరిని రెస్క్యూ సిబ్బంది రక్షించి ఆసుపత్రికి తరలించారు. మరికొందరు గల్లంతవ్వగా వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వాతావరణ మార్పుల కారణంగానే బోటు మునిగినట్లు తెలుస్తోంది. ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మోదీ పోస్టు చేశారు. 'వియత్నాంలోని ఫు క్వాక్ సమీపంలో భారతీయులు ప్రయాణిస్తున్న పడవ ప్రమాదానికి గురైన విషాద వార్త తెలిసి తీవ్రంగా కలత చెందాను. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. భారత రాయబార కార్యాలయం, కాన్సులేట్ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నాయి. వియత్నాం అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం' అని ఎక్స్ వేదికగా ప్రధాని మోదీ తెలిపారు.

వైద్య సూపరింటెండెంట్ కార్యాలయం,
జిల్లా ఆసుపత్రి, తాండూర్,
వికారాబాద్ జిల్లా.
Rc.No.Spl/DH/T/VKB/2026 తేదీ: 11/07/2026
విషయం: జిల్లా ఆసుపత్రి, తాండూరు తాండూరు జిల్లా ఆసుపత్రిలో ఇనుప స్క్రాప్ అమ్మకం కోసం బహిరంగ వేలం కొరకు పత్రికా ప్రకటన చేయడం గురించి.
పైన పేర్కొన్న విషయానికి సంబంధించి, తాండూరు జిల్లా ఆసుపత్రిలో లభ్యమయ్యే ఇనుప స్క్రాప్ అమ్మకం కోసం బహిరంగ వేలం నిర్వహించడానికి నిర్ణయించడం జరిగింది. కావున ఈ బహిరంగ వేలం పాట తేది 17/07/2026 (శుక్రవారం) నాడు జరగనుంది.
ఆసక్తిగల బిడ్డర్లు 13/07/2026 నుండి 16/07/2026 వరకు కార్యాలయ వేళల్లో ఆసుపత్రి ప్రాంగణంలో ఇనుప స్క్రాప్‌ను తనిఖీ చేసి పరిశీలించవచ్చు. తదుపరి ఓపెన్ వేలంలో పాల్గొనడానికి అర్హత పొందాలంటే, ఆసక్తిగల బిడ్డర్లందరూ రూ. 10,000/- (పది వేల రూపాయలు మాత్రమే) బయానా డిపాజిట్ జమ చేయాలి. నిర్దేశించిన విధానం ప్రకారం వేలం ప్రారంభానికి ముందే బయానా చెల్లించాలి.
అందువల్ల, దయచేసి వీలైనంత త్వరగా పత్రికా ప్రకటనను ప్రచురించేందుకు ఏర్పాట్లు చేయవలసిందిగా కోరడమైనది.
సం/- వైద్య సూపరింటెండెంట్ కార్యాలయం,
జిల్లా ఆసుపత్రి, తాండూర్,
వికారాబాద్ జిల్లా.

# దారుణ హత్యలు

మొదటిపేజీ తరువాయి..

దైవాలగూడకు చెందిన పార్వతి రాజ్ కుమార్ కట్టుకున్న భార్య, ఇద్దరు కుమారులతో పాటు, తనపై పోక్సో కేసు పెట్టిన మైనర్ బాలిక, ఆమె తల్లి లక్ష్మి, నాయనమ్మ రుక్కమ్మలను కత్తితో నరికి చంపాడు. మొదట షాబాద్ పీఆర్ఆర్ స్టేడియం సమీపంలో ఉన్న మైనరు బాలిక (17)ఇంట్లోకి ప్రవేశించి.. ఆమెను బలవంతంగా లాక్కెళ్లే క్రమంలో బాలిక తల్లి, నాయనమ్మ అడ్డు పడ్డారు. నిందితుడు వారిద్దరినీ కత్తితో పొడిచి చంపాడు. అనంతరం బాలికను దైవాల గూడ సమీపంలోని అఖిల్ సాగర్ చెరువు సమీపంలోకి తీసుకెళ్లి పీక కోసి హత్య చేశాడు. అనంతరం దైవాలగూడలోని తన ఇంటికొచ్చి భార్య సరిత (33)తో పాటు ఇద్దరు కుమారులు పరీక్షిత్ (4), దైవీక్షిత్ (2)లను కత్తితో పీకలు కోసి దారుణంగా హతమార్చాడు. ఆ తర్వాత తండ్రి అరుణ్ కుమార్‌కు ఫోన్ చేసి నేనే ఆరుగురిని చంపాను, నేను కూడా చనిపోతున్నానని చెప్పాడు. దీంతో అరుణ్‌కుమార్ పోలీసులకు సమాచారం అందించారు. షాబాద్ పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనాస్థలిని ఫ్యూచర్‌సిటీ సీపీ తరుణ్ జోషి పరిశీలించారు. బాలికను వేధించాడని ఆమె తల్లి మే 16న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోక్సో కేసు నమోదు చేసి రాజ్‌కుమార్‌ను అరెస్టు చేశారు. బెయిల్‌పై తిరిగొచ్చిన నిందితుడు.. అర్ధరాత్రి ఈ దారుణానికి పాల్పడ్డాడు. నిందితుడు రాజ్‌కుమార్.. ఏడేళ్ల క్రితం సరితను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. అయినా భార్యను ఇద్దరు పిల్లలను కూడా చంపడం అతని సైకో మనస్తత్వానికి నిదర్శనంగా చూడాలి. ఆరుగురి హత్య కేసులో మృతుల బంధువుల ఆందోళనతో షాబాద్‌లో ఉద్రిక్తత నెలకొంది. నిందితుడిని తమకు అప్పగించాలంటూ షాబాద్-కంది రహదారిపై బైఠాయించి ధర్నాకు దిగారు. రాజ్‌కుమార్‌ను వెంటనే అరెస్ట్ చేయకపోతే మరొకరి ప్రాణం తీస్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితుడు రాజ్‌కుమార్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, ఏడు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నామని ఫ్యూచర్‌సిటీ సీపీ తరుణ్ జోషి తెలిపారు. నిందితుడు భార్య, పిల్లలను కూడా హత్య చేయడం పోలీసులను సైతం ఆశ్చర్యానికి గురి చేసిందని సీపీ తెలిపారు. ఆరుగురిని హత్య చేసిన నిందితుడిని అప్పగించాలని డిమాండ్ చేస్తూ స్థానికులు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే కాలే యాదయ్యను ఆందోళనకారులు అడ్డుకున్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని, బాధితులను ఆదుకోవాలని ఎమ్మెల్యేతో వాగ్వాదానికి దిగారు. పోలీసుల వైఖరిని ఖండిస్తూ స్థానికులు నినాదాలు చేశారు. జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి షాబాద్ పీఎస్ వద్దకు చేరుకుని ఆందోళనకారులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. షాబాద్‌లో బాధితులను కలిసి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ సంఘీభావం తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సీఐ, ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుల బంధువులు షాద్‌నగర్-కంది రహదారిపై బైఠాయించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయమేర్పడింది. ఇదిలావుంటే ఆరుగురు దారుణ హత్యకు గురైన ఘటనపై పోలీసులు కీలక ప్రకటన చేశారు. నిందితుడు రాజ్‌కుమార్‌పై రూ.2 లక్షల రివార్డు ప్రకటించారు. అతడి ఆచూకీ తెలిపిన వారికి ఈ మొత్తాన్ని అందజేస్తామన్నారు. ఈ ఘటనలో షాబాద్ ఎస్సై రమేశ్‌ను సస్పెండ్ చేసినట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి వెల్లడించారు. ఈ కేసులో నిర్లక్ష్యం వహించిన అందరిపైనా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున అండగా ఉంటామన్నారు. మరోవైపు పరారీలో ఉన్న నిందితుడి కోసం 10 ప్రత్యేక బృందాలతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ దృశ్యాలు, టోల్‌ఎ÷-లాజా వివరాల ఆధారంగా దర్యాప్తు వేగవంతం చేశారు. దైవాలగూడకు చెందిన పార్వతి రాజ్ కుమార్ కట్టుకున్న భార్య, ఇద్దరు కుమారులతో పాటు, తనపై పోక్సో కేసు పెట్టిన మైనర్ బాలిక, ఆమె తల్లి లక్ష్మి, నాయనమ్మ రుక్కమ్మలను కత్తితో నరికి చంపిన విషయం తెలిసిందే. అనంతరం బాలికను దైవాల గూడ సమీపంలోని అఖిల్ సాగర్ చెరువు సమీపంలోకి తీసుకెళ్లి పీక కోసి హత్య చేశాడు. అనంతరం దైవాలగూడలోని తన ఇంటికొచ్చి భార్య సరిత (33)తో పాటు ఇద్దరు కుమారులు పరీక్షిత్ (4), దైవీక్షిత్ (2)లను కత్తితో పీకలు కోసి దారుణంగా హతమార్చాడు.

ఆరు హత్యల కేసుకు సంబంధించి ఫ్యూచర్ సిటీ సీపీ తరుణ్ జోషి కీలక విషయాలను వెల్లడించారు. రాత్రి హత్య జరిగిందని తమకు సమాచారం వచ్చిందని తెలిపారు. రెండు ప్రాంతాల్లో హత్యలు జరిగాయని పేర్కొన్నారు. మొదట షాబాద్‌లోని బాధితురాలి ఇంటికి రాత్రి 11 గంటల సమయంలో నిందితుడు రాజ్ కుమార్ వెళ్లాడని.. అక్కడ బాధితురాలి తల్లిని, నానమ్మను హత్య చేశాడని చెప్పారు. ఆ తర్వాత బాలికను నగర్‌కుంట దగ్గరకు తీసుకెళ్లి చెరువు దగ్గర హత్య చేశాడని సీపీ తరుణ్ జోషి తెలిపారు. ఆ తర్వాత ఇంటికి వెళ్లి తన భార్య, పిల్లలను చంపేశాడని పేర్కొన్నారు. అనంతరం రాజ్‌కుమార్ తన తల్లిదండ్రులకు కాల్ చేసి ఆరుగురిని చంపేశానని.. తాను కూడా చనిపోతున్నానని తెలిపాడన్నారు.

**CHANGE OF NAME**

I, **TAJAMMUL HAYATH S/O SHAIK HAYATH** (old name) born on 24-08-1978 at Nirmal earlier was Holding Passport No. **AT587769,** DT: 10-06-2026 hereby changing my Name and henceforth in future. I would be known as **SHAIK TAJAMMUL HAYATH S/O SHAIK HAYATH** (new name) HNo. 6-3-18/8A Market area, Nirmal -504106 Telangana State.

**DECLARANT**
Place : Nirmal **SHAIK TAJAMMUL HAYATH**
Date : 11-07-2026 **S/O SHAIK HAYATH**

**CHANGE OF NAME**

I, Dongala Rajitha, D/o Narsaiah, R/o: H.No:4-37-27/B, Ramakrishna nagar, Jagathgirigutta, Medchal-Malkajgiri Dist, Telangana, I heredy notify the general public that, I have changed my name Dongala Rajitha (old name) to Battula Rajitha W/o. Battula Ram Narsaiah, and further be called as **Battula Rajitha** and as per further records.

**Sd/-**
**Battula Rajitha**
**H.No:4-37-27/B, Ramakrishna nagar,**
**Jagathgirigutta, Medchal-Malkajgiri.**
**(M): 9989939662**

## మేడారంలో మొక్కులు తీర్చుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కుటుంబ సభ్యులు



ఖానాపూర్ జూలై 11(ప్రజాజ్యోతి) : దేశంలోనే తెలంగాణకు తల మాని కమైన సమ్మక్క సారలమ్మ దేవాలయంమేడారంలో అడవి దేవతలను నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కుటుంబ సమేతంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి,ఎమ్మెల్యే మొక్కను తీర్చుకున్నారు, మేడారం సమ్మక్క - సారలమ్మల ఆశీర్వాదంతోనే తాను ఈ స్థాయిలో ఉన్నానని,గతంలో ఎన్నికలకంటే ముందు మొక్కుకున్నాందున ఈరోజు కుటుంబ సమేతంగా కలిసి మొక్కులు చెల్లించుకున్నా అన్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినుల ప్రతిజ్ఞ




మంచిర్యాల, 11, జూలై (ప్రజాజ్యోతి) : ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం జనాభా నియంత్రణ, కుటుంబ సంక్షేమం, మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.పాండురంగ శర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.జి.అనూష మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో మహిళా సాధికారత కీలకమని, జనాభా నియంత్రణలో మహిళల విద్య, ఆరోగ్య సంరక్షణ, లింగ సమానత్వం, ఆరోగ్యకరమైన కుటుంబ వ్యవస్థల పాత్ర అత్యంత ముఖ్యమని అన్నారు. ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి బి. నిఖిత ప్రపంచ జనాభా దినోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తూ, పెరుగుతున్న జనాభా వల్ల అభివృద్ధి, విద్య, వైద్య రంగం, ఉపాధి అవకాశాలు, పర్యావరణంపై ఏర్పడుతున్న ప్రభావాలను వివరించారు. యువత ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవడంతో పాటు కుటుంబ సంక్షేమం, బాధ్యతాయుతమైన జనాభా నిర్వహణపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు జనాభా అవగాహనకు సంబంధించిన ప్రసంగాలు, పోస్టర్ల ప్రదర్శన, నినాదాల ద్వారా సందేశాలు అందించారు. అనంతరం జనాభా అవగాహన ప్రతిజ్ఞ చేసి, సమాజంలో చైతన్యం కల్పించేందుకు కృషి చేస్తామని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో చరిత్ర విభాగాధిపతి ఎస్. సత్యరాణి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం విద్యార్థినుల్లో జనాభా నియంత్రణ, కుటుంబ సంక్షేమం, సామాజిక బాధ్యతలపై అవగాహన పెంపొందించడంలో దోహదపడింది

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

జూలై 11 నుంచి 18 వరకు కుటుంబ సంక్షేమంపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు




మంచిర్యాల, 11, జూలై (ప్రజాజ్యోతి) : ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుంచి శనివారం జనాభా దినోత్సవ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అరుణశ్రీ, జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుధాకర్ నాయక్, ఆసుపత్రి సంచాలకులు డాక్టర్ శ్రీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు, సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూలై 11 నుంచి 18 వరకు ప్రజల్లో కుటుంబ సంక్షేమం, కుటుంబ నియంత్రణ కార్యక్రమాలపై విస్తృతంగా అవగాహన కల్పించే ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుటుంబ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా "పిల్లలకు మధ్య సరైన అంతరం ఉంటే కుటుంబం ఆరోగ్యంగా -- సంతోషంగా ఉంటుంది" అనే నినాదంతో అర్హులైన దంపతులకు అవగాహన కల్పించాలని సూచించారు. తల్లి, బిడ్డ ఆరోగ్య పరిరక్షణకు తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మహిళలకు నోటి గర్భనిరోధక మాత్రలు, మాల-ఎన్, ఛాయా, ఈ-పిల్స్, ఐయూసీడీ (కాపర్-టి), అంతరా ఇంజెక్షన్ వంటి తాత్కాలిక కుటుంబ నియంత్రణ సేవలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే పురుషులకు నో-స్కల్పెల్ వ్యాసెక్టమీ (ఎన్ఎస్వీ), మహిళలకు శాశ్వత కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలపై కూడా అవగాహన కల్పించి వైద్య సేవలు అందించాలని సూచించారు. దేశంలో జనాభా పెరుగుతున్న నేపథ్యంలో "చిన్న కుటుంబం - చింతలేని కుటుంబం" అనే భావనను ప్రతి కుటుంబానికి చేరవేయాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న కుటుంబం వల్ల తల్లి, బిడ్డలు ఆరోగ్యంగా ఉండటంతో పాటు కుటుంబం ఆర్థికంగా కూడా అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఆశా కార్యకర్తలు గ్రామాల్లో చిన్న చిన్న సమావేశాలు నిర్వహించి తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుటుంబ సంక్షేమానికి సంబంధించిన సమాచారాన్ని నోటీసు బోర్డులపై ప్రదర్శించాలని జిల్లా వైద్యాధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్, మాస్ మీడియా బృందం సభ్యులు అల్లాడి శ్రీనివాస్, ఎం.డి. రషీద్, సీహెచ్వో నాందేవ్, కాకిరాల వెంకటేశ్వర్లు, పుట్ట సత్తయ్య, ఆర్.ఎస్. పద్మ, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్, అధికారులు, వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు, వైద్య సిబ్బంది, జిల్లా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## స్థానిక నాయకులతో కలిసి కుమారి గ్రామములో పర్యటించిన గ్రంథాలయ చైర్మన్



నేరడిగొండ, జులై 11 (ప్రజా జ్యోతి) : మండలంలోని కుమారి గ్రామం లో శనివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పర్యటించారు. గ్రామంలో 'ఎస్ ఐ ఆర్' ప్రక్రియకు సంబంధించిన వివరాలను, నేరడిగొండ మండల అబ్జర్వర్, గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. స్థానిక సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉపసర్పంచ్ ఆడెపు రవి, పిఎసిఎస్ చైర్మన్ మందుల రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని బీఎల్ఓ (బిఎల్ఓ), బీఎల్ఏ-2 (బి ఎల్ ఏ -2)ల పనితీరు, తదితర వివరాలను అధికారులను, స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో డిసిసి జనరల్ సెక్రెటరీ ఆడే వసంత్ రావు, జాదవ్ వసంతరావు, ఎస్టీ సెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బజారహత్నూర్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ విట్టల్, కుమారి మాజీ ఉపసర్పంచ్ జి.నరేష్ రెడ్డి, యూ. రామ్ లక్ష్మణ్ గౌడ్, నారాయణ గౌడ్, బ్రహ్మయ్య, భీమ్ రాజు గౌడ్, కాజా భాయ్, జాదవ్ కపిల్‌తో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కారోబార్ రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చొరవతో తీరిన మధుర కాలనీ నీటి కష్టాలు!





నేరడిగొండ, జూలై 11 (ప్రజా జ్యోతి) : నేరడిగొండ మండల కేంద్రంలోని మధుర కాలనీ-2 ప్రజలను గత 20 ఏళ్లుగా వేధిస్తున్న తాగునీటి సమస్యకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక చొరవతో శాశ్వత ముగింపు పలికారు. కాలనీవాసులు తమ తాగునీటి ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆయన తక్షణమే స్పందించారు. నేరడిగొండ గ్రామంలోని ఎమార్వో ఆఫీస్ రోడ్డుతో పాటు మధుర కాలనీ-2లో రెండు కొత్త బోరు బావులను మంజూరు చేశారు. అనంతరం, వెంటనే బోర్లు వేయించి ప్రజల నీటి అవసరాలను తీర్చాలని స్థానిక సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డిని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో వేగంగా స్పందించిన సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి.. యుద్ధప్రతిపాదికన బోరు బావులు తవ్వించి, వాటికి మోటార్లను బిగించారు. శనివారం నాటికి ఈ తాగునీటి సదుపాయాన్ని కాలనీ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. దశాబ్దాలుగా పడుతున్న నీటి అవస్థలు ఒక్కసారిగా తీరిపోవడంతో కాలనీ మహిళలు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ గోడును ఆలకించి సమస్యను వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు, ప్రత్యేక చొరవ చూపిన సర్పంచ్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోతి గులాబ్ సింగ్, పంచాయతీ కార్యదర్శి అరుణ్ రెడ్డి, వార్డు సభ్యులు, కాలనీ మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బొగ్గు గ్యాసిఫికేషన్‌లోకి సింగరేణి అడుగులు

- భూగర్భ బొగ్గు గ్యాసిఫికేషన్ పైలట్ ప్రాజెక్టుకు సన్నాహాలు
- హైడ్రోకార్బన్స్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ నాగులపల్లి శ్రీకాంత్‌తో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి కీలక సమావేశం




మంచిర్యాల, 11, జూలై (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ బొగ్గు ఆధారిత విలువ ఆధారిత పరిశ్రమల విస్తరణలో భాగంగా కోల్ గ్యాసిఫికేషన్ రంగంలోకి అడుగులు వేస్తోంది. ఈ దిశగా సాంకేతిక, ఆర్థిక అంశాలపై సమగ్ర అధ్యయనం చేపడుతూ భూగర్భ బొగ్గు గ్యాసిఫికేషన్ పైలట్ ప్రాజెక్టుకు సన్నాహాలు ప్రారంభించింది. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖ పరిధిలోని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హైడ్రోకార్బన్స్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ నాగులపల్లి శ్రీకాంత్‌తో జరిగిన సమావేశంలో సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి సంస్థ చేపడుతున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ, సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంగణంలో రోజుకు 400 టన్నుల సామర్థ్యంతో అమ్మోనియం నైట్రేట్ మెల్ట్ ప్లాంట్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్ అధ్యయనం నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం పెట్టుబడిపై రాబడి ఆశించిన స్థాయిలో లేకపోయినా, ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచడం, కేంద్ర ప్రభుత్వ వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ వినియోగం, స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టుల అమలుపై మరింత అవగాహన కోసం తాల్చేర్, ఎంసీఎల్--బీహెచ్ఈఎల్, జేఎస్పీఎల్ తదితర సంస్థల ప్రాజెక్టులను అధ్యయనం చేసేందుకు ఈ నెలలో సింగరేణి అధికారుల బృందం పర్యటించనున్నట్లు తెలిపారు. అలాగే భీమారం, చెన్నూరు సౌత్, నైనీ ప్రాంతాల్లో సర్ఫేస్ కోల్ గ్యాసిఫికేషన్ అవకాశాలపై సాంకేతిక--ఆర్థిక విశ్లేషణ కొనసాగుతోందని అన్నారు .భూగర్భ బొగ్గు గ్యాసిఫికేషన్‌కు సంబంధించి బెల్లంపల్లి, రామగుండం ప్రాంతాల్లోని లోతైన బొగ్గు నిల్వల్లో ఐదు బ్లాకలను గుర్తించినట్లు సీఎండీ వెల్లడించారు. తొలి పైలట్ ప్రాజెక్టును బెల్లంపల్లి డిప్‌సైడ్ బ్లాక్‌లో చేపట్టేందుకు డ్రిల్లింగ్ ఏర్పాట్లు జరుగుతున్నాయని, సీఎంఐఎఫ్ఆర్ శాస్త్రవేత్తల సాంకేతిక మార్గ దర్శకత్వంలో ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. సమావేశంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె. వెంకటేశ్వర్లు (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), గౌతమ్ పోట్రు (పర్సనల్ అండ్ ఫైనాన్స్), ఈడీ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, జీఎం (కోఆర్డినేషన్ ఑ మార్కెటింగ్) టి. శ్రీనివాస్, జీఎం (పీపీ) జి. దేవేందర్, జీఎం (బిజినెస్ డెవలప్‌మెంట్) రాందాస్, జీఎం (ఆర్ అండ్ డీ) వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పరిరక్షణకు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డికి టిబిజికేఎస్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి లేఖ

- సంస్థ అభివృద్ధి, కార్మికుల ప్రయోజనాల కోసం 9 కీలక డిమాండ్లు - వివరాలు వెల్లడించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సురేందర్ రెడ్డి



మంచిర్యాల, 11, జూలై (ప్రజాజ్యోతి) : సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) పరిరక్షణ, సంస్థాగత బలోపేతం, కార్మికుల ప్రయోజనాల పరిరక్షణ కోసం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికేఎస్) అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి సమగ్ర వినతిపత్రం పంపినట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సురేందర్ రెడ్డి తెలిపారు. సింగరేణిలో కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉన్నందున సంస్థ అభివృద్ధి, బొగ్గు ఉత్పత్తి, కార్మికుల సంక్షేమం, భవిష్యత్ పరిరక్షణలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని లేఖలో కోరినట్లు ఆయన వివరించారు. సింగరేణి సంస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు కార్మికుల ప్రయోజనాలను కాపాడేందుకు మొత్తం తొమ్మిది కీలక డిమాండ్లను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. లేఖలో మొదటగా వేలానికి సిద్ధంగా ఉన్న త్రాణనాల్లి, 3, 6 యూనిట్లు, మైనర్, మనుగూరు డీప్ సైడ్ తదితర అన్ని బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయించాలని కోరినట్లు తెలిపారు. అలాగే గతంలో ప్రైవేట్ సంస్థలకు కేటాయించిన కొయ్యగూడెం-3, సుజాతపల్లి-3 బొగ్గు బ్లాకుల కేటాయింపును రద్దు చేసి వాటిని తిరిగి సింగరేణికి అప్పగించాలని విజ్ఞప్తి చేసినట్లు వివరించారు . సింగరేణి చేపడుతున్న ప్రాజెక్టులకు సంబంధించిన అటవీ, పర్యావరణ తదితర పెండింగ్ అనుమతులను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు ఇచ్చే ప్రాధాన్యతతో వేగంగా మంజూరు చేయాలన్నారు . అదేవిధంగా టీజీ జెన్‌కో, టీజీ ట్రాన్స్‌కో తదితర సంస్థల నుంచి సింగరేణికి రావాల్సిన సుమారు రూ.57 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం ఆదేశించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు . బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి సైట్ విజిట్‌లు, సీఎస్ఆర్ నిధుల వ్యయంపై జరిగిన వ్యవహారాలను విచారించి నివేదికను బహిర్గతం చేయడంతో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేఖలో కోరినట్లు సురేందర్ రెడ్డి తెలిపారు. కార్మికుల వేతన సవరణ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని ద్విజాతీయ బొగ్గు వేతన ఒప్పంద కమిటీ (ఎన్‌సీడబ్ల్యూఏ)లిను తక్షణమే ఏర్పాటు చేసి, కొత్త వేతన ఒప్పందాన్ని త్వరగా పూర్తి చేయాలని కోరామన్నారు . ఇతర రాష్ట్రాల్లో ప్రభుత్వ రంగ సంస్థలకు బొగ్గు గనులను వేలం ప్రక్రియ లేకుండానే కేటాయిస్తున్న తరహాలోనే సింగరేణి సంస్థకు కూడా కొత్త బొగ్గు బ్లాకులను ప్రత్యేకంగా కేటాయించే నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా లి2023--24, 2024--25 ఆర్థిక సంవత్సరాల్లో బొగ్గు ఉత్పత్తిలో 93.73 మిలియన్ టన్నుల ఓవర్ రిపోర్టింగ్, బొగ్గు విక్రయ గణాంకాలు, పన్ను చెల్లింపుల్లో జరిగినట్లు ఆరోపిస్తున్న అక్రమాలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ఐటీ)లితో ఉన్నత స్థాయి విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేఖలో విజ్ఞప్తి చేసినట్లు వివరించారు. సింగరేణిలో కార్మిక ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే గుర్తింపు ట్రేడ్ యూనియన్ ఎన్నికలు అత్యవసరమని పేర్కొంటూ, కేంద్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని కూడా లేఖలో కోరినట్లు తెలిపారు. సింగరేణి సంస్థ భవిష్యత్తు, కార్మికుల హక్కులు, సంస్థ ఆర్థిక బలోపేతం, ఉత్పత్తి విస్తరణ వంటి అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకొని టిబిజికేఎస్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి ఈ వినతిపత్రాన్ని పంపించారని, అందులో ప్రస్తావించిన అన్ని డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుని సింగరేణి సంస్థను, లక్షలాది కార్మిక కుటుంబాల ప్రయోజనాలను కాపాడాలని కోరినట్లు టిబిజికేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సురేందర్ రెడ్డి వివరించారు .

## సోనాలలో ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు



సోనాల, జులై 11 (ప్రజాజ్యోతి) : ఈరోజు సోనాల మండలంలోని పార్టీ బి మరియు సోనాల లొ ఎస్ ఐ ఆర్ గురించి గ్రామం లో మరియు ప్రతి పోలింగ్ బూతులతో సంబంధించిన వివరాలు తెలుసుకొని ప్రతి పోలింగ్ బూతులలో 100% నమోదు చేయాలనీ బి ఎల్ ఓ లకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానందం మరియు మాజీ రైల్వే బోర్డు మెంబర్ జీవీ రమణ మరియు బిజెపి మండల అధ్యక్షులు బోరే రవీందర్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లాస్య రెడ్డి జన్మదినం సందర్భంగా బ్యాగుల పంపిణీ



లోకేశ్వరం జులై 1(ప్రజా జ్యోతి) : లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన నోముల నవీన్ రెడ్డి లావణ్య దంపతుల కూతురైన లాస్య రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని లాస్య రెడ్డి అన్నయ్య సాకేత్ రెడ్డి సూచన మేరకు అబ్దుల్లాపూర్ ప్రాథమిక పాఠశాల పిల్లలకు 25 బ్యాగులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా దంపతులు నవీన్ రెడ్డి మాట్లాడుతూ ఆదివారం జన్మదినం కానీ సెలవు దినం ఉండడంతో ఒకరోజు ముందుగానే నా వంతు సహాయంగా కూతురు లాస్య రెడ్డి జన్మదినం సందర్భంగా బ్యాగులు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దడిగ జయలలిత భోజన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ తోట గంగాధర్ ఉపాధ్యాయులు భూపతి నవత తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి విశ్రాంత ఉద్యోగులను తెలంగాణ ఉద్యమకారులుగా అధికారికంగా గుర్తించాలి

- సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య
- నేడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల సమావేశం



మంచిర్యాల, 11, జూలై (ప్రజాజ్యోతి) : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నేడు (ఆదివారం) మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న సీఎంఆర్ షాపింగ్ మాల్ పై అంతస్తులోని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య తెలిపారు. ఈ సమావేశానికి తెలంగాణ పొలిటికల్ జేఏసీ చైర్మన్, ఎమ్మెల్సీ కోదండరాం ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జేఏసీ పిలుపు మేరకు నిర్వహించిన 38 రోజుల సకల జనుల సమ్మెలో పాల్గొన్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులను తెలంగాణ ఉద్యమకారులుగా అధికారికంగా గుర్తించాలని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా శాఖ తరఫున ఎమ్మెల్సీ కోదండరాంకు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఉద్యమకారులుగా గుర్తింపు కల్పించి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కూడా అందేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరనున్నట్లు వివరించారు .ఈ నేపథ్యంలో అందుబాటులో ఉన్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో సమావేశానికి హాజరై ఐక్యతను చాటాలని గజెల్లి వెంకటయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన "జై తెలంగాణ", "సింగరేణి అమరవీరులకు జోహార్లు", "వర్ధిల్లాలి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఐక్యత" అంటూ నినదించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి : సర్పంచ్ శ్రీకాంత్



నేరడిగొండ, జూలై 11 (ప్రజాజ్యోతి) : మండలంలోని వాడూర్ గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు సవరణ (ఎస్ఎస్ఆర్) ప్రక్రియను స్థానిక గ్రామ సర్పంచ్ ఆడేపు శ్రీకాంత్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక బూత్ స్థాయి అధికారులతో కలిసి ఓటరు నమోదు, మార్పులు-చేర్పుల ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితా పారదర్శకంగా ఉండేందుకు గ్రామస్థులంతా సహకరించాలని కోరారు. మార్పులు, చేర్పుల కోసం అవసరమైన పత్రాలను బీఎల్ఓలకు సమర్పించి, తమ వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఎల్ఓ రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి ఎండీ సద్దాం, స్థానిక నాయకులు శంకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హై కోర్ట్ ప్రధాన న్యాయమూర్తికి పూర్ణకుంభంతో స్వాగతం

- ఉమామహేశ్వర క్షేత్రంలో ప్రత్యేక పూజలు గావించిన హైకోర్టు న్యాయమూర్తి
- ఉమామహేశ్వర ఆలయం ఎంతో అభివృద్ధి చెందింది

నాగర్ కర్నూల్ జులై 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) శ్రీశైలం ఉత్తరద్వారం శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం రంగాపురం ఆలయాన్ని దర్శించుకున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి . K.శరత్ కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు ఆలయం వద్ద పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కుటుంబ సభ్యులకు గర్భగుడిలో గణపతి పూజ కుంకుమార్చన స్వామి వారిఅభిషేక కార్యక్రమాలు చేయించడం జరిగినది. అర్చకులతో స్వామివారి తీర్థము ప్రసాదం ఇప్పించి అర్చకులతో శేషవస్రం తో సన్మానించి వేద ఆశీర్వాదం ఇప్పించడం జరిగినది హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వారి కుటుంబ సభ్యులు ఆలయం చాలా బాగుందని కొనియాడారు ఈ సందర్భంగా ఆలయం వద్ద జరుగుతున్న ఈ సందర్భంగా ఆలయం వద్దఅన్నదాన కార్యక్రమాన్ని కొనియాడారు . ఈ కార్యక్రమంలో అచ్చంపేట న్యాయమూర్తి, ఆలయ పాలకమండలి చైర్మన్ మాధవ రెడ్డి గారి ఆధ్వర్యంలో మరియు ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులెవరూ ఓటు కోల్పోవద్దు-'సర్'ప్రక్రియపై నిర్లక్ష్యం వీడాలి:తహసీల్దార్ ఝాన్సీ రాణి

మల్దకల్ జూలై 11(ప్రజా జ్యోతి): ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ–2026 (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న'సర్' ప్రక్రియను మల్దకల్ తహసీల్దార్ ఝాన్సీ రాణి శనివారం మండలంలోని నీలిపల్లి గ్రామంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న బీఎల్వోల పనితీరును పరిశీలించారు. అనంతరం



బీఎల్వోలు, బీఎల్ఏలతో మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేసి, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.ప్రస్తుతం తమ స్వగ్రామంలో అందుబాటులో లేని వారు,ఇటీవల నివాసం మార్చుకున్న కుటుంబాలు, ఓటరు జాబితాలో పేరు లేదని భావిస్తున్న అర్హులైన ఓటర్లందరికీ ఈ అవకాశంపై అవగాహన కల్పించాలని చెప్పారు. అలాంటి వారిని గుర్తించి,పూర్తి వివరాలతో ఆన్‌లైన్ ఎన్యుమరేషన్ నిర్వహించి, ఎవరూ ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.'సర్' ప్రక్రియపై ప్రజలు నిర్లక్ష్యం వీడి అవగాహనతో ముందుకు రావాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ వెంటనే ఆన్‌లైన్ ఎన్యుమరేషన్‌లో భాగస్వాములై తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని తహసీల్దార్ ఝాన్సీ రాణి పిలుపునిచ్చారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను వేగవంతంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఇప్పటివరకు నమోదైన వివరాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహేందర్, సీనియర్ అసిస్టెంట్ కరీం,జీపీఓలు,బీఎల్వోలు,బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా శాఖ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్ శిక్షణ తరగతులు

నాగర్ కర్నూల్ :జులై 11 (ప్రజా జ్యోతి) తెలంగాణ ప్రభుత్వము మరియు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రవేశ పెట్టిన స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా 2026 జూలై 10 నుండి 14 వ, తేదీ




వరకు నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా యువజన క్రీడాశాఖ ఆధ్వర్యములో విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ,హైదరాబాద్ చెందిన సీనియర్ కోచ్ డాక్టర్ రవి కుమార్ ఆధ్వర్యములో ఫిజియోథెరపిస్ట్ నిపుణులైన కోచ్,సాంకేతిక బృందం, సహాయక సిబ్బంది బృందంచే శనివారం నాగర్ కర్నూల్ జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులకు, వివిధ క్రీడా శిక్షకులకు,క్రీడాకారులకు నైపుణ్య శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా యువజన,క్రీడా శాఖ అధికారి సీతారామ్,ఎస్.జి. ఎఫ్ సెక్రెటరీ నాగేశ్వర్ రావు,జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- రైతును కంటికి రెప్పలా కాపాడుకుంటాం..
- 9 రోజుల్లో రూ.99.04 కోట్ల రైతు భరోసా
- నియోజకవర్గంలోని 92,115 మంది రైతుల ఖాతాల్లో జమ: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి, జూలై 11 (ప్రజాజ్యోతి): రైతు సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 70.40 లక్షల మంది రైతులకు రూ.8,759.60 కోట్ల రైతు భరోసా నిధులను విడుదల చేయడం రైతుల పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. వనపర్తి జిల్లాలో 1,83,011 మంది రైతులకు రూ.212.57 కోట్ల రైతు భరోసా నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమయ్యాయని తెలిపారు. అలాగే వనపర్తి నియోజకవర్గంలోని 92,115 మంది రైతులకు కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.99.04 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేయడం ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతోందన్నారు. రైతు భరోసాతో పాటు రూ.2 లక్షల రైతు రుణమాఫీ, సన్న వడ్లకు



క్వింటాల్‌కు రూ.500 బోనస్, ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత, రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి చర్యల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయానికి సంబంధించిన అనేక సబ్సిడీలు, రాయితీలు నిలిపివేయడంతో రైతులు నష్టపోయారని ఎమ్మెల్యే విమర్శించారు. వరి, వేరుశనగ, కంది, ఆముదం వంటి పంటల విత్తనాలు, ఎరువులు, ట్రాక్టర్లు, రోటావేటర్లు, కల్టివేటర్లు, స్ప్రేయర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలపై అందే సబ్సిడీలను రద్దు చేయడం వల్ల ఒక్కో రైతు రూ.50 వేల నుంచి రూ.1 లక్ష వరకు ప్రభుత్వ సహాయాన్ని కోల్పోయారని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను దశలవారీగా అమలు చేస్తూ రైతు సంక్షేమాన్ని తిరిగి గాడిలో పెడుతోందన్నారు. రైతు నవ్వితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, రైతు సంతోషమే కాంగ్రెస్ ప్రభుత్వ విజయానికి అసలైన కొలమానమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

- మార్చి-2027 నాటికి మూడు విడతల్లో భూ రీ-సర్వే పూర్తి: మంత్రి పొంగులేటి
- రీ-సర్వే పనులను వేగంగా పూర్తి చేయాలి: కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, జూలై 11 (ప్రజాజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూ భారతి చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి నిబంధనల




భూ రీ–సర్వేను అత్యంత ప్రాధాన్యంగా చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఖమ్మం జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొన్నారు. ధరణి స్థానంలో తీసుకొచ్చిన భూ భారతి చట్టం ద్వారా మేరకు త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. భూ భారతి విజయవంతమైన అమలుకు భూ రీ–సర్వే తప్పనిసరని పేర్కొంటూ, తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ–సర్వే చేపడుతున్నట్లు వెల్లడించారు. శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లతో సమన్వయంగా పనిచేయాలని ఆదేశించారు. మార్చి–2027 నాటికి మూడు విడతల్లో రీ–సర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రీ–సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు నిర్దేశిత పారితోషికం, ఈ బీమా, సామాజిక భద్రత కల్పిస్తామని మంత్రి స్పష్టం చేశారు. అలాగే సాదాబైనామా దరఖాస్తులను వేగంగా పరిష్కరించి నోటీసులు జారీ చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడత నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి, రెండో విడత లబ్ధిదారుల ఎంపికలో గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల యూనిఫాంలను స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారా కుట్టిస్తున్నామని సెర్ప్ సీఈవో దివ్య తెలిపారు.

జూలై 15లోపు బాలికలకు, జూలై 30లోపు బాలురకు యూనిఫాంలు పంపిణీ చేసి, ఆగస్టు 15 నాటికి ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి భూముల రీ–సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని సర్వే అధికారులను ఆదేశించారు. లైసెన్స్ సర్వేయర్ల సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.

# మఖ్తల్ నియోజకవర్గానికి 320 కోట్లతో హ్యామ్ రోడ్లు

-13న పైలాన్ ఆవిష్కరించి రోడ్ల పనులను ప్రారంభించనున్న మంత్రులు
-కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహా, వాకిటి శ్రీహరి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 11 (ప్రజా జ్యోతి): మఖ్తల్ నియోజకవర్గానికి రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతో హ్యామ్ రోడ్ల అభివృద్ధి పనుల కోసం రూ.320 కోట్ల నిధులు





మంజూరయ్యాయని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ నెల 13న ఉదయం 9.30 గంటలకు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహా, డాక్టర్ వాకిటి శ్రీహరి పైలాన్ ఆవిష్కరించి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని నారాయణపేట క్రాస్ రోడ్స్ సమీపంలో పైలాన్ ఏర్పాటు పనులను కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కట్టా సురేష్ కుమార్ గుప్తా, మార్కెట్ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్మూరి రవికుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,మాగనూరు మండల అధ్యక్షుడు శివరాం రెడ్డి,వాకిటి హనుమంతు మాట్లాడుతూ నారాయణపేట రోడ్డు దశాబ్దాల తరబడి అధ్వాన్నంగా తయారైందని,గత ప్రభుత్వంలో ప్రజలు ఎంత మొత్తుకున్నా పాలకులు పట్టించుకోలేదని, మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవ తీసుకుని,డబుల్ లైన్ రోడ్డు ను దూర దృష్టి తో ఫోర్ లైన్ రోడ్డు గా మార్చి, 237 కోట్ల నిధులు తీసుకువచ్చిన మఖ్తల్ – నారాయణపేట ఫోర్ లైన్ రోడ్డు, 49.57 కోట్ల మరికల్ – మినాస్ పూర్ – లింగంపల్లి రోడ్డు,22.47 కోట్ల ఆత్మకూరు – మరికల్ రోడ్డు,10.49 కోట్ల మాగనూరు మండలం నల్లగట్టు – హిందూపూర్ హ్యామ్ రోడ్లను సోమవారం ఉదయం 9.30 గంటలకు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు మరియు వాకిటి శ్రీహరి పైలాన్ ఆవిష్కరించి, పనులు ప్రారంభించి అనంతరం బహిరంగ సభలో పాల్గొననున్నట్లు తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరి దూర దృష్టితో 25 ఏళ్ల పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఫోర్ లైన్ రోడ్డుకు శ్రీకారం చుట్టి,8 నెలల్లో పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు బ్రహ్మాండమైన రోడ్డు సౌకర్యాన్ని అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. మఖ్తల్ నారాయణపేట జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిని మఖ్తల్ నుంచి సింగారం గేట్ వరకు మధ్యలో డివైడర్ ఏర్పాటుతో మొక్కలు నాటి,దారి పొడవునా లైట్లతో ప్రధాన రహదారిని రూపొందించేలా పనులు కొనసాగుతాయని, గత ప్రభుత్వంలో ఇద్దరు ఎమ్మెల్యేలు రహదారి గుండా ప్రయాణించినా నారాయణపేట రహదారి బాగు చేయలేదని, మంత్రి వాకిటి శ్రీహరి దూర దృష్టితో వేల కోట్లు తీసుకువచ్చి,నియోజకవర్గంను మంత్రి వాకిటి శ్రీహరి అభివృద్ధి చేస్తున్నారని, ప్రజలు అండగా నిలిచి, పెద్ద ఎత్తున తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ వల్లంపల్లి లక్ష్మణ్,జిల్లా నాయకులు నారాయణ, శంకర్,కర్రెమ్ అంజప్ప,బహదూర్,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 24 లోగా ఓటర్ల నమోదు పూర్తి చేయాలి

-అర్హులైన వారి ఓట్లు తొలగిపోకూడదు
-అనర్హుల ఓట్లు జాబితాలో ఉండకూడదు
-ఒక వ్యక్తి ఒక ఓటు మాత్రమే ఉండాలి
-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ : జులై 11 (ప్రజా జ్యోతి) నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని 2వ,వార్డు సాయినగర్‌లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్)కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ శనివారం పరిశీలిచి ఓటర్ల జాబితా ప్రక్షాళన,ఆన్ లైన్ డిజిటలైజేషన్,నమోదు ప్రక్రియలను క్షేత్రస్థా యిలో పరిశీలించి అధికారులకు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా రామ్‌సింగ్ అనే ఓటరు వివరాలను జిల్లా కలెక్టర్ స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదుచేసి డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేసి ఇంటింటికీ పంపిణీచేసిన ఎన్యూమరేషన్ ఫారాల వివరాలు,తిరిగి స్వీకరించిన దరఖాస్తులు,వాటి ఆన్‌లైన్ నమోదు,పెండింగ్‌లో ఉన్న ఫారాలను, నమోదు పురోగతి వంటి తదితర అంశాలను అధికారులనడిగి తెలుసుకుని ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు.ప్రతి బిఎల్ఓ రోజు 60 మంది ఓటర్ల వివరాలు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని,ఈ నెల 24వ,తేదీలోగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఓటర్ల వివరాల నమోదు ప్రక్రియ పూర్తిస్థాయిలో పూర్తిచేయాలని రెవెన్యూ, ఎన్నికల అధికారులను ఆదేశించారు.ఇంటింటికీ వెళ్లి ప్రతి అర్హుడైన పౌరుడిని గుర్తించి ఓటరుగా నమోదు చేయాలని,ఈ ప్రక్రియలో ఒక్క అర్హులైన ఓటర్ దూరం కాకుండా అవగాహన కల్పించాలని, అనర్హులైన ఓట్ల తొలగింపు ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలన్నారు.ఈప్రక్రియలో రాజకీయ పార్టీలను సమన్వయం చేసుకుని తుది నిర్ణయాలు తీసుకొని అర్హులైన ఒక్క ఓటు కూడా పొరపాటున తొలగిపోకుండా,అదే సమయంలో అనర్హులైన ఓట్లు జాబితాలో లేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు.ఓటర్ల జాబితా విశ్వసనీయతను కాపాడే బాధ్యత ప్రతి అధికారిపై ఉందని జిల్లాలోని వేర్వేరు నియోజక వర్గాల్లో లేదా ఇతర జిల్లాల్లో ఒక వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ ఓటర్లు నమోదు కావడం చట్టవిరుమని,భారత ఎన్నికల సంఘం అందుబాటులోకి తీసుకొచ్చిన డెమోగ్రాఫికల్లీ సిమిలర్ ఎంట్రీస్ సాఫ్ట్‌వేర్ ద్వారా డూప్లికేట్ ఓట్లను సులభంగా గుర్తించనున్నట్లు తెలిపారు.ఉద్దేశపూర్వకంగా రెండు లేదా అంతకంటే ఎక్కువ ప్రాంతాల్లో ఓటరుగా నమోదు చేసుకుని ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగిస్తే ప్రాతినిధ్య చట్టం ప్రకారం ఏడాది జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశముందని అలాంటి కేసులు గుర్తించిన వెంటనే సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి చట్టపరమైన






చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావడమే ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని,ప్రజలు ప్రస్తుతం కొనసాగుతున్న ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివరాలను సకాలంలో నమోదు చేసుకొని చిరునామా మార్పు,పేరు వయస్సు, కుటుంబ వివరాల్లో మార్పులు ఉన్నవారు కూడా సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, జిల్లాలో ఓటర్లనమోదు,ఓట జాబితా ప్రక్షాళనను పారదర్శకంగా,నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి దశను కచ్చితంగా అమలు చేస్తూ ప్రజలకు విశ్వసనీయమైన ఓటర్ జాబితా అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డిఓ యాదగిరి,అచ్చంపేట తాహసిల్దార్ సైదులు,బి ఎల్ ఓ తిరుపతమ్మ, మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.

## ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం-రైతులు సద్వినియోగం చేసుకోవాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల జూలై 11(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఆయిల్ పామ్ తోటల సాగుకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు.ఈ మేరకు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన వివరాలను వెల్లడించారు.జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2,000 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగును లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు.ప్రభుత్వం



అందిస్తున్న సబ్సిడీలు,ఇతర ప్రోత్సాహకాలను రైతులు వినియోగించుకోవాలని కోరారు.ఇటిక్యాల మండలం బీచుపల్లి వద్ద ఉన్న తెలంగాణ



రాష్ట్ర నూనె ఉత్పత్తి సహకార సంఘం ద్వారా రైతులకు అవసరమైన ఆయిల్ పామ్ మొక్కలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.ఎకరానికి 57 మొక్కలు నాటుకోవచ్చని,ఒక్కో మొక్క ధర రూ.193 కాగా రైతులు కేవలం రూ.20 మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని పేర్కొన్నారు.ఆయిల్ పామ్ తోటల్లో ఐదు హెక్టార్ల వరకు బిందు సేద్య పరికరాల ఏర్పాటుకు ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం,బీసీ రైతులకు 80 శాతం,ఇతర రైతులకు 70 శాతం సబ్సిడీ అందజేస్తామని తెలిపారు.జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన 1,777 మంది రైతులు ఇప్పటికే 7,164.72 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నట్లు తెలిపారు.ఇందులో 349 మంది రైతులు 2,014.53 ఎకరాల్లో సాగు చేసి 4,619.64 టన్నుల దిగుబడిని సాధించగా,రూ.10,02,67,169 ఆదాయం పొందినట్లు వెల్లడించారు.ఆయిల్ పామ్ సాగుకు దరఖాస్తు చేసుకునే రైతుల భూమి,విద్యుత్ సౌకర్యం,నీటి లభ్యతను ఉద్యానవన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం అర్హులైన రైతులకు ప్రాధాన్య క్రమంలో మొక్కలు అందజేస్తామని తెలిపారు.బిందు సేద్య పరికరాల కోసం కూడా దరఖాస్తు చేసుకుంటే సబ్సిడీపై మంజూరు చేస్తామని పేర్కొన్నారు.రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద దరఖాస్తు ఫారాలు పొందించి,అవసరమైన పత్రాలను జత చేసి సమర్పించాలని సూచించారు. మొక్కల ధరలో రైతుల వాటాగా చెల్లించాల్సిన మొత్తాన్ని"డి హెచ్ ఎస్ ఓ గద్వాల" పేరుతో డిమాండ్ డ్రాఫ్ట్ (డీడీ) రూపంలో మాత్రమే చెల్లించాలని తెలిపారు.మరిన్ని వివరాలకు జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ అధికారి రాజ్‌కుమార్ (8977714301), గద్వాల–ధరూర్–మల్దకల్ మండలాల రైతులు ఉద్యాన అధికారి రాజశేఖర్ (8977714295),అలంపూర్–మానవపాడు–ఉండవెల్లి–వడ్డేపల్లి–ఇటిక్యాల–ఎర్రవల్లి మండలాల రైతులు ఉద్యాన అధికారి ఇమ్రాన్ (8977714296), ఐజా–గట్టు–కేటీదొడ్డి–రాజోలి మండలాల రైతులు ఉద్యాన అధికారి మహేష్ (8977714297)ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## దివ్యాంగురాలు దేవమ్మకు మూడు చక్రాల వాహనం అందేలా చర్యలు

నాగర్ కర్నూల్ : జులై 11 (ప్రజా జ్యోతి) నాగర్‌కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి మండలం చిన్నకొత్తపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగురాలు దేవమ్మ వినతిని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఎంతో శ్రద్ధగా ఆలకించి,ఆమె సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం అక్కడి ప్రజలను ఆకట్టుకుంది. శనివారం నాయినిపల్లి మైసమ్మ దేవస్థానాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌తో కలిసి



సందర్శించిన కలెక్టర్ ఆలయ పరిసరాల్లో ప్రజలతో మమేకమై వారి సమస్యలు స్వయంగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా దేవమ్మ అనే దివ్యాంగురాలు దైనందిన జీవితంలో ఎదుర్కొనే ఇబ్బందులను జిల్లా కలెక్టర్‌కు వివరించి ఎక్కడికి వెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని,ఓ మూడు చక్రాల మోటారు వాహనం లభిస్తే తన జీవితం ఎంతో సులభమవుతుందని ఆమె జిల్లా కలెక్టర్‌కు తెలుపగా దేవమ్మ మాటలను ఓపికగా విన్న జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆమె వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ ఆమెకు మూడు చక్రాల వాహనం మంజూరయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని దేవమ్మకు స్వయంగా హామీ ఇచ్చి,దేవమ్మకు దివ్యాంగుల పింఛన్ సక్రమంగా అందుతోందా? ప్రభుత్వం అమలు చేస్తున్న ఇతర సంక్షేమపథకాలు ఆమెకు అందుతున్నాయా?అనే అంశాలపై జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ లు ఆమెను ప్రశ్నించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అర్హులైన దివ్యాంగులందరికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు జాప్యం లేకుండా చేరేలా శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుని వెంటనే స్పందించడం ప్రజా పాలనలో ముఖ్యమైన అంశమని,ప్రజలకు అవసరమైన సేవలు,సంక్షేమ పథకాలు చేరేలా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని అన్నారు.జిల్లా కలెక్టర్ దేవమ్మ సమస్యను మానవీయ కోణంలో పరిశీలించి వెంటనే స్పందించిన తీరు అక్కడున్న ప్రజల ప్రశంసలతో ముంచెత్తారు.

## ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్ హరిప్రియ

జడ్చర్ల, 11 జూలై (ప్రజా జ్యోతి ) ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్–2026) కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల మండలంలోని కొత్త తండా గ్రామం, పోలింగ్ స్టేషన్ నెం.154లో కొనసాగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను జడ్చర్ల ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ), రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిజిటలైజేషన్ పనుల పురోగతిని సమీక్షించిన ఆమె, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి దశలో ఖచ్చితత్వాన్ని పాటిస్తూ, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా డేటా నమోదు ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. ఎస్ఐఆర్–2026 కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేసి, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి అధికారులు సమన్వయంతో



పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. ఈ తనిఖీలో జడ్చర్ల ఏఈఆర్ఓ, తహసీల్దార్ నర్సింగరావు, బీఎల్ఓ సూపర్వైజర్, గ్రామ సర్పంచ్, బూత్ లెవల్ అధికారి (బీఎల్ఓ) తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల మధ్యలో 11 కేవీ విద్యుత్ లైన్ వద్దు

### గోపాల్‌నగర్ గ్రామస్తుల ఆందోళన

**బచ్చన్నపేట, జూలై 11 (ప్రజా జ్యోతి) :** బచ్చన్నపేట మండలంలోని గోపాల్‌నగర్ గ్రామంలో 10వార్డులోని ఇండ్ల మధ్యగా వెళ్తున్న 11 కేవీ విద్యుత్ లైన్‌ను వెంటనే మార్చాలని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. నివాస ప్రాంతం గుండా హైటెన్షన్ విద్యుత్ లైన్ ఉండడం వల్ల ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో 11 కేవీ లైన్‌ను 10వ వార్డు ఇండ్ల మధ్య నుంచి కాకుండా ప్రత్యామ్నాయ మార్గంలో ఏర్పాటు చేయాలని పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు వినతులు సమర్పించినప్పటికీ సమస్యకు పూర్తి పరిష్కారం లభించలేదని గ్రామస్థులు తెలిపారు. ఇప్పటికే కొన్ని విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసినా పనులు మధ్యలోనే నిలిచిపోయాయని ఆరోపించారు. వర్షాకాలంలో విద్యుత్ తీగలు తెగిపడినా, ప్రమాదాలు జరిగినా భారీ ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని 10 వ వార్డు ఇండ్ల మధ్యగా ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్‌ను వెంటనే తొలగించి, గ్రామానికి వెలుపల లేదా సురక్షిత మార్గంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు గ్రామానికి చెందిన గంగరబోయిన మల్లేష్, పిట్టల జహంగీర్, గంగరబోయిన జెలేందర్,చేర్యాల లింగం, శివరాత్రి మహేష్, శివరాత్రి వెంకటేష్, శివరాత్రి మంజుల, శివరాత్రి ఉమా, శివరాత్రి శ్రీను, శివరాత్రి లక్ష్మి, శివరాత్రి నవీన్ తదితరులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా వెంటనే 11 కేవీ విద్యుత్ లైన్‌ను సురక్షిత ప్రాంతానికి మార్చాలని గ్రామస్థులు కోరారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జులై 11 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సన్నూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అయిన చిన్నపాక ఉప్పలయ్య, చీకటి ఎల్లయ్య, రాపాక మునిశ్వర చారి, లు ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా శనివారం రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారిని పరామర్శించి,ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబనికి ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుల పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఐత రామ్ చందర్ స్థానిక సర్పంచ్ చిన్నపాక రజిత రాంబాబు, మాజీ సర్పంచ్ నలామాష సారయ్య,మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు పోతుల కొమురుమాళ్ళు ఉప సర్పంచ్ చీకటి కర్ణాకర్, పార్టీ ముఖ్య నాయకులు ఐత రవి, వేణు, పయ్యాల కొమురుమాళ్ళు , యాకమా చారి, మురళి, సురేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారూ.

# ఎదురెదురుగా ఢీకొన్న ద్విచక్ర వాహనాలు..

### ముగ్గురికి గాయాలు





**హసన్‌పర్తి, జూలై 11(ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండల కేంద్రం లోని పద్మశాలి కాలనీ నుంచి ఎర్రగట్టు గుట్టకు వెళ్లే మార్గంలో శనివారం ఉదయం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో సాయికృష్ణ, కృష్ణతేజ, గంట రమేష్ గాయపడ్డారు. సమాచారం అందుకున్న 108 అత్యవసర వైద్య సేవల సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ ప్రకాష్, పైలట్ సంపత్‌లు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం వారిని చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. గంట రమేష్ ఒంటరిగా ఒక ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా, సాయికృష్ణ, కృష్ణతేజ మరో ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఎదురెదురుగా ఢీకొన్నట్లు స్థానికులు తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


# గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం



**ములుగు జూలై 11 (ప్రజా జ్యోతి) :** ఇటీవల కాంగ్రెస్ పార్టీ ములుగు మండల అధ్యక్షులుగా నియామకమైన ఇంచర్ల గ్రామ సర్పంచ్ ముశ్నిపెల్లి కుమార్ గౌడ్ ని గౌడ సంఘం జిల్లా నాయకులు మునినిపెల్లి శ్రీనివాస్ (మొండయ్య), గౌడ కుల పెద్దమనుషులు జనగం శ్రీనివాస్, దూలం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ.. చిత్తశుద్ధితో అంకితభావంతో ప్రజాసేవ చేస్తూ గ్రామ సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలుపొందడమే కాకుండా, ఇటీవల.. అధికార కాంగ్రెస్ పార్టీ ములుగు మండల అధ్యక్షులుగా నియామకం కావడం ఇదివరకే సర్పంచుల ఫోరం ములుగు జిల్లా అధ్యక్షులుగా ఉండడం, మంత్రి సీతక్కకి సుదీర్ఘకాలంగా సన్నిహితుడు గా ఉండడం మాకు గర్వకారణం అని అన్నారు. ఆపదంటూ సహాయం కోరి వచ్చిన వారికి అందుబాటులో ఉండి సహాయం చేయడం వారి సమస్యలను పరిష్కరించడం కుల,మత,వర్గ ,పార్టీ బేదాలు చూడకుండా అందర్నీ సమానంగా చూడడం విలువలతో కూడిన రాజకీయం చేయడం వలన అందరి మన్ననలు పొందుతున్నాడని అభినందించారు. కుమార్ గౌడ్ మాట్లాడుతూ మీ అందరి సహాయ సహకారాలతోనే నేను ఈ స్థాయికి రాగలిగానని అన్నారు. శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బొడిగే బిక్షపతి గౌడ్ ,నాగపురి హరి గౌడ్, మునిగాల రవి గౌడ్, దేశిని రమేష్ గౌడ్, భీమగాని ఆనంద్ గౌడ్, రావుల జంపయ్య గౌడ్, బొడిగె కృష్ణ గౌడ్, బోడిగే శ్యామ్ గౌడ్, వేముల వేణు గౌడ్, గోపగాని కుమార్ గౌడ్, రవి గౌడ్, భీమగాని బిక్షపతి గౌడ్, వీరన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంటిలో చోరీ కేసు నమోదు

**9.5 తులాల బంగారు ఆభరణాలు.1.6 కిలోల వెండి వస్తువులు 50 వేల నగదు అపహరణ లు 50 వేల నగదు అపహరినా**






**బచ్చన్నపేట జూలై 11(ప్రజా జ్యోతి) :** బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన దొంతుల సోమలింగం ఇటీవల మోకాళ్ల శస్త్రచికిత్స నిమిత్తం తన భార్యతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లారు. బుధవారం రాత్రి ఆయన చిన్న కుమారుడు దొంతుల ప్రణయ్ ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌కు వెళ్లాడు. శుక్రవారం రాత్రి సుమారు 10.00 గంటలకు కుటుంబ సభ్యులంతా తిరిగి ఇంటికి వచ్చి చూడగా, ఇంటి ప్రధాన తాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించారు. ఇంట్లోని బెడ్‌రూమ్‌లో ఉన్న బీరువాను తెరిచి పరిశీలించగా, అందులో భద్రపరిచిన 9.5 తులాల బంగారు ఆభరణాలు, సుమారు 1.6 కిలోల వెండి వస్తువులు మరియు రూ.50,000 నగదు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు గుర్తించారు. దీనిపై బాధితులు బచ్చన్నపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు సంఘటనా స్థలా నికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేశారు. క్లూస్ టీమ్‌ను సంఘటనా స్థలానికి రప్పించి, శాస్త్రీయ ఆధారాలు సేకరించే చర్యలు చేపట్టారు. నిందితులను గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక దర్యాప్తు కొనసాగుతోంది.

**ప్రజలకు సూచనలు :** ఇంటికి తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో సమీప పోలీస్ స్టేషన్‌కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాల నియంత్రణకు సహకరించండి. అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని బచ్చన్నపేట ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

# సూర్య దినపత్రిక విలేకరి గిరక సురేష్‌కు పితృవియోగం

- శోక సముద్రంలో కుటుంబ సభ్యులు
- భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన జర్నలిస్టుల
- జర్నలిస్ట్ సురేష్ కుటుంబ సభ్యులను ఓదార్చిన జర్నలిస్టులు
- అంతిమయాత్రలో పాల్గొని ఘన నివాళులు




**రాయపర్తి జులై 11 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సూర్య దినపత్రిక విలేఖరి గిరుక సురేష్ తండ్రి గిరిక రామయ్య (86) అనారోగ్యంతో శనివారం తుది శ్వాస విడిచారు. దీంతో ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోయింది. తమ కుటుంబ శ్రేయస్సు కోసం అహర్నిశలు కష్టపడి తమను పెంచి పెద్ద చేసిన తండ్రి మరణంతో కుటుంబ సభ్యులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ అందరికీ తలలో నాలుకలా ఉండే ఒక మంచి మనిషిని గ్రామము కోల్పోయిందన్నారు. ఆయన మృతి గ్రామానికి తీరని లోటు అన్నారు. సందర్భంగా రాయపర్తి మండలం జర్నలిస్టులు శనివారం కాట్రపల్లి గ్రామానికి చేరుకొని రామయ్య భౌతిక కాయానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కుమారులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని అందించారు. గ్రామస్తులు కుటుంబ సభ్యులు రాయపర్తి జర్నలిస్టులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- మహిళా సంఘ భవనానికి శంకుస్థాపన చేసిన నర్సంపేట ఎమ్మెల్యే
- నెక్కొండలో ఘనంగా జరిగిన మహిళా సంఘాల ప్రతినిధుల సమావేశం



**నెక్కొండ జులై 11 (ప్రజా జ్యోతి) :** మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి స్పష్టం చేస్తూ, నెక్కొండ గ్రామంలో పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న మహిళా సంఘం భవనానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహిళలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలకగా, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం సమృద్ధి సాధించి కుటుంబాలకు అండగా నిలవాలని, మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసి ప్రతి మహిళా ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, మహిళలు లక్షాధికారులు, కోటీశ్వరులుగా ఎదగాలన్న సంకల్పంతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, ఇందులో భాగంగానే నిర్మిస్తున్న ఈ భవనం మహిళల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యకలాపాలకు కేంద్రంగా ఉపయోగపడుతుందని, మహిళల అభివృద్ధి ద్వారానే కుటుంబం, గ్రామం, సమాజం ప్రగతి సాధిస్తాయని పేర్కొంటూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం అమలు చేస్తోందని, ప్రజా పాలనలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేసిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, ఉపసర్పంచ్ సింగం శ్రావణి, సొసైటీ చైర్మన్లు చల్లా శ్రీపాల్ రెడ్డి, మాదటి శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి యాసం లావణ్య, పంచాయతీ కార్యదర్శి సదానందం, సహాయ ప్రాంతీయ నిర్వాహకులు కిరణ్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, సమాజ నిర్వాహకులు ఏకాంబరం, మహిళా సంఘాల అధ్యక్షురాళ్లు కొత్తకొండ సరళ, మాలోత్ వినోద, జీజుల సునీత, ఏం రాధిక, గ్రామ సంఘ సహాయకులు పెండ్యాల శ్రీలేఖ, ఈదునూరి వెంకటరమణ, కొంకాల సతీష్, మూసిన అరుణ, కోర్టు ప్రభుత్వ సహాయ న్యాయవాది బండి శివ, ఆలయ కమిటీ చైర్మన్లు కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, బెజ్జంకి వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ కొల్లి సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను, వెనుకబడిన తరగతుల జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెరాబోయిన రమేష్, వార్డు సభ్యులు రామరాపు శిరీష, కక్కెర్ల విజయ, యాట శ్రావణి, మౌటం మౌనిక, మెరుగు విజయ్, చల్లా విష్ణు, బానోత్ రవి, మహ్మద్ అమీర్, ముద్రబోయిన శ్రీకాంత్, దేవానబోయిన విజేందర్, కందిక ఉమా, చొప్పరి జ్యోతి, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు నేతుల సారంగపాణి, పార్టీ నాయకులు చల్లా పాపిరెడ్డి, ప్రభాకర్ రావు, వీరస్వామి, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామం అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది







**గ్రామాల సమగ్ర అభివృద్ధే సర్పంచులు పని చేయాలి**

**వరంగల్/గీసుగొండ, జులై 11 (ప్రజాజ్యోతి) :** గ్రామాల సమగ్ర అభివృద్ధే సర్పంచుల ప్రధాన లక్ష్యంగా పని చేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం గీసుగొండ మండలం గంగాదేవి పల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ – సమగ్ర అభివృద్ధి ప్రణాళిక సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద మరియు అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామం అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసి గ్రామాలను అభివృద్ధి చేయాలని, ఎల్ నినో ప్రభావం వల్ల రైతులు తక్కువ నీటితో సాగు చేసే పంటలు వేయాలని తెలిపారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆదర్శ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలన్నారు. గ్రామ సర్పంచులు గ్రామ ప్రజల యొక్క సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి కృషి చేయాలని అన్నారు. ప్రజా ప్రతినిధిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ప్రాథమిక బాధ్యత అన్నారు. 5 సంవత్సరాల పదవీకాలంలో గ్రామాన్ని అభివృద్ధి చేసి, ప్రజల విశ్వాసం--మన్ననలు పొందడమే ప్రతి సర్పంచ్ లక్ష్యం కావాలి అన్నారు. గంగదేవి పల్లి మాజీ సర్పంచ్ కిశే కూసం రాజమౌళి ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సర్పంచులు గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలి అని, కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల నుండి వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకొని సరైన ప్రణాళికతో అభివృద్ధి పనులు చేపట్టి గ్రామా లను ముందుకు తీసుకు వెళ్ళాలి అన్నారు. ప్రజలకు అత్యవస రమైన పనులను మొదటి ప్రాధాన్యతగా గుర్తించాలని, అలాగే ఆరోగ్యపరమైన చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. గ్రామ సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు తక్కువగా కురిసేఅవకాశం ఉన్నందున రైతులు వర్షాభావ పంటలు తక్కువ నీటితో సాగు చేసే పంటలు వేసే విధంగా గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలి అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. గ్రామం అభివృద్ధి చెందింది అంటే దేశం అభివృద్ధి చేసినట్లేనని తెలిపారు. పంటల మార్పిడి, సేంద్రియ వినియోగం పెంచాలని కోరారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్య, ఆరోగ్యం, పచ్చదనం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రణాళికలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం జలసిరి ప్రతిజ్ఞా చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# విపత్తు వేళ అప్రమత్తతే ప్రాణరక్షణకు మార్గం

**ఎన్‌డీఆర్ఎఫ్ అవగాహన కార్యక్రమాలపై జిల్లా అధికారులతో కలెక్టర్ డా. సత్య శారద సమీక్ష**





చెప్పలేమని, అలాంటి పరిస్థితుల్లో ఎన్‌డీఆర్ఎఫ్ అందించే శిక్షణ



**వరంగల్ కలెక్టరేట్ జులై 11 (ప్రజా జ్యోతి) :** జిల్లాలో 10వ బెటాలియన్ ఎన్‌డీఆర్ఎఫ్, విజయవాడ బృందం ఆధ్వర్యంలో జూలై 11 నుంచి 20 వరకు నిర్వహించనున్న విపత్తు సంసిద్ధత, సామాజిక అవగాహన కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ డా. సత్య శారద శనివారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారు లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక, వరదలు, అగ్నిప్రమాదాలు, ఇతర ప్రకృతి విపత్తులకు గురయ్యే ప్రాంతాల గుర్తింపు, ముందస్తు సంసిద్ధత చర్యలు, ప్రజ ల్లో అవగాహన కల్పించే కార్యక్రమాల నిర్వహణలో అన్ని శాఖలు సమన్వయం తో పనిచేయాలని ఆదేశించా రు. ఎన్‌డీఆర్ఎఫ్ బృందాని కి అవసరమైన సమాచారం, పూర్తి సహకారం అందించాలని సూచించారు. విపత్తులు ఎప్పుడు, ఎక్కడ సంభవిస్తా యో చెప్పలేమని, అలాంటి పరిస్థితుల్లో ఎన్‌డీఆర్ఎఫ్ అందించే శిక్షణ ప్రాణాలను కాపాడడంలో ఎంతో కీలక మని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి, ప్రజా ప్రతినిధి విపత్తు నిర్వహణపై ప్రాథమిక నైపుణ్యాలను నేర్చుకోవాలని, జిల్లాలోని అన్ని మండలాలు, విద్యా సంస్థల్లో అవగాహన కార్య క్రమాలు విస్తృతంగా నిర్వ హించాలని సూచించారు. అనంతరం ఎన్‌డీఆర్ఎఫ్ కమాండర్ ఇన్‌స్పెక్టర్ దీపక్ కుమార్ నేతృత్వంలోని బృంద సభ్యులు కె. వెంకటే శ్వర్లు, ఐ.హరికృష్ణ, ఎస్.సతీష్ కుమార్ విపత్తుల సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరి స్థితుల్లో స్పందించే విధానం, సహాయక చర్యలపై ఆచర ణాత్మక ప్రదర్శనలు నిర్వహించారు. తుఫానులు, వరదలు, భూకంపాలు వంటి విపత్తులు సంభవించినప్పు డు భయాందోళన చెందకుండా సమయస్ఫూర్తితో వ్యవ హరించడం, బాధితులను సురక్షిత ప్రాంతాలకు తర లించడం, గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించడం, అగ్నిప్రమాదా ల సమయంలో మంటలను అదుపు చేసే పద్ధతులు, అగ్నిమాపక పరికరాల వినియోగంపై అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, వరంగల్, నర్సంపేట ఆర్డీవో లు సుమ, ఉమారాణి, ఎస్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన కమిటీ ఎన్నిక



**చిట్యాల(ప్రజా జ్యోతి) జూలై 11 :** మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ పేరెంట్స్ కమిటీని ప్రిన్సిపాల్ బిక్షపతి ఆధ్వర్యంలో పేరెంట్స్ కమిటీ ఛైర్మెన్‌గా అల్లకొండ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అల్లకొండ కుమార్ మాట్లాడుతూ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో ప్రభుత్వం విద్యార్థులకు అమలు చేస్తున్న మెరుగైన విద్య తో పాటు పెంచిన మెస్ చార్జీలు, అందించడంలో కృషి చేస్తానని అన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన ప్రిన్సిపాల్ బిక్షపతి, విద్యార్థినుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.నూతన కమిటీ ఉపాధ్యక్షుడు ఎస్. దేవేందర్, ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్, కార్యదర్శి కన్నూరి రమేష్, సహాయ కార్యదర్శి ఎస్అశోక్, కోశాధికారి పి.సతీష్, సభ్యులు రాజు, మోతె రమేష్, ఆర్షియా, తిరుపతి, శంకర్‌లు ఎన్నికయ్యారు.

# హసన్‌పర్తి పెద్ద చెరువులో పడి వృద్ధురాలి మృతి



**హసన్‌పర్తి, జులై 11 (ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండల కేంద్రంలో శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. మానసిక సమస్యలతో బాధపడుతున్న ఓ వృద్ధురాలు చెరువులో పడి మృతి చెందింది. హసన్‌పర్తి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హసన్‌పర్తి గ్రామానికి చెందిన కోడూరి మీనయ్య భార్య రాజమణి (71) గత పదేళ్లుగా మానసిక సమస్యలతో బాధపడుతోంది. శనివారం ఉదయం ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయిందని, కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికినా ఆచూకీ లభించలేదు.మధ్యాహ్నం సమయంలో హసన్‌పర్తి పెద్ద చెరువులో రాజమణి మృతదేహాన్ని బంధువులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం మృతదేహాన్ని వరంగల్ ఎంజిఎం వైద్యశాలకు తరలించారు. మృతురాలి భర్త మీనయ్య ఫిర్యాదు మేరకు హసన్‌పర్తి ఎస్సై దేవేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# రాజ్యాధికార సమరబేరి సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### టి.ఆర్.పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్



**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, జూలై 11 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ జూలై 5న భువనగిరిలో నిర్వహించిన రాజ్యాధికార సమరభేరి సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ, భూపాలపల్లి జిల్లా నుంచి భారీ సంఖ్యలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఇలాంటి భారీ సభలు నిర్వహిస్తామని, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరింత ఉత్సాహంతో పార్టీని గ్రామ గ్రామాన విస్తరించాలని పిలుపునిచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరాలని, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న చేపడుతున్న ఉద్యమానికి మద్దతుగా నిలవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 2028లో రాజ్యాధికారమే లక్ష్యంగా తీన్మార్ మల్లన్న ప్రారంభించిన సర్జికల్ స్ట్రైక్ మరియు కౌంట్‌డౌన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచినా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గానీ, తెలంగాణ రాష్ట్రంలో గానీ బీసీ ముఖ్యమంత్రి కాలేదని పేర్కొన్నారు. అందువల్ల రాజ్యాధికారం సాధించే దిశగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఐక్యంగా ముందుకు సాగి పోరాడాల్సిన సమయం వచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుగాల ప్రణయ్ రాజ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సామల శ్రీలత, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు గండు కరుణాకర్, జిల్లా కోఆర్డినేటర్ మామిడి శ్రీకాంత్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు అన్నం రామ్ చరణ్, వామినోజు రాజేందర్, సామల చంద్రశేఖర్, బుర్రి కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

### ఓటర్ నమోదు ప్రక్రియను

# పరిశీలించిన తహసిల్దార్ దయానందం

**తుంగతుర్తి, జూలై 11,(ప్రజా జ్యోతి):** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా సర్ కార్యక్రమం బిఎల్ఓ లు, బిఎల్ఏ లు, రాజకీయ పార్టీ నాయకుల సమన్వయంతో వేగవంతంగా జరుగుతుంది. ఈ సందర్భంగా తాహాసిల్దార్ దయానందం శనివారం మండలంలోని పలు సచివాలయాలలో బిఎల్వోలు నిర్వహించే ఓటర్ నమోదు ప్రక్రియను పర్యవేక్షించారు. బి ఎల్ ఓ లకు ప్రజలకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం మండలంలో 70 శాతం చేయడం జరిగిందని మిగిలిన ఓటర్ల జాబితా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఓటర్లకి ఇచ్చిన ఫామ్స్ ని బిఎల్ఓ లు తప్పనిసరిగా ఓటర్లు తెలిపిన వివరాలను నమోదు చేయాలని



సూచించారు. ఇప్పటివరకు కూడా ఓటర్లు ఫామ్స్ తీసుకొని యెడల తాహాసిల్దార్ కార్యాలయం లో కాల్ సెంటర్ కు తెలపవచ్చని అన్నారు. ఓటర్లు సచివాలయాల దగ్గర ఫామ్స్ తీసుకొని 14వ తేదీ లోపల వివరాలు పొందుపరచి సచివాలయం సిబ్బందికి ఇవ్వాలని..బూత్ ఏజెంట్లు కూడా సహకరించాలని తెలిపారు.

# ఓటర్ల ఫారాల భారం.. బీఎల్ఓలకు పెరుగుతున్న తలనొప్పి!

△ 2002 ఓటరు వివరాలే ప్రధాన అడ్డంకి △ ఫారాలు నింపలేక బీఎల్ఓల వద్దకు క్యూ కడుతున్న ఓటర్లు
△ చిరునామాలు మారడంతో ఇంటింటి ధృవీకరణలో ఇబ్బందులు △ జులై 15లోపు ఫారాలు సమర్పించాలని బీఎల్ఓల విజ్ఞప్తి

**ంతుంగతుర్తి, జులై 11 (ప్రజా జ్యోతి):** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల భర్తీ ప్రక్రియ బీఎల్ఓలకు పెద్ద సవాలుగా మారుతోంది. ఫారాలు ఎలా నింపాలో తెలియక చాలా మంది ఓటర్లు నేరుగా బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓలు) వద్దకు చేరుకుని సహాయం కోరుతున్నారు. దీంతో ఒక్కో ఫారం నింపేందుకు ఎక్కువ సమయం వెచ్చించాల్సి వస్తుండటంతో ఇతర అధికారిక పనులు కూడా ఆలస్యమవుతున్నాయని బీఎల్ఓలు చెబుతున్నారు. ముఖ్యంగా 2002 సంవత్సరానికి సంబంధించిన పాత ఓటరు వివరాలు అందుబాటులో లేకపోవడం, కుటుంబ సభ్యుల వివరాలు సరిపోలకపోవడం, పాత నమోదుల్లో తప్పులు ఉండటం వంటి కారణాలతో ఫారాల పరిశీలన మరింత క్లిష్టంగా మారింది. ఈ వివరాలను సరిచేయడానికి ఓటర్లు, బీఎల్ఓలు ఇద్దరూ తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాలను ధృవీకరిస్తున్న బీఎల్ఓలకు మరో సమస్య ఎదురవుతోంది. గతంలో నమోదైన చిరునామాల్లో ప్రస్తుతం చాలామంది నివసించడం లేదు. ఉద్యోగాలు, ఉపాధి, విద్య, ఇతర కారణాలతో వేలాది మంది వేరే ప్రాంతాలకు వెళ్లిపోవడంతో "మేము ఇక్కడ ఉండడం లేదు" అనే సమాధానాలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. దీంతో అనేక ఫారాలు పూర్తి కాక పెండింగ్‌లోనే మిగిలిపోతున్నాయి. చివరి రోజుల్లో పెద్ద సంఖ్యలో ఫారాలు ఒకేసారి వస్తే వాటిని ఆన్‌లైన్ లో నమోదు చేయడం చాలా కష్టమవుతుందని బీఎల్ఓ లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకే ఈ నెల 15వ తేదీ లోపు ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి తిరిగి అందజేస్తే నమోదు ప్రక్రియ వేగంగా, సులభంగా పూర్తవుతుందని వారు ఓటర్లను కోరుతున్నారు. అధికారుల సూచనల మేరకు ప్రతి ఓటరు తమ వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన పత్రాలను జతచేసి ఫారాలను సమర్పిస్తే భవిష్యత్తులో ఓటరు జాబితాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని బిఎల్ వో లు సూచిస్తున్నారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు కావడంతో, ఈ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### ఓటర్ల ఎన్యూమరేషన్

# గడువును పొడిగించాలని డిమాండ్

**నాంపల్లి, జులై,11,(ప్రజా జ్యోతి):** తెలంగాణలో జరుగుతున్న ఎన్యూమరేషన్ ప్రక్రియను మరో నెల రోజులపాటు పొడిగించాలని జిల్లా అధికారులను సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్యూమరేషన్ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో తీవ్ర జాప్యం, గందరగోళం నెలకొని వున్నది. ఇప్పటివరకు ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తిస్థాయిలో గ్రామాలలో ప్రజలకు చేరలేదన్నారు. బతుకుదెరువు కోసం వేరే ప్రాంతాలకు వెళ్లిన వారికి సమాచారం తెలిసీ తిరిగి సొంత గ్రామాలకు చేరుకొని ఎన్యూమ రేషన్ ఫారం లు తీసుకోవడంలో కాస్త జాప్యం జరిగే అవకాశం ఉ ందని అన్నారు. ఎన్యూమరేషన్ ప్రక్రియ పట్ల సామాన్య ప్రజల్లో సరైన అవగాహన లేదు. ఈ నేపథ్యంలో ప్రజలంతా తమ వివరాలను నమోదు



చేసుకునేందుకు వీలుగా ఎన్నికల కమిషన్ వెంటనే గ్రామస్థాయిలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టి అపోహలను తొలగించి సర్ ప్రక్రియను సరళతరం చేయాలి. ఎన్యూమరేషన్ గడువును ఆగస్టు 30 వరకు పొడిగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, నేరళ్ళ రవి, కొమ్ము ముఖేష్, రాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సహకార సంఘం పాలకవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**నాంపల్లి, జులై ,11 (ప్రజా జ్యోతి):** నరసింహ స్వామి చేనేత సహకార సంఘం పాలకవర్గ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో ఏకగ్రీవంగా జరిగాయి. సంఘం చైర్మన్‌గా నక్క యాదమ్మ భువనేశ్వర్, వైస్ చైర్మన్‌గా గంజి సంజీవ, ప్రధాన కార్యదర్శిగా కోట లక్ష్మీ అయోధ్య, కోశాధికారిగా రుద్ర వెంకటేశ్వర్లు, డైరెక్టర్‌గా వింజమూరి సురేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ప్రక్రియ ఎన్నికల అధికారి నాగిళ్ల మురళి సమక్షంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత సహకార సంఘం సమస్యలపై నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నక్క రవీందర్, గ్రామ సర్పంచ్ నక్క చంద్రశేఖర్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు నక్క చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి



పున్న కోటేశ్వర్, గోలి కృష్ణ, కర్నాటి శ్రీహరి, పిల్లలమర్రి రంగయ్య, నక్క మురళి, కర్నాటి నాగరాజు, కర్నాటి శ్రవణ్ కుమార్, కోమటి వెంకటేశం, కోట అయోధ్య, కర్నాటి మహాత్మా,సంగేపు లక్ష్మణ్, మల్లేష్ ,తదితరులు పాల్గొని నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

### ఒకే రోజు.. నాలుగు గంటల

# వ్యవధిలో రెండు సాధారణ ప్రసవాలు

△ నేరేడుచర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య బృందం సేవలకు ప్రశంసలు



**పాలకవీడు, జులై 11(ప్రజా జ్యోతి):** నేరేడుచర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డా. పున్న నాగిని నేతృత్వంలోని వైద్య బృందం ఒకే రోజు కేవలం నాలుగు గంటల వ్యవధిలో రెండు సాధారణ ప్రసవాలు నిర్వహించి తల్లి, శిశువుల ఆరోగ్యాన్ని కాపాడింది. మొదటి ప్రసవం దిర్శిచర్ల గ్రామానికి చెందిన శ్రీకన్య (భర్త: విజయ్)కు జరిగింది. రెండో కాన్పు కోసం పురిటి నొప్పులతో శుక్రవారం సాయంత్రం ఆసుపత్రికి చేరుకున్న ఆమెకు డా. పున్న నాగిని ఆధ్వర్యంలోని వైద్య సిబ్బంది వెంటనే అవసరమైన పరీక్షలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం 6.00 గంటలకు సురక్షితంగా సాధారణ ప్రసవం నిర్వహించగా, 3.5 కిలోల బరువున్న పండంటి మగబిడ్డ జన్మించాడు. తల్లి, శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉ న్నట్లు వైద్యులు తెలిపారు. ఇదే సమయంలో పాలకవీడు మండలం అలింగపురం గ్రామానికి చెందిన శ్రీమతి అంజలి (భర్త: వెంకటేష్) మూడో కాన్పు కోసం ఆసుపత్రికి చేరుకున్నారు. ఆమెకు కూడా వైద్య బృందం అన్ని పరీక్షలు నిర్వహించి, రాత్రి 9.45 గంటలకు సురక్షితంగా సాధారణ ప్రసవం చేశారు. ఆమె కూడా 3.5 కిలోల బరువున్న పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అంజలి దంపతులకు మొదటి రెండు కాన్పుల్లో ఆడపిల్లలు జన్మించగా, మూడో కాన్పులో మగబిడ్డ జన్మించడంతో తండ్రి వెంకటేష్ ఆనందం వ్యక్తం చేశారు. వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. పున్న నాగిని మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ సహకారం జిల్లా వైద్యాధికారి ప్రోత్సాహం తో ప్రైవేట్ ఆసుపత్రులకంటే దీటుగా ప్రసూతి గదికి కావలసిన అన్నీ రకాల పరికరాలు, సౌకర్యాలు కల్పించడం వలన గర్భిణీ స్త్రీలు ఏ సమయంలో సాధారణ ప్రసవం కోసం వచ్చి నా ధైర్యంగా సాధారణ, సురక్షిత ప్రసవాలు చేయగలుగుతున్నాము గర్భిణులు ప్రసవ సమయం దగ్గరపడిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించాలని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ప్రసూతి సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. స్థానిక ప్రజలు నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న నాణ్యమైన వైద్య సేవలను అభినందిస్తూ, వైద్యాధికారి డా. పున్న నాగిని, ఆమె బృందాన్ని ప్రశంసించారు.

### మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్

# తుంగతుర్తి మండల కమిటీ ఎన్నిక

**తుంగతుర్తి, జులై 11,(ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని పెన్షనరీ భవనంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ తుంగతుర్తి మండల అధ్యక్షులు చింతకుంట్ల అంబేద్కర్, ప్రధాన కార్యదర్శిగా చిట్టిపాక మహేష్, కోశాధికారిగా కొండగడపుల్ల వెంకటేష్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సెక్రటరీ జనరల్ మోడ్రన్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డా. కుంబం రాంరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులను కబడ్డీ క్రీడ తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ప్రతిభ ఉన్న ప్రతి ఒక్క క్రీడాకారునికి మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ మద్దతుగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ఆఫ్



తెలంగాణ అధ్యక్షులు కె.ఎస్.ఎన్ రాజ్ , తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పటేల్ నరసింహారెడ్డి , రామసాని రమేష్, సూర్యాపేట జిల్లా మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మోర్తాల నాగిరెడ్డి , సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బాదం శెట్టి వీరన్న, రిటైర్డ్ పి డి సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు హనుమంతరావు, సినీయర్ క్రీడాకారుడు రైతు సేవ సహకార సంఘం చైర్మన్ గుడిపాటి సైదులు, తడకమళ్ళ రవికుమార్, జలంధర్, పరమేష్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### నల్గొండ డీసీసీ ప్రధాన

# కార్యదర్శిగా ఉట్కూరి వేమన్ రెడ్డి నియామకం

**మల్లేపల్లి, జూన్ 11,(ప్రజాజ్యోతి):** కొండమల్లేపల్లి మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డిని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా ఉట్కూరి వేమన్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాస్ నేత, మాజీ సీఎల్పీ నాయకుడు జానారెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయడం కోసం అంకితభావంతో పనిచేస్తానని ఉట్కూరి వేమన్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన నియామకంపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.



# తుమ్మ గూడెంలో అధికారుల పర్యవేక్షణలో సర్ ఓటరు నమోదు ప్రక్రియ

**మోతె జూలై 11( ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని తుమ్మ గూడెం గ్రామం లో ఎస్ఆర్ఐ (ప్రత్యేక సమగ్ర సవరణ) ఓటరు నమోదు ప్రక్రియను మోతె మండల తహసీల్దార్ వెంకన్న శనివారం పర్యవేక్షించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా అర్హులైన ఓటర్ల నమోదు వివరాలను స్థానిక బిఎల్ ఓ అయిన గోవిందమ్మ ను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అవసరమైన సూచనలు తెలియజేస్తూ. ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు . అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఓటరు వివరాలను నమోదు చేసుకోవాలని తాసిల్దార్ వెంకన్న అన్నారు. వారితో పాటు ఉన్న ఆర్ఐ రమేష్, బి యల్ ఓ గోవిందమ్మ మాట్లాడుతూ.. ఓటర్లు వీలైనంత త్వరగా తమ వివరాలను సర్ ఓటర్ జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు.



# బిఎస్పి మర్రిగూడ మండల అధ్యక్షుడిగా నాగిళ్ల మారయ్య

△ జిల్లా సమీక్షా సమావేశంలో నియామక పత్రం అందజేసిన పార్టీ నేతలు

**మర్రిగూడ, జులై 11(ప్రజాజ్యోతి):** నల్గొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్ఫూర్తి భవన్‌లో బహుజన సమాజ్ పార్టీ జిల్లా సమీక్షా సమావేశం ఘనంగా నిర్వహించారు. బిఎస్పి జిల్లా అధ్యక్షులు పూసపల్లి రవిశంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడపర్తి ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శులు రాథోడ్ రవీందర్ నాయక్, లింగంపల్లి యాదగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రిగూడెం మండలానికి సంబంధించి పార్టీ బలోపేతంపై ప్రత్యేకంగా చర్చించారు. అనంతరం, బిఎస్పి మర్రిగూడెం మండల నూతన అధ్యక్షుడిగా నాగిళ్ల మారయ్యను నియమిస్తున్నట్లు పార్టీ అధిష్టానం ప్రకటించింది. మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఐతరాజు అభయంధర్, జిల్లా కార్యదర్శి బొట్ట శివ కలిసి మారయ్యకు నియామక పత్రాన్ని అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతా: నాగిళ్ల మారయ్య**

మర్రిగూడ మండల నూతన అధ్యక్షుడు నాగిళ్ల




మారయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బహుజన సమాజ నిర్మాణం కోసం అంకితభావంతో పనిచేస్తానని, మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతుగా నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి బిఎస్పి నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అరుణోదయ నాగన్న

# ఆశయాలను కొనసాగిద్దాం

△ సంతాప సభలో నేతల పిలుపు

**భూదాన్ పోచంపల్లి, జూలై 11 (ప్రజాజ్యోతి):** పట్టణ సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ అరుణోదయ నాగన్నకు సంతాప సభ నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పట్టణ కార్యదర్శి పగడాల శివ మాట్లాడుతూ, అరుణోదయ నాగన్న ఆశయాలను ప్రతి కార్యకర్త కొనసాగించాలని పిలుపునిచ్చారు. నాగన్న తన జీవితాన్ని విప్లవ, సాంస్కృతిక ఉద్యమాలకు అంకితం చేశారని, రైతులు, కూలీలు, కార్మికులు, పీడిత ప్రజల సమస్యలపై ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచి పోరాటాల వైపు నడిపించారని కొనియాడారు. కవి, గాయకుడు, రచయిత, కళాకారుడిగా విశిష్ట సేవలందించిన ఆయన సమసమాజ స్థాపనే లక్ష్యంగా చివరి శ్వాస వరకు ప్రజా ఉ ద్యమాల్లో పాల్గొన్న ఆదర్శ కమ్యూనిస్టు అని పేర్కొన్నారు. అరుణోదయ నాగన్న చూపిన బాటలో నడుస్తూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు పోతగల నరసింహ, పి. బాలయ్య, రచ్చ వెంకటేష్, పి. వసంత తదితరులు పాల్గొన్నారు.




# నాంపల్లిలో మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**నాంపల్లి, జులై,11(ప్రజా జ్యోతి):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా నాంపల్లి మండల బిజెపి అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచడం జరిగింది. మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పోగుల వెంకట్ రెడ్డి, మల్లపురాజుపల్లి సర్పంచ్ మంటిపల్లి మణిమాల శ్రీశైలం, గిరిబాబు, బీజేవైఎం మండల అధ్యక్షులు



నాంపల్లి సతీష్, కాంతరెడ్డి, బొంత వెంకటయ్య, సాంబశివ, శివ గౌడ్, నరేష్, శివ,లక్ష్మయ్య, సీతారాం, ధరమ్ సింగ్, నర్సింహా,దానంజన్ రెడ్డి బాలరాములు, పరమేష్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి కార్యదర్శిగా పొదిల కృష్ణ నియామకం

**హాలియా, జూలై11 ( ప్రజా జ్యోతి)** హాలియా మున్సిపాలిటీ కి చెందిన సినియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల కృష్ణ ను జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నల్లగొండ జిల్లా పున్నా కైలాష్ నేత శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. నూతన జిల్లా కార్యదర్శిగా నియామకమైన పొదిల కృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందెలా అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. పొదిల కృష్ణ నియామకం పట్ల



అనుముల మండల,హాలియా పట్టణ నాయకులు కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# 600 రోజున మంద మరయ్య జ్ఞాపకార్థంగా అన్నదానం

**నార్కట్‌పల్లి, జూలై 11 ( ప్రజా జ్యోతి ):** మండల కేంద్రానికి మంద మరయ్య జ్ఞాపకార్థంగా ప్రేమతో వారి కుటుంబ సభ్యులు భార్య మంద ప్రమీల, కూతుర్లు



అల్లుండ్లు రాజేశ్వరి– భవాని, మహేశ్వరీ మనోహర్, కొడుకు కోడలు మంద గిరి – అక్షయ కలిసి బిక్షాటన చేసే వారికీ,నిరుపేదలకు, బాటసారులకు, నిస్సహాయులకు 100మందికి మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా 600 రోజున అన్నదానం చేయడం జరిగింది. మంద గిరి మాట్లాడుతూ.... మా నాన్న ఆకస్మికంగా మా నుండి దూరమైనా, జ్ఞాపకాలు చెరిగిపోలేదు, మేం ఆర్థికంగా లేకపోయినా ఇతరులకు సహాయం చేసే స్నేహ గుణం నేర్పాడు, ఆ స్ఫూర్తి తోనే ఈ రోజు 100 మంది నిరుపేదల ఆకలి తీర్చటం జరిగింది. ఎప్పటికి ఇలాగే జరుపుతాం అని తెలియజేసారు, ఈ రోజు 100మంది ఆకలిలో రూపంలో ఇలా మా నాన్న కనిపించరు, తెలియజేయుటకు సంతోషిస్తున్నాం అని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. నిత్య అన్నదానం 600 రోజులకి చేరుకోవడం గర్వంగా ఉంది అని దైద నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమం లో విక్రమాచారి, గుంటూరి ఈశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత

◇ కన్సాన్‌పల్లిలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం ◇ సంక్షేమ పాలనకు నిదర్శనమన్న నాయకులు



అందోల్, (ప్రజాజ్యోతి): పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కన్సాన్‌పల్లి గ్రామ సర్పంచ్ సునీత మైపాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకట్ రెడ్డి అన్నారు. అందోల్ మండలం కన్సాన్‌పల్లి గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశ మహోత్సవంలో వారు పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాలు గ్రామాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం గృహ నిర్మాణ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తోందని, పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. నివాసం లేని కుటుంబాలకు సొంతింటిని అందించడంలో ఇందిరమ్మ గృహాల పథకం కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చిన నాయకులు, గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం కూడా అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొని నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యుత్ స్తంభాలపై పెరిగిన తీగలు.. తరచూ పవర్‌కట్‌లకు కారణమా?

◇ జంగిల్ కటింగ్ లేక విద్యుత్ సరఫరాకు అంతరాయం ◇ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం



అందోల్, (ప్రజాజ్యోతి): వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ విద్యుత్ శాఖ నిర్వహణ పనుల్లో నిర్లక్ష్యం కొనసాగుతుండటంతో చౌటకూర్ మండలంలోని సుల్తాన్‌పూర్, సరఫ్‌పల్లి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా తరచూ అంతరాయం కలుగుతోంది. జాతీయ రహదారి–161కు సమాంతరంగా వెళ్లే 11 కేవీ విద్యుత్ లైన్ వెంట ఉన్న స్తంభాలకు అడవి తీగలు, పొదలు పూర్తిగా అల్లుకుపోయినా వాటిని తొలగించడంలో విద్యుత్ శాఖ విఫలమైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ స్తంభాలపై తీగలు, చుట్టుపక్కల ఏపుగా పెరిగిన ముళ్లపొదలు నేరుగా విద్యుత్ లైన్లను తాకుతుండటంతో స్వల్ప గాలి, వర్షానికే ఫీడర్లు ట్రిప్ అవుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. దీంతో రోజూ పలుమార్లు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో తాగునీటి మోటార్లు పనిచేయడం లేదు. రైతులు బోర్‌వెల్ మోటార్ల ద్వారా సాగునీరు అందించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థుల చదువులు, చిన్న వ్యాపారాలు, గృహ అవసరాలు కూడా తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. స్థానికులు పలుమార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ జంగిల్ కటింగ్, స్తంభాల నిర్వహణ పనులు చేపట్టడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రమాదకరంగా మారిన విద్యుత్ లైన్లను వెంటనే పరిశీలించి చెట్లు, అడవి తీగలు తొలగించి నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి నిర్వహణ పనులు చేపట్టకపోతే వర్షాకాలంలో పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్ఐఆర్ ఫార్మ్స్ నింపి వెంటనే బిఎల్ఓలకు అందజేయాలి

◇ జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్



జహీరాబాద్, జులై 11(ప్రజా జ్యోతి న్యూస్ ) ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ా×=) ప్రక్రియను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ పిలుపునిచ్చారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ఫార్మ్స్ అందుకున్న ప్రతి ఓటరు ఎలాంటి ఆలస్యం చేయకుండా వాటిని పూర్తిగా, సరైన వివరాలతో నింపి తమ పరిధిలోని బూత్ లెవెల్ అధికారి ( బిఎల్ఓ)కి అందజేయాలని కోరారు. ఇప్పటివరకు ఎస్ఐఆర్ ఫార్మ్స్ అందని వారు కూడా వెంటనే సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించి ఫార్మ్స్ తీసుకొని, అవసరమైన పత్రాలను జతచేసి నిర్ణీత గడువులోపు సమర్పించాలని సూచించారు. ప్రజలు చివరి తేదీ వరకు వేచి చూడకుండా వీలైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేస్తే ఇబ్బందులు తలెత్త కుండా ఉంటాయని అన్నారు. ఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్న యూనుస్, అది ప్రజల భవిష్యత్తును నిర్ణయించే శక్తివంతమైన ఆయుధమని అన్నారు. ఓటు హక్కును కోల్పోకుండా ఉండాలంటే ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా ఎస్ఐఆర్, ప్రక్రియలో పాల్గొని ఫార్మ్స్ నింపి బిఎల్ఓ లకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు మరియు ఇతర వివరాలు సక్రమంగా నమోదు కావడానికి ప్రతి ఒక్కరూ బిఎల్ఓ అధికారులకు సహకరించాలని, ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రజాప్రతి నిధులు, అధికారులు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటరి భాగస్వామ్యం అత్యంత ముఖ్య మని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరేష్ గౌడ్, మాజీ పట్టణ అధ్యక్షుడు కండం నర్సింలు, మున్సిపల్ కౌన్సిలర్లు జహంగీర్, మహేష్, వకీల్ చౌహాన్, నిజాముద్దీన్, అక్రమ్, ఎస్ఐఆర్ కోఆర్డినేటర్ గౌస్ కాంగ్రెస్ యూత్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి ఉన్నారు.

హుగ్గెల్లి గ్రామంలో ఎస్ఐఆర్ పై

# అవగాహన, హెల్ప్ డెస్క్ ఏర్పాటు

◇ పాల్గొన్న జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లోళ్ళ నర్సింహారెడ్డి
◇ హుగ్గెల్లి గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి





జహీరాబాద్, జూలై 11( ప్రజా జ్యోతి న్యూస్) జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలో గ్రామ సర్పంచి పట్లోళ్ళ విమల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ ఫారాలను పూరించే విధానంపై శనివారం ప్రజలకు ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సంబంధిత దరఖాస్తులను ఎటువంటి తప్పులు లేకుండా ఎలా పూర్తి చేయాలనే దానిపై ఈ సందర్భంగా గ్రామస్థులకు స్పష్టమైన సూచనలు మరియు సలహాలు అందించారు. ప్రజల సౌకర్యార్థం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు. ఈ డెస్క్ ద్వారా గ్రామస్థులు తమ ఫారాలను సులభంగా పూర్తి చేయడానికి అవసరమైన సహాయాన్ని నేరుగా పొందే వీలు కల్పించారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లోళ్ళ నర్సింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫారాల పూరింపులో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్త లను సవివరంగా వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా, దరఖాస్తులను సరైన పద్ధతిలో నింపాలని వారు సూచించారు. గ్రామస్థులు సందేహాలను నివృత్తి చేసి, ఫారాలు పూర్తి చేయడంలో వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సర్పంచ్ విమల శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ వైస్ యం.పి.పి రాములు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింహులు, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కుమ్మరి రాజు, ఇమామ్ పటేల్,స్థానిక నాయకులు మునిందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బాల్ రాజు, నరేష్, రాజశేఖర్, సిద్దారెడ్డి, మాణయ్య, పాండు,ముస్తఫా, ఇంద్రా రెడ్డి, అశోక్, రాజు మరియు పంచాయతీ కార్యదర్శి, ఆర్ఐ, బిఎల్వోలు, బిఎల్ఏలు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎస్ఐఆర్ ఓటర్ వెరిఫికేషన్‌కు ప్రజలు సహకరించాలి

◇ మున్సిపల్ కమిషనర్ ప్రశాంతి





నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 11: భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమానికి పట్టణ ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని నారాయణఖేడ్ మున్సిపల్ కమిషనర్ వి. ప్రశాంతి కోరారు. శనివారం ఆమె ఒక ప్రకటనలో పేర్కొంటూ.. ఈ నెల 12 అనగా ఆదివారం నాడు కూడా (ఎస్ఐఆర్) ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం కొనసాగనున్న నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులందరూ విధులకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే బూత్ లెవల్ అధికారులు లేదా మున్సిపాలిటీ సిబ్బంది ద్వారా పంపిణీ చేసిన వెరిఫికేషన్ ఫారాలను పూర్తిగా నింపి, అవసరమైన ధ్రువపత్రాలతో సంబంధిత బిఎల్ఓలకు తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. ఇప్పటివరకు ఫారాలు సమర్పించని ఓటర్లు వెంటనే వాటిని పూర్తి చేసి అందజేయాలని కోరారు. ఇంకా వెరిఫికేషన్ పూర్తి చేయని వారు నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన పత్రాలతో ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ఓటరు జాబితాలో పేరు తొలగించబడే అవకాశం ఉన్నందున ప్రతి ఓటరు తమ ఓటు హక్కును పరిరక్షించుకునేందుకు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ఎస్ఐఆర్ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పోచమ్మ తల్లి విగ్రహ

# ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

జిన్నారం (ప్రజాజ్యోతి) జూలై 11: జిన్నారం మున్సిపల్ పరిధిలోని ఇమామ్‌నగర్ లో శనివారం వైభవంగా నిర్వహించిన పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ దేవతల ఆలయాలు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు కేంద్రబిందువులని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 13న నారాయణఖేడ్‌కు హరీష్ రావు రాక

◇ ఎస్ఐఆర్ ప్రక్రియపై సమావేశంలో పాల్గొననున్న మాజీ మంత్రి



నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 11: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై నిర్వహించనున్న సమావేశానికి మాజీ మంత్రి హరీష్ రావు ఈ నెల 13న నారాయణఖేడ్‌కు రానున్నట్లు మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి తెలిపారు. శనివారం నారాయణఖేడ్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఈ నెల 13వ తేదీ ఉదయం 10 గంటలకు పట్టణంలోని కింగ్స్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరై ఎస్ఐఆర్ ప్రక్రియ, ఓటరు జాబితా సవరణకు సంబంధించిన అంశాలపై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారని చెప్పారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి ఇన్‌చార్జీలు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ నజీబ్, మాజీ ఎంపీటీసీ ముజమ్మిల్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బి. నగేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్హేర్‌లో ప్రాణాలు కాపాడిన

# పోలీసులకు ఎస్పీ ప్రశంసలు




కల్హేర్:11.జూలై. ప్రజా జ్యోతి. డయల్-100కు వచ్చిన అత్యవసర కాల్‌కు వెంటనే స్పందించి, సమయస్ఫూర్తితో వ్యవహరించి ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడిన కల్హేర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, కానిస్టేబుల్ తుకారాంలను జిల్లా ఎస్పీ పంకజ్ పరితోష్ అభినందించారు.ఉవిధి నిర్వహణలో అప్రమత్తత, సేవాభావం ప్రదర్శించినందుకు గానూ వారిద్దరికీ ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేసి సత్కరించారు. ఇలాంటి సేవా దృక్పథంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంగ్ట సీఐ వెంకట్ రెడ్డి, కల్హేర్ ఎస్సై రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మేమెంతో.. మా వాటా అంతా..

◇ మిస్డ్ కాల్ కార్యక్రమం




జహీరాబాద్, జూలై 11( ప్రజా జ్యోతి న్యూస్ )పట్టణంలో మహిళా కాంగ్రెస్ అధ్వర్యంలో పట్టణ అధ్యక్షురాలు వహీదా బేగం అధ్యక్షతన ఏర్పాటు చేసిన కారిక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురా లు అస్మా మాట్లాడుతూ.. ప్రధాని ఇక ఎంత మాత్రం ఆలస్యం చేయకుండ వెంటనే మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయండి. జనభా పెరుగుదలలో మహిళలు అనేక శాతం ఎక్కువ ఉన్నప్పటికి రాజ్యంగా పరశీగా రావలసిన వాట మాకు రాకపోవటం మమ్మల్ని నిర్లక్ష్యం చేయడమే. తక్షణమే నారి శక్తి వందన్ అధినియం అమలు చేయండి అన్నారు. జూలై 20 నుంచి ప్రారంభం కాబోతున్న పార్లమెంట్ సభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని మహిళా కాంగ్రెస్ అధ్వర్యంలో ఏర్పాటు చేయబడ్డ మిస్డ్ కాల్ కార్యక్రమం ద్వారా బిల్లు ఆమోదం కై తమ మద్దతు తెలుపుతూ మహిళలందరూ పాల్గోనడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వరూప రాణి, గంగామణి,ఆఫ్రోజ్ బేగం, సలేహా బేగం, మైమూనా, అంజలి, మేఘ మాల, అలియా బేగం, సురేఖా, అనిత, స్వప్న, శివమ్మ, వివిధ వార్డులకు సంబందించిన మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌కు గైర్హాజరు..

# కల్హేర్ ఎంపీఓ కృష్ణకుమార్ సస్పెన్షన్

కల్హేర్, జూలై 11 (ప్రజా జ్యోతి) విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన ముగ్గురు మండల పంచాయతీ అధికారులను (ఎంపీఓలు) సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లా కలెక్టర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ హాజరుకాకపోవడం, అలాగే తన కార్యాలయంలో అందుబాటులో లేకపోవడం వంటి కారణాలతో కల్హేర్ మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) కృష్ణకుమార్‌పై సస్పెన్షన్ చర్యలు తీసుకున్నారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించబోమని కలెక్టర్ స్పష్టం చేసినట్లు అధికారులు తెలిపారు.

# సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూహెచ్‌కు ప్రభుత్వ పెద్దపీట

– మౌలిక వసతుల విస్తరణతో రాష్ట్రంలో ప్రముఖ సాంకేతిక విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు












అందోల్, (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఉన్నత విద్యా సంస్థలను బలోపేతం చేసే దిశగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఒకవైపు అత్యాధునిక ప్రయోగశాలలు, విద్యార్థుల కోసం కొత్త బస్సులు, మరోవైపు క్లాక్ టవర్ నిర్మాణం, అందోల్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలకు రూ.57 కోట్ల నిధులు మంజూరు చేయడం ద్వారా జేఎన్‌టీయూహెచ్ సుల్తాన్‌పూర్–-అందోల్ క్యాంపస్‌ల అభివృద్ధికి వేగం పెరిగింది.రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శనివారం సుల్తాన్‌పూర్ క్యాంపస్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం ద్వారా ప్రభుత్వ విద్యా రంగానికి ఇస్తున్న ప్రాధాన్యత మరోసారి స్పష్టమైంది. విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించాలంటే ప్రపంచ స్థాయి మౌలిక వసతులు అవసరమని మంత్రి పేర్కొన్నారు.క్యాంపస్‌లో ప్రారంభించిన వీఎల్ఎస్ఐ సిస్టమ్ డిజైన్ అండ్ సిమ్యులేషన్, స్మార్ట్ కంప్యూటింగ్, కంప్యూటర్ అప్లికేషన్స్ ఇన్ ఫార్మసీ ప్రయోగశాలలు విద్యార్థుల పరిశోధన, ప్రాక్టికల్ నైపుణ్యాలను పెంపొందించనున్నాయి. భవిష్యత్ ఉద్యోగ విపణిలో కీలకంగా మారిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సైన్స్ వంటి రంగాల్లో శిక్షణ పొందే అవకాశాన్ని ఈ ల్యాబ్‌లు కల్పించనున్నాయి.విద్యార్థుల రవాణా సమస్యను దృష్టిలో ఉంచుకుని తోషిబా సంస్థ సీఎస్ఆర్ నిధులతో అందించిన రెండు బస్సులను ప్రారంభించడం విశేషం. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారనుంది. అయితే ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా ఆకర్షించిన అంశం క్యాంపస్ భవిష్యత్ అభివృద్ధి ప్రణాళిక. ప్రతిపాదిత క్లాక్ టవర్ నిర్మాణాన్ని మంత్రి స్వయంగా పరిశీలించి, వెంటనే రూపకల్పన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అందోల్‌లోని జేఎన్‌టీయూహెచ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల శాశ్వత భవనాల నిర్మాణానికి రూ.57 కోట్ల నిధులు మంజూరైనట్లు ప్రకటించి పనులు వేగవంతం చేయాలని సూచించారు.విద్యా రంగ నిపుణుల అభిప్రాయం ప్రకారం, సుల్తాన్‌పూర్ క్యాంపస్‌లో వరుసగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు జేఎన్‌టీయూహెచ్‌ను రాష్ట్రంలోని ప్రముఖ ప్రభుత్వ సాంకేతిక విద్యా కేంద్రాల్లో ఒకటిగా నిలబెట్టే అవకాశముంది. ఆధునిక మౌలిక వసతులు, పరిశ్రమలకు అనుగుణమైన శిక్షణ, ప్రభుత్వ పెట్టుబడులు కలిసి విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు ఉపాధి అవకాశాలను కూడా విస్తరించనున్నాయి.

## ఆదరణ కరువై వేలవేల బోతున్న పల్లె ప్రకృతి వనాలు




**ములుగు,జూలై 11(ప్రజా జ్యోతి)** మండలంలోని ఆయా గ్రామాలలో గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలు పూలతో,పచ్చదనంతో ఎంతో ముచ్చట కొలిపేవి, ఇప్పుడు పూల మొక్కలు,పచ్చని చెట్లు నీరు లేక ఎండిపోయి చెత్త చెదారంతో నిండిపోయాయి. పంచాయతీ సెక్రటరీలు పల్లె ప్రకృతి వనము వైపే చూడకపోవడంతో ఆదరణ కరువై నేడు వెలవెలబోతున్నాయి.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలు నిధుల కొరతో,అధికారుల నిర్లక్ష్యం వల్లనో తెలియదు కానీ నూతనంగా ఎన్నికైన సర్పంచులు,పంచాయతీ సెక్రటరీలు కనీసం దాని వైపే చూడడం మర్చిపోయారు.ఇకనైనా పల్లె ప్రకృతి వనాలపై దృష్టి పెట్టి పచ్చదనంతో రకరకాల పూలతో అహల్లాదపరిచే విధంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# సహాయం మర్చిపోలేదు

- యువ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఉదారత
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు భావోద్వేగం



**సిద్ధిపేట, జులై 11, (ప్రజాజ్యోతి):** ఉపకారం పొందిన వ్యక్తిని జీవితాంతం గుర్తుంచుకోవడం అరుదుగా మారుతున్న ఈ రోజుల్లో సిద్దిపేటకు చెందిన యువ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రోహిత్ తన కృతజ్ఞతను చేతల్లో చూపించాడు. ఇంజనీరింగ్ సీటు కోసం గతంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన సహాయాన్ని మరువకుండా, ఉద్యోగంలో చేరిన తర్వాత తన తొలి ఆరు నెలల వేతనానికి సమానమైన ఆరు లక్షలను హరీష్ రావు చేపడుతున్న సేవా కార్యక్రమాలకు విరాళంగా అందించి అందరి ప్రశంసలు అందుకున్నాడు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, సహాయం పొందిన తర్వాత దాన్ని గుర్తుంచుకుని సమాజానికి తిరిగి ఇవ్వాలనే ఆలోచనతో ముందుకొచ్చిన రోహిత్ నేటి యువతకు ఆదర్శం. ఇలాంటి యువతే సమాజానికి నిజమైన బలమని కొనియాడారు. అనంతరం రోహిత్‌ను ఘనంగా సన్మానించి అభినందించారు.

## చేర్యాలలో జనగామ ఎమ్మెల్యే పల్లా జన్మదిన వేడుకలు

- సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాల ఏర్పాటు




**చేర్యాల,జూలై11(ప్రజాజ్యోతి):** జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు చేర్యాలలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి కుటుంబ సభ్యులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు.అనంతరం అంగడి బజారులో రక్తదాన శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక యువకులు రక్తదానం చేసి స్ఫూర్తి నిచ్చారు. యువతను ప్రోత్సహించేందుకు క్రికెట్ టోర్నమెంట్ కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే నీలిమ హాస్పిటల్ ద్వారా ఉచిత వైద్యం, విద్యాసంస్థల్లో



రాయితీలు,పేద విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తూ ప్రజలకు సేవ చేస్తున్నారని కొనియాడారు. పల్లా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు,నాయకులు, శివగారి అంజయ్య, కర్ణాకర్, మల్లేశం, పెడుతల ఏల్లారెడ్డి,తిరుపతి గౌడ్, చంద్రం, శ్రీరాములు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు భరోసా

- గృహ ప్రవేశాల్లో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**కొండపాక జులై 11 (ప్రజా జ్యోతి):-** సిద్దిపేట జిల్లా కొండపాక మండలం వెలికట్ట గ్రామంలో తొలి విడత ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పాల్గొని నూతన గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సొంత ఇంటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు పేద కుటుంబాలకు గుండె ధైర్యాన్ని కల్పిస్తున్నాయని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా తొలి విడతలో సుమారు 3,500 మంది అర్హులకు ఎలాంటి అవినీతి లేకుండా ఇళ్లు మంజూరు చేసి గృహ ప్రవేశాలు నిర్వహించామని తెలిపారు. రెండో విడతలో మరిన్ని అర్హులకు ఇళ్లు అందజేసి, గుడిసెల్లో నివసించే నిరుపేదలు లేని ఆదర్శ నియోజకవర్గంగా గజ్వేల్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో లబ్ధిదారురాలు అమ్ముల వరలక్ష్మి కుటుంబానికి బట్టలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కనక రాములు, విరుపాక శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ మానస సురేందర్రావు, బట్ట పరుశరాములు, లింగారావు, పెరుగు తిరుపతి, సిద్ధులు, గంగుల మల్లేశం తదితరులు పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 13న జాతీయ డివార్మింగ్ డే నిర్వహణ

- 1 నుంచి 19 ఏళ్ల పిల్లలకు ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ

**మిరుదొడ్డి, జూలై 11, (ప్రజా జ్యోతి):** మిరుదొడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) పరిధిలో ఈ నెల 13న నిర్వహించే జాతీయ డివార్మింగ్ డే కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ దివ్యశ్రీ తెలిపారు. శనివారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లల్లో నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేసి మింగించనున్నట్లు ఆమె వెల్లడించారు. పీహెచ్‌సీ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో అర్హులైన పిల్లలందరికీ ఈ మాత్రలు అందజేయనున్నట్లు తెలిపారు. మండలంలో 1 నుంచి 19 ఏళ్ల మధ్య వయస్సు గల 5,113 మంది పిల్లలను గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ పిల్లలందరికీ ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 13న అనివార్య కారణాలతో మాత్రలు తీసుకోలేని పిల్లలకు ఈ నెల 20న నిర్వహించే మాప్-అప్ డే సందర్భంగా మాత్రలు వేయనున్నట్లు వివరించారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా చేపడుతున్న నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు, ప్రజలు సహకరించాలని కోరారు.

# స్టీల్ పరిశ్రమ ఎత్తివేయకపోతే దీక్షకు సిద్ధం..

- రంగయ్య పల్లి గ్రామ ప్రజల కోసం టిఆర్ఎస్ ముందు ఉంటది
- స్టీల్ పరిశ్రమ ఎత్తేయకపోతే దీక్షకు సిద్ధం
- మాజీ ఎఫ్‌టిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి




**మనోహరాబాద్, జూలై 11( ప్రజా జ్యోతి)** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో 2006 లో ప్రారంభమైన ఎమ్మెస్ అగర్వాల్ పరిశ్రమ 2005లో మరో ప్లాంటేషన్ విస్తరణ కోసం అప్పటి కలెక్టర్ తో ప్రజాభిప్రాయాన సేకరణ చేస్తే ఈ స్టీల్ పరిశ్రమ గ్రామానికి ముప్పు ఉందని చెట్ల గౌరారం రంగయ్య పల్లి గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ ముందు మొరపెట్టుకున్న పట్టించుకోకుండా అనుమతులు ఇచ్చారు. 2026 లో మరో ప్లాంటేషన్ విస్తీర్ణం కోసం పోయిన ఆదివారం పోలీస్ ప బందోబస్తు మధ్య ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడంతో ప్రజాభిప్రాయ సేకరణకు గ్రామస్తులు పోలీసుల భయభ్రాంతులకు గురై రాలేకపోయారని మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. ఇది తెలుసుకొని ప్రజా సమస్యలు స్టీల్ పరిశ్రమ పరిస్థితి స్థితిగతులు చెప్పాలని ప్రజాభిప్రాయ సేకరణకు వస్తుంటే స్థానిక పోలీసులతో పాటు పోలీసుల కింద పడేసి అరెస్టు చేశారని దీంతో శివంపేట్ పోలీస్ స్టేషన్ తరలించి అక్కడి నుంచి శంకరంపేట పోలీస్ స్టేషన్ తరలించారని వంటేరు ప్రతాపరెడ్డి మీడియాతో తన గోడు తెలుపుకున్నారు. ఇదంతా చూస్తుంటే స్టీల్ పరిశ్రమ వైపు గ్రామస్తులు ఎవరు చూసినా కేసులు పెడతారేమన్న భయంతో రంగయ్యపల్లి చెట్ల గౌరవరం గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. దండుపల్లె నుంచి మొదలుకుంటే ప్రజాభిప్రాయ సేకరణకు పోలీసులదే హవాక్ కనిపించిందని గ్రామాలకి రావాలంటే ఆధార్ కార్డు లేదా ఇతర ఏ కార్డు అయినా చూపిస్తానే తన సొంత గ్రామాలకు పోలీసులు పంపియాల్సిన బాధ్యత ఎందుకు వచ్చిందని వంటేరు ప్రతాపరెడ్డి ప్రశ్నించారు. ఇదంతా చూస్తుంటే స్టీల్ పరిశ్రమ యజమానియానికి పోలీసులు తల్లంగి పనిచేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. తదుపరి రోజు జిల్లా కలెక్టర్కు బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి తో పాటు వంటేరు ప్రతాప్ రెడ్డి వినతి పత్రం ఇవ్వగా సానుకూలంగా స్పందిస్తూ మరొక్కసారి ప్రజాభిప్రాయ సేకరణ చేయిస్తామని తెలిపినట్లు వంటేరు ప్రతాప్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికైనా ఎమ్మెస్ స్టీల్ ఫౌండేషన్ పరిశ్రమ మూసివేత జరిగే వరకు పోరాటం ఆగదని ఆయన హెచ్చరించారు.





# భూముల రీ-సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలి

– మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




**సిద్ధిపేట, జులై 11, (ప్రజాజ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై శనివారం ఖమ్మం సమీకృత కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ పాల్గొనగా, సిద్దిపేట జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, డీఆర్వో నాగరాజమ్మ, సర్వే అండ్ ల్యాండ్ ఏడి సుదర్శన్ పాల్గొన్నారు.మంత్రి మాట్లాడుతూ, ధరణి స్థానంలో తీసుకొచ్చిన భూ భారతి చట్టం ద్వారా రైతుల భూములకు సంపూర్ణ భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల మేరకు వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.భూ భారతి సమర్థవంతమైన అమలుకు భూ రీ-సర్వే తప్పనిసరి అని పేర్కొన్న మంత్రి, రాష్ట్రంలో శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి జిల్లాలో తొలి విడతగా 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపడుతున్నామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు.రీ-సర్వే కోసం అత్యాధునిక పరికరాలు కొనుగోలు చేసి, అవసరమైన సిబ్బంది, మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్లను ఆదేశించారు. సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి 60 రూపాయల చొప్పున పారితోషికం చెల్లిస్తామని, విధులకు హాజరుకాని సర్వేయర్ల లైసెన్సులు రద్దు చేయాలని తెలిపారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినా మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, సాదాబైనామా దరఖాస్తులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల తొలి విడత నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్నడబుల్బీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు. నిధులు విడుదలైనా పనులు ప్రారంభించని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. రెండో విడత లబ్ధిదారుల ఎంపికలో గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హులను కూడా చేర్చాలని ఆదేశించారు.ఈ సందర్భంగా తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 41 వేల గుడిసెలను గుర్తించామని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు.సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులకు స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారా యూనిఫాంలు కుట్టిస్తున్నామని తెలిపారు. ఈ నెల 15లోపు బాలికలకు, 30లోపు బాలురకు యూనిఫాంలు అందజేయాలని, ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 26 వేల మంది స్వయం సహాయక సంఘాల టైలర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతున్నట్లు తెలిపారు.

## బీజేపీ జిల్లా కార్యదర్శిగా వాసరి యాదమల్లు

**నంగునూరు, జూలై 11(ప్రజా జ్యోతి):-** భారతీయ జనతా పార్టీ సిద్ధిపేట జిల్లా కార్యదర్శిగా సీనియర్ బీజేపీ నాయకుడు, నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన వాసరి యాదమల్లు నియమితులయ్యారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు, బీజేపీ రాష్ట్ర ఇంచార్జి అభయ్ పాటిల్, బీజేపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చంద్రశేఖర్, మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన రావులు ఇటీవల బీజేపీ జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్, జిల్లాలోని ఇతర ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో సిద్ధిపేట జిల్లాలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. బీజేపీ బలోపేతానికి పలు సూచనలు చేశారు. వారి సూచనలు, బీజేపీ జిల్లా నాయకుల అభిప్రాయాల మేరకు బీజేపీ పూర్తి స్థాయి జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ కార్యవర్గంలో నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు వాసరి యాదమల్లు జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. మగ్దుంపూర్ గ్రామానికి చెందిన వాసరి యాదమల్లు బీజేపీ అధికారంలో లేనప్పుడు కార్యకర్తగా పార్టీ బలోపేతానికి కృషి చేశారు. నంగునూరు బీజేపీ నంగునూరు మండల శాఖ అధ్యక్షునిగా పార్టీ ఉనికిని కాపాడారు. బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా సేవలు అందించారు. తమ పార్టీలో చేరితే మంచి అవకాశాలు కల్పిస్తామని వివిధ పార్టీల నేతలు ఆహ్వానించినా తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి బీజేపీని వదిలి పెట్టలేదు. వాసర యాదమల్లు నిబద్ధతను గుర్తించిన అధిష్టానం బీజేపీ జిల్లా కార్యదర్శి పదవికి ఎంపిక చేసింది.

**బీజేపీ బలోపేతానికి కృషి**



**– వాసరి యాదమల్లు, బీజేపీ జిల్లా కార్యదర్శి**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి జిల్లాలో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని బీజేపీ సిద్ధిపేట జిల్లా కార్యదర్శిగా నియమితులైన వాసరి యాదమల్లు అన్నారు నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బీజేపీ పాలనతో దేశ భద్రత సురక్షితంగా ఉంటుందని చెప్పారు. తనను జిల్లా కార్యదర్శిగా నియమించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు, మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన రావు, జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్, రాష్ట్ర ఇంఛార్జి అభయ్ పాటిల్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చంద్రశేఖర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చొప్పదండి విద్యాసాగర్, ఇందుకు సహకరించిన జిల్లా, మండల బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బీజేపీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

### చేర్యాల గురుకుల
## పాఠశాల పేరెంట్స్ కమిటీ ఎన్నిక




**చేర్యాల జూలై 11 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకయల పాఠశాల, చేర్యాలలో గురువారం తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పేరెంట్స్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ చైర్మన్‌గా భూమిగారి రాజేందర్, వైస్ చైర్మన్‌గా బుట్టి బిక్షపతి, జనరల్ సెక్రటరీగా సింగపాక రజిత, జాయింట్ సెక్రటరీగా బి. సంపత్, ట్రెజరర్‌గా ఎస్. నరేష్ కుమార్, నరసింహారెడ్డి ఎన్నికయ్యారు.సభ్యులుగా మనీష్, శ్రీనివాస్, నర్సింలు, మొగిలి, సాత్విక్, మోహన్, మమత తదితరులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలోజు నరసింహ చారి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటాద్రి, రాజ్ కుమార్, రాజు, నర్సింలు, మురళి, సుధాకర్, హాజీం తదితరులు పాల్గొన్నారు.

### పల్లా జన్మదినం సందర్భంగా
## పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**చేర్యాల,జూలై11(ప్రజాజ్యోతి):** జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆకునూరు గ్రామ ఎంపీపీఎస్ పాఠశాలలోని విద్యార్థులకు బీఆర్ఎస్ నాయకుడు



జంగిటి బిక్షపతి బ్యాగులు, కంపాస్ బాక్సులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పల్లా పుట్టినరోజుకు కేకులు, బ్యానర్లు పెట్టవద్దని,ఆ ఖర్చును మంచి పనికి ఉపయోగించాలని సూచించారని తెలిపారు. పల్లా ఆదేశాల మేరకు సుమారు రూ.10 వేలతో పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న 30 మంది విద్యార్థులకు బ్యాగులు, కంపాస్ బాక్సులు అందజేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తోళ్ళ సత్యం,శ్రీనివాస్,వంశీ,నర్సింహులు, తంగలపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హుల ఓటు హక్కు పరిరక్షణకు బీఎల్‌ఏలు బాధ్యతగా పనిచేయాలి

**– ఓల్డ్ బోయిన్‌పల్లిలో బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో కూకట్‌పల్లి ఇన్‌చార్జ్ గజ్జెల నాగేశ్, మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్**



**బోయిన్ పల్లి, జూలై 11.(ప్రజా జ్యోతి) :** ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ నివాసంలో శనివారం బూత్ లెవల్ ఏజెంట్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గజ్జెల నాగేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమం అమలు, విధి విధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బీఎల్‌ఏలకు సమగ్రంగా అవగాహన కల్పించారు. ప్రతి బీఎల్‌ఏ తమకు కేటాయించిన బూత్ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎస్‌ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని గజ్జెల నాగేశ్ సూచించారు. మాజీ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని, పూర్తి చేసిన ఫారాలను సకాలంలో సేకరించి అధికారులకు అందజేయాలని బీఎల్‌ఏలకు సూచించారు. ఓటరు జాబితాలో అర్హులైన ఏ ఒక్కరి పేరు కూడా తొలగిపోకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రజలకు సరైన అవగాహన కల్పిస్తూ ఎస్‌ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కూకట్‌పల్లి నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇజాజ్, డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, సెక్రటరీ హరినాథ్, బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు) మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్ డంపింగ్ యార్డు బాధితులకు అండగా ఎంపీ ఈటెల రాజేందర్.. పోలీస్ స్టేషన్లలో పరామర్శ

**– డంపింగ్ యార్డు దుర్వాసన, కాలుష్యంతో ప్రజల ఆందోళన**
**– నిరసనకారుల అరెస్టుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీ**
**– ప్రభుత్వం బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్**




**బోయిన్ పల్లి, జూలై 11.(ప్రజా జ్యోతి) :** జవహర్‌నగర్ డంపింగ్ యార్డు నుంచి వెలువడుతున్న దుర్వాసన, దోమల విపరీత వ్యాప్తి, నీటి కాలుష్యం, పర్యావరణ కాలుష్యం కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ శనివారం ఉదయం పెద్ద ఎత్తున రోడ్డెక్కి ఆందోళన చేపట్టారు. ఆందోళన చేస్తున్న బాధితులను పోలీసులు అదుపులోకి తీసుకుని షామీర్‌పేట్, బొల్లారం, తుకారం గేట్, కీసర పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఆయా పోలీస్ స్టేషన్లకు వెళ్లి బాధితులను పరామర్శించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని, ప్రభుత్వం వెంటనే స్పందించి డంపింగ్ యార్డు వల్ల ఏర్పడుతున్న కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే విధంగా ప్రభుత్వం వ్యవహరించడం తగదని, బాధితుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఎంపీ ఈటెల రాజేందర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగుల తిరుపతి మాణిక్ రెడ్డి, పిట్ల నగేష్, రమేష్, హర్జీత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్) చెక్కులు



**అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్ జూలై 11(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకా రంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్ ) ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంర్ఫ్ మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు. సనది సోనీ - రూ .60,000/- పెంతోట వెంకటేశ్వర్లు - రూ 37,500/-లిబొండాడ రాజు - రూ60,000/- మరోజు పద్మ - రూ 41,000/- జులా ప్రవంతి- రూ 60,000/- ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ........ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, డీసీసీ ఉపాధ్యక్షులు బుయ్యని శివ కుమార్, డీసీసీ సెక్రటరీ కమిటీ సభ్యులు ఎండి లాయక్, గణేష్, 285 డివిజన్ అధ్యక్షులు గడ్డం స్వాతిక రాజేందర్ రెడ్డి, 277 డివిజన్ అధ్యక్షులు సంజీవ రెడ్డి, 296 డివిజన్ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఫెయిల్

**– హోం మంత్రిగా రేవంత్ అట్టర్ ఫ్లాప్**
**– మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**




**వికారాబాద్ ప్రతినిధి, జూలై 11(ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఫెయిల్ అయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన అట్టర్ ఫ్లాప్ అని టిఆర్ఎస్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో చోటుచేసుకున్న దారుణ ఘటన రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేకెత్తించింది. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ ఆనంద్, రాష్ట్రంలో చట్టవ్యవస్థ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తెలంగాణలో హత్యలు, మానభంగాలు, పట్టపగలు దొంగతనాలు రోజువారీ సంఘటనలుగా మారిపోయాయని ఆయన విమర్శించారు. పోలీసులను కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం వల్లే లా అండ్ ఆర్డర్ పరిస్థితి దిగజారిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతుల ఆదాయం తగ్గడం, ప్రజల ఆరోగ్యం క్షీణించడం, నిరుద్యోగం పెరగడం వంటి సమస్యలు తీవ్రమవుతున్నప్పటికీ, క్రైమ్ రేటు మాత్రం భారీగా పెరుగుతోందని ఆయన అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి హోం శాఖ మంత్రిగా కొనసాగేందుకు నైతిక హక్కు లేదని డిమాండ్ చేశారు. పరిపాలనను పక్కన పెట్టి ఇతర కార్యక్రమాల్లో నిమగ్నమవుతున్నారని విమర్శించిన ఆయన, ముఖ్య మంత్రి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఇటీవల జరిగిన ఘటనపై బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులను పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు పోలీసులపై రాజకీయ ఒత్తిడి ఉన్నదనే అనుమానాలకు తావిస్తాయని అన్నారు. మొత్తంగా, రేవంత్ రెడ్డి హోం శాఖతో పాటు ఇతర కీలక శాఖల నిర్వహణలో పూర్తిగా విఫలమయ్యారని డాక్టర్ మెతుకు ఆనంద్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

### పీఎస్-214లో ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణకు

## ప్రజల సహకారం కోరిన వార్డు కౌన్సిలర్





**పరిగి, జూలై 11 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డుకు చెందిన పోలింగ్ స్టేషన్ నెం.214 పరిధిలో ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ కార్యక్రమం కోసం సిద్ధార్థ స్కూల్ సమీపంలో బీఎల్‌వోలు ప్రజల నుంచి ఎన్యుమరేషన్ ఫారాలను స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా 13వ వార్డు కౌన్సిలర్ సమీనా తాహేర్ అలీ కాలనీవాసులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి ఓటరు తమ ఎన్యుమరేషన్ ఫారాలను సకాలంలో సమర్పించి డిజిటలైజేషన్ ప్రక్రియ విజయవంతం కావడానికి సహకరించాలని కోరారు. ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఓటరు జాబితాలో తమ వివ రాలు సక్రమంగా నమోదయ్యేలా అందరూ చొరవ చూపాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎలవో నుస్రత్, సామాజిక కార్యకర్త అంజాద్ కాలనీ వాసులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన ఓటరు నష్టపోకూడదు

**– ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్‌లను వినియోగించుకోండి : రామకృష్ణారెడ్డి**
**– పరిగి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్‌ల పరిశీలన -- ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేసి బిఎలవోలకు అందజేయాలని సూచన**





**పరిగి, జూలై 11 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో వివిధ వార్డుల్లో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్‌లను పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండేపల్లి రామకృష్ణారెడ్డి శనివారం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని, ఒక్క నిజమైన ఓటరు కూడా నష్టపోకుండా అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఇంటింటికి పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసి సంబంధిత బిఎలవోలకు అందజేయాలని సూచించారు. ఫారాలు నింపడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు హెల్ప్ డెస్క్‌లను సందర్శిస్తే అక్కడే సహాయం అందించి ఫారాలను పూర్తి చేయిస్తారని తెలిపారు. ఓటరు నమోదు, సవరణలు లేదా ఇతర సందేహాలు ఉంటే నేరుగా బిఎలవోలను సంప్రదించాలని సూచించారు. పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రతి వార్డులో హెల్ప్ డెస్క్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నియమించిన బిఎల్ఏ లు తమ తమ బూత్ల పరిధిలో బిఎలవో లతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని పార్టీ నాయకులకు సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎండి ఎజాజ్, బాదం అఖిల శ్రీనివాస్, బిఎస్ఏ లు నాగరాజు, మీర్జా, అనిల్, మల్లేష్, మణికంఠ, బాలు, సత్తయ్య, గౌతం, రవికాంత్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్తను ఆపండి..గ్రామాలను రక్షించండి







**– ప్రాణం పోయినా.. డంపింగ్ యార్డ్ రద్దుకు పోరాడుతా..**
**– ఇక్కడే చదివిన.. ఇక్కడే ఆడిన.. ఈ మట్టిలోనే కలిసిపోయేందుకు సిద్ధంగా ఉన్నా.**
**– పార్టీలకు అతీతంగా కలిసి వస్తే రైతు కండువా.. లేదంటే పార్టీ ఏజెండాతో ముందుకు పోతాం..**
**– మహిళలు చీపుర్లు పట్టి చెత్తను ఊడ్చేయాలి.**
**– మహిళలు రాణి రుద్రమ, చాకలి ఐలమ్మ వారసులు**
**– డంపింగ్ యార్డ్ రద్దయ్యేంత వరకు పోరాటం ఆగదు.**
**– డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ.**
**– మద్దతు తెలిపిన బిజెపి నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య.**
**– పాల్గొన్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వడ్డే బాలయ్య.**

**కొత్తూర్ జులై 11 (ప్రజా జ్యోతి) :** ప్రాణాలు పణంగా పెట్టైనా డంపింగ్ యార్డ్ ను అడ్డుకుంటానని డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ అన్నారు. సిద్దాపూర్ లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ శనివారం ఆయన సిద్దాపూర్ గ్రామంలో బీఆర్ఎస్, బిజెపి నాయకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన అంబేద్కర్ చౌరస్తా వద్ద మాట్లాడుతూ... ఇక్కడే చదివిన.. ఇక్కడే ఆడిన.. ఈ మట్టిలోనే కలిసిపోయేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. డంపింగ్ యార్డ్ ను తరిమికొట్టేందుకు తన ప్రాణానైనా వదులుకునేందుకు సిద్ధంగా ఉన్నానని, డంపింగ్ యార్డ్ కొరకు చనిపోయాడని చరిత్రలో తన పేరు చెప్పుకునేందుకు సిద్ధం అని చెప్పారు . డంపింగ్ యార్డ్ కొరకు జరుగుతున్న పోరాటానికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. మద్దతు తెలిపితే రైతు కండువాలతో ఉద్యమం చేపడతాం లేని పక్షంలో పార్టీ కండువాలతో ఉద్యమంలో పాల్గొంటామని పేర్కొన్నారు. రాణి రుద్రమ, చాకలి ఐలమ్మ వారసులైన మీరు ఉద్యమంలో పాల్గొని మహిళల సత్తా నిరూపించాలని అన్నారు.

డాక్టర్లు, ఇంజనీర్లో కావాల్సిన తమ పిల్లలు డంపింగ్ యార్డ్ మహమ్మారితో వారి జీవితం అంధకారంలోకి వెళ్తుందని అన్నారు. డంపింగ్ యార్డ్ వస్తే తమ పిల్లల భవిష్యత్తు సమాప్తం అవుతుందని ఇక వారికి భవిష్యత్తు ఉండదని వాపోయారు. రోజుకు మూడు నుండి ఐదు వేల వాహనాల చెత్త వస్తుందని అన్నారు. డంపింగ్ యార్డ్ వల్ల ఎన్నో అనర్థాలు ఉన్నాయని అవి అందరికీ అర్థమైన రోజు ఇంట్లో వంట బందు చేసి రోడ్డుపైకి వచ్చి కూర్చుంటారని తెలిపారు. ఇక్కడకు వచ్చిన మహిళలందరికీ నాది ఒకటే విన్నపం రేపటినుండి ప్రతి ఒక్కరిని ఈ ఉద్యమంలో భాగస్వామ్యం చేయాలని ప్రతి ఒక్కరికి నచ్చజెప్పి డంపింగ్ యార్డ్ వల్ల జరిగే నష్టాన్ని వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైర్కాన్ పల్లి సర్పంచ్ శివ నాయకులు బొజ్జ శ్రీనివాస్ రెడ్డి, రెడ్యానాయక్, నరేందర్ రెడ్డి, బాబు రాజ్, రాందాస్ నాయక్, గోపాల్ నాయక్, బిచ్చ నాయక్, వడ్డే మల్లేష్, సంతోష్ నాయక్, భాస్కర్ నాయక్, జ్యోతి నాయక్, గూని మహేష్, వడ్డే మహేష్,తదితరులు పాల్గొన్నారు.

### సర్-2026 పనులను పరిశీలించిన

## జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో

**గడువులోగా పూర్తి చేయాలని బిఎల్ఓలకు ఆదేశం**



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 11(ప్రజాజ్యోతి) :** ఎన్నికల ప్రత్యేక సమగ్ర సవరణ( సర్-2026) కార్యక్రమం అమలును ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో, ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్(ఈఆర్వో) లు కలసి వివి నగర్, కోదండరాం నగర్ ప్రాంతాల్లో ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ పురోగతిని సమీక్షించారు. ఇంటింటి సర్వేలో బూత్ స్థాయి అధికారులు(బిఎల్వోలు) చేపడుతున్న పనితీరును పరిశీలించిన అధికారులు ఫారాల పంపిణీ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఓటరుకు ఫారాలు అందేలా చర్యలు తీసుకోవడంతోపాటు అందిన దరఖాస్తులను సకాలంలో నమోదు చేయాలని ఆదేశించారు. సర్-2026 కార్యక్రమానికి సంబంధించిన అన్ని పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని బిఎల్ఓ లకు జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి అధికారి బాధ్యతయుతంగా పనిచేయాలని సూచించారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పర్యవేక్షించిన ఆర్డీఓ వాసుచంద్ర



**పరిగి, జూలై 11 (ప్రజాజ్యోతి) :** భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పరిగి మున్సిపాలిటీ 16వ వార్డులో శనివారం ఆర్డీఓ, ఎన్నికల నమోదు అధికారి వాసు చంద్ర క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఓటర్ల గణన పత్రాల పంపిణీ, సేకరణ, డిజిటలైజేషన్ పనుల పురోగతిని పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు అయ్యేలా బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ మల్లేష్, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు, ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

**రాజా వర్ధన్ రెడ్డి గ్రామాలలో పర్యటన**





**బషీరాబాద్ జులై 11 ప్రజా జ్యోతి :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమంలో భాగంగా బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజా వర్ధన్ రెడ్డి శనివారం మల్కన్‌గిరి, రెడ్డిఘనాపూర్,కాశీంపూర్, మంతట్టి, హంక్య నాయక్ తండా, బొజ్యనాయక్ తండా,నవల్గా గ్రామాలను సందర్శించి సార్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల బిఎల్ ఓలు, బి ఎల్ ఏలు మరియు సంబంధిత అధికారులతో సమావేశమై ప్రత్యేక ఓటరు జాబితా సవరణ పనుల పురోగతిని సమీక్షించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేలా, తప్పులు లేకుండా పారదర్శకంగా మరియు వేగవంతంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

## గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

**– మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి**
**– మల్లాపూర్ లో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి**





**కొత్తూర్ జులై 11 (ప్రజా జ్యోతి) :** గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యం అని మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి అన్నారు. శనివారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ ఎస్సీ వాడలో సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అండర్ డ్రైనేజ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వరూప, పంచాయతీ సెక్రెటరీ విక్రమ్ రెడ్డి,వార్డు సభ్యులు పవిత్ర జయేందర్ రెడ్డి,స్వాతి రాజేష్, వరుణ్ గౌడ్,ప్రశాంత్,నాయకులు పెంటారెడ్డి, పాపిరెడ్డి, దయానంద్ రెడ్డి,దామోదర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సుదర్శన్,పెద్ద నరసింహ, సుధాకర్, రాజు, నరసింహ,నవీన్, శ్రీశైలం,పద్మయ్య,దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పరామర్శించిన శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్



**కుత్బుల్లాపూర్ జులై 11 (ప్రజా జ్యోతి) :** ఇటీవల వరంగల్ కన్నెపల్లి రిజర్వాయర్ పర్యటనకు వెళ్తున్న నేపథ్యంలో మార్గమధ్యలో జరిగిన ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డ మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు శంభీపూర్‌లోని నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించిన తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఈ సందర్భంగా వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

## విద్యుత్ షాక్ తో దున్నెద్దు మృతి ?

ఎండపల్లి, జూలై 11 ప్రజా జ్యోతి
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ తో ఓ దున్నెద్దు మృతిచెందింది. గ్రామానికి చెందిన రైతు బుద్దే తిరుపతి తన పొలంలో ఎద్దుతో దుక్కి దున్నుతుండగా, సమీపంలోని



విద్యుత్ తీగ నుంచి లీకేజీ విద్యుత్ ప్రవహించి ఎద్దు విద్యుత్ఘాతానికి గురైంది.,ఎద్దు అక్కడికక్కడే మృతిచెందింది.అని రైతు తెలుపడంతో సమాచారం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బాలస్వామి శారద మల్లేశం పశువైద్య అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పశువైద్య శాఖ సిబ్బంది ఎద్దు మృతదేహాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. పై విషయంపై మండల పశువైద్యాధికారి డాక్టర్ మనోజ్ కుమార్ ను చరవాణిలో సంప్రదించగా,మృతి చెందిన దున్నెద్దు విలువ సుమారు రూ.50 వేల వరకు ఉంటుందని తెలిపారు. కాగా జీవనాధారమైన ఎద్దు మృతి చెందదంతో ఏం చేయాలో తోచని స్థితిలో రైతు లబోదిబో మంటూ కుటుంబాన్నీ ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు.

మేడిపల్లి,భీమారం జూలై 11 ప్రజా జ్యోతి
హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా శనివారం రోజున మేడిపల్లి,



భీమారం మండల కేంద్రంలో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అంతేకాకుండా బండి సంజయ్ జన్మదిన పురస్కరించుకొని మేడిపల్లి మండలంలోని కట్లకుంట, భీమరం మండలంలోని రాగోజిపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల 190 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఆయా గ్రామ బిజెపి నాయకులు పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ వస్తువులు పంపిణీ చేశారు.

## ఘనంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

గంభీరావుపేట జూలై 11 (ప్రజా జ్యోతి):
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ జన్మదిన వేడుకలను గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం తెలంగాణ స్తూపం వద్ద బిజెపి మండల అధ్యక్షుడు కోడే రమేష్ బిజెపి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి టపాసులు కాల్చి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ, హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మరిన్ని పదవులు



రావాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో, పొన్నాలపల్లి సర్పంచ్ మహేష్, ముస్తఫా నగర్ సర్పంచ్ బండ సుకన్య దేవయ్య, సీనియర్ నాయకులు దేవసాని కృష్ణ, కొక్కు దేవేందర్ యాదవ్, లక్ష్మం పురం రాజు గౌడ్, గంట అశోక్, వాజిద్ హుస్సేన్ ,దోమకొండ కృష్ణ కాంత్, సర్వోత్తమ్, కొల్లమద్ది రాజు, చేపూరి సత్యనారాయణ గౌడ్, గుర్రం నాగరాజ్, శ్రావణ్ యాదవ్, పెండల బాలయ్య, శ్రీనివాస్, బాల్ నర్స్ తోపాటు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బీజేపీ నాయకులు

ముస్తాబాద్, జూలై 11: ( ప్రజా జ్యోతి):
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ 55వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బండి సంజయ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షిస్తూ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు



సంతోష్ రెడ్డి, శీలం రాజు, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి, మొర్రాయిపల్లె సర్పంచ్ మెంగని శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు గుండవేణి తిరుపతి, శ్రీనివాసరావు, బాధ నరేష్, కోలా కృష్ణా, కార్తీక్ రెడ్డి, వరి వెంకటేష్, మెంగని మహేందర్, కామెటికారి పద్మ, కట్కం మహేష్, మార్గం వేణుగోపాల్, అనిల్ రవి, శ్రావణ్, చంద్రశేఖర్, అజయ్, వినయ్, దీటి సత్తయ్య, భూక్యా మోహన్, రమేష్, అనిల్, పప్పుల శ్రీకాంత్తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోరుట్ల రాజకీయాల్లో కొత్త చర్చకు తెర..

- తెలంగాణ రక్షణ సమితిలోకి అజారుద్దీన్ చేరిక?
- సేవా కార్యక్రమాలతో గుర్తింపు పొందిన యువ నాయకుడి రాజకీయ ఎంట్రీపై ఆసక్తి

కోరుట్ల, జూలై 11 ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో సేవా కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అజార్ భాయ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు అజారుద్దీన్ రాజకీయంగా కీలక నిర్ణయం తీసుకోబోతున్నారనే ప్రచారం ప్రస్తుతం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ఆయన త్వరలో తెలంగాణ రక్షణ సమితి (టీఆర్ఎస్) పార్టీలో చేరనున్నారనే వార్తలు సోషల్ మీడియాలో, యువతలో విస్తృతంగా వినిపిస్తున్నాయి.అజారుద్దీన్ గత కొన్ని సంవత్సరాలుగా అజార్ భాయ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు చేరువయ్యారు. ముఖ్యంగా నిరుపేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం, పేద విద్యార్థుల చదువులకు చేయూతనివ్వడం, అత్యవసర వైద్య సహాయం అందించడం, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండటం ద్వారా మంచి గుర్తింపు సంపాదించారు.ప్రజా సమస్యలపై స్పందిస్తూ, యువతను సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడంలో అజారుద్దీన్ కీలక పాత్ర పోషించారని స్థానికులు పేర్కొంటున్నారు. ఆయన సేవా కార్యక్రమాల వల్ల కోరుట్ల పట్టణంలో మంచి పేరు సంపాదించుకోవడంతో పాటు యువతలో ప్రత్యేక



ఆదరణ పొందారు.ఇలాంటి నేపథ్యంలో అజారుద్దీన్ తెలంగాణ రక్షణ సమితిలో చేరనున్నారనే వార్తలపై ఆయన అనుచరులు, యువకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయాల్లోకి అడుగుపెడితే ప్రజా సమస్యల పరిష్కారానికి మరింతగా కృషి చేసే అవకాశం లభిస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు. అయితే, తెలంగాణ రక్షణ సమితిలో చేరికపై అజారుద్దీన్ నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ ఆయన రాజకీయ ప్రవేశంపై కోరుట్లలో ఆసక్తికర చర్చ సాగుతోంది. త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

– యువతలో ఉత్సాహం
అజారుద్దీన్ వంటి సేవా దృక్పథం కలిగిన వ్యక్తి రాజకీయాల్లోకి రావడం వల్ల ప్రజలకు మరింత మేలు జరుగుతుందని పలువురు యువకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల మనసులు గెలుచుకున్న అజారుద్దీన్ రాజకీయ రంగంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఇప్పుడు కోరుట్ల పట్టణంలో హాట్ టాపిక్‌గా మారింది.

## కరీంనగర్‌లో ఘనంగా ప్రారంభమైన 'గోయాజ్' లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ షోరూమ్

### ప్రారంభోత్సవం సందర్భంగా ఆకట్టుకున్న ప్రత్యేక ఆఫర్లు..

కరీంనగర్ టౌన్ జులై 11 (ప్రజాజ్యోతి )
భారతదేశంలో ప్రముఖ లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ బ్రాండ్ 'గోయాజ్' కరీంనగర్ నగరంలో తన నూతన షోరూమ్‌ను శనివారం ఘనంగా ప్రారంభించింది. సుమారు 1,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ విశాలమైన షోరూమ్‌ను సంస్థ నిర్వాహకులు, ఆహ్వానిత అతిథుల చేతుల మీదుగా ప్రారంభించారు. సాంప్రదాయ వెండి ఆభరణాల నైపుణ్యానికి ఆధునిక డిజైన్లను జోడిస్తూ వినియోగదారులకు అత్యుత్తమ షాపింగ్ అనుభూతిని అందించాలనే లక్ష్యంతో ఈ షోరూమ్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. దక్షిణ భారతదేశంలో లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన గోయాజ్, కరీంనగర్‌లో షోరూమ్ ప్రారంభించడం ద్వారా తెలంగాణలో తన విస్తరణను మరింత బలోపేతం చేసుకుంటోందని పేర్కొన్నారు.ఈ షోరూమ్‌లో వివాహాలు, శుభకార్యాలు, బహుమతులు, రోజువారీ వినియోగానికి అనువైన అత్యాధునిక డిజైన్ల వెండి ఆభరణాలు, సిల్వర్ గిఫ్ట్ ఐటమ్స్, పూజా సామగ్రి, సంప్రదాయ, ఆధునిక కలెక్షన్లు విస్తృతంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాణ్యత, విశ్వసనీయత, వైవిధ్యమే తమ ప్రత్యేకత అని నిర్వాహకులు వెల్లడించారు. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని జూలై 11 నుంచి ఆగస్టు 2



వరకు ప్రత్యేక ఆఫర్లను ప్రకటించారు. రూ.1 లక్షకు పైగా కొనుగోలు చేసే వారికి రూ.25 వేల విలువైన ఉచిత సిల్వర్ జ్యువెలరీ, రూ.50 వేల కొనుగోలుపై రూ.12,500 విలువైన ఉచిత సిల్వర్ జ్యువెలరీ, రూ.25 వేల కొనుగోలుపై రూ.6 వేల విలువైన ఉచిత సిల్వర్ జ్యువెలరీ, రూ.10 వేల కొనుగోలుపై రూ.2 వేల విలువైన ఉచిత సిల్వర్ జ్యువెలరీ అందజేస్తామని తెలిపారు. అలాగే అన్ని కొనుగోళ్లపై జీఎస్టీనీ సంస్థే భరిస్తుందని వెల్లడించారు. కరీంనగర్ ప్రజలు ఈ ప్రారంభోత్సవ ప్రత్యేక ఆఫర్లను



సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. త్వరలోనే మరిన్ని నగరాల్లో కొత్త షోరూమ్‌లను ప్రారంభించి దేశవ్యాప్తంగా గోయాజ్ సేవలను మరింత విస్తరించనున్నట్లు తెలిపారు.

## పంటల యాజమాన్యంపై రైతులకు శాస్త్రవేత్తసూచనలు


బుగ్గారం,జులై 11 ( ప్రజాజ్యోతి ):
జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని పలు గ్రామాల్లో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డా. ఎ. విజయ్ భాస్కర్ శనివారం పత్తి, వరి నర్సరీలు, మొక్కజొన్న సాగు పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి ఆయా పంటల్లో అనుసరించాల్సిన సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. vపత్తి పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతి కనిపిస్తున్నందున వాటి నివారణకు ఏసిఫేట్ 1.5 గ్రాములు లేదా క్లోరోపైరిఫాస్ 2 మిల్లీలీటర్ల మందును వేపనూనె 5 మిల్లీలీటర్లతో కలిపి లీటరు నీటికి పిచికారీ చేయాలని సూచించారు. వరి నాట్లు వేసే సమయంలో కాలిబాటలు ఏర్పాటు చేయడంతో పాటు ముదిరిన నారు మొక్కల పైభాగాన్ని కత్తిరించి నాటితే మొక్కల పెరుగుదల మెరుగుపడటంతో పాటు చీడపీడల ఉధృతిని తగ్గించవచ్చని వివరించారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు ఏసిఫేట్ 1.5 గ్రాములను వేపనూనె 5 మిల్లీలీటర్లతో కలిపి లీటరు నీటికి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. ప్రస్తుతం వర్షాలు అనుకూలంగా కురుస్తున్న నేపథ్యంలో ఆరుతడి పంటలు, వివిధ కూరగాయల పంటల సాగుపై రైతులు దృష్టి



సారించాలని సూచించారు. ఈ క్షేత్ర సందర్శనలో వ్యవసాయ అధికారి అక్షిత, వ్యవసాయ విస్తరణ అధికారి నవీద్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## షాపులో లేని యూరియా యాప్‌లో ఎక్కడ ఉంటుంది? – మెంగని మనోహర్ ప్రశ్న

ముస్తాబాద్: జూలై 11 ( ప్రజా జ్యోతి):
రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎరువుల దుకాణాల్లో యూరియా అందుబాటులో లేకపోయినా యాప్‌లో మాత్రం నిల్వలు ఉన్నట్లు చూపించడం రైతులను మరింత అయోమయానికి గురిచేస్తోందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీసీ సంఘం స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర రైతాంగం యూరియా కోసం నానా అవస్థలు పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, సకాలంలో యూరియా అందించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో రైతాంగమే తగిన గుణపాఠం చెబుతుందని ఆయన అన్నారు. అన్ని మండలాల్లో రైతుల పక్షాన ఉద్యమాలను ఉధృతం చేస్తామని, వెంటనే రాష్ట్రవ్యాప్తంగా యూరియా సరఫరా చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా రైతులను ఏకం చేసి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులే తగిన సమాధానం చెబుతారని పేర్కొన్నారు.




అలాగే, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రైతుబంధు, రైతు బీమా, యూరియా సరఫరా, పంటల కొనుగోలు, చెల్లింపులు, సాగునీటి వంటి అంశాలు సకాలంలో జరిగేవని, రైతులను కన్నబిడ్డలా ఆదుకున్న నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ప్రస్తుతం రైతులను అనాథల్లా చూస్తున్న పరిస్థితి నెలకొందని, రాష్ట్రవ్యాప్తంగా రైతులు "కాంగ్రెస్ పోవాలి – కేసీఆర్ రావాలి" అనే నినాదంతో కేసీఆర్ పాలన కోసం ఎదురుచూస్తున్నారని మెంగని మనోహర్ పేర్కొన్నారు.

## చందుర్తి లో బండి సంజయ్ జన్మదిన వేడుకలు రక్తదానశిబిరంపాల్గొన్నబీజేపీ నాయకులు,కార్యకర్తలు

వేములవాడ,జులై,11:ప్రజాజ్యోతి.
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో ఘనంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. బండి సంజయ్ అన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, దేశ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ పలువురు యువకులు, పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. తమ ప్రియతమ నాయకుడి పుట్టినరోజున ఇలాంటి సామాజికబాధ్యతాయుతమైన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.
ఈ రక్తదాన శిబిరంలో బీజేపీ నాయకులు అల్లాడి రమేశ్, మొకిలె విజయేందర్, మార్తా సత్తయ్య, సిరికొండ శ్రీను, పెరుక గంగరాజు, రాజశేఖర్, శిరిడీ మల్లేశం, చారి, లింగారావుతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, స్థానిక యువకులు పాల్గొని రక్తదానం చేశారు.





## జిల్లాలో క్రీడా సంస్కృతిని పెంపొందించాలి.

-జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్.
- ముగిసిన స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్ కార్యక్రమం.

కరీంనగర్ బ్యూరో, జులై 11( ప్రజాజ్యోతి )
జిల్లా వ్యాప్తంగా క్రీడా సంస్కృతిని పెంపొందించాల్సిన బాధ్యత వ్యాయామ ఉపాధ్యాయులపై ఉందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో శనివారం నిర్వహించిన స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్ అనే కార్యక్రమాన్ని ఆయన వ్యాయామ ఉపాధ్యాయులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్పోర్ట్స్ యూనివర్సిటీలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుల మరియు కోచ్ ల శిక్షణలోనే విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదుగుతారన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ నుండి వచ్చిన అతిథి కోచ్ విశాల్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడా శిక్షణను అందించే ముందు చేయించవలసిన ఎక్సర్ సైజు , అనంతరం చేయాల్సిన కూల్ డౌన్ ఎక్సర్సైజ్ ల గురించి వివరించారు. విద్యార్థుల శారీరక తత్వాన్ని బట్టి వారికి నచ్చే క్రీడాంశాన్ని వ్యాయామ ఉపాధ్యాయులు ఎంపిక చేయాలన్నారు. అలాగే మరో కోచ్ మాట్లాడుతూ పాఠశాలల్లో చిన్నారులకు నిర్వహించవలసిన క్రీడలు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. అలాగే చిన్నతనంలో విద్యార్థులు చేసే తప్పిదాలను వివరిస్తూ వాడికి పరిష్కారాలను తెలిపారు. ఫిజియోథెరపిస్ట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలల స్థాయిలో విద్యార్థులకు క్రీడల సమయంలో జరిగే వివిధ శారీరక దెబ్బలను తెలిపారు. అలాగే వాటికి పరిష్కార మార్గంగా ఫిజియోథెరపీ ఎలా చేయాలో సూచించారు. అనంతరం క్రీడా పాఠశాల విద్యార్థులతో వివిధ రకాలైన వామప్పులను చేపించి వ్యాయామ ఉపాధ్యాయులకు చూపించారు. ఈ కార్యక్రమంలో ఫుట్బాల్ కోచ్ రహీం, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు





ఆడపు శ్రీనివాస్ , ఏ శంకరయ్య, జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి బి వేణుగోపాల్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, వివిధ క్రీడా సంఘాల బాధ్యులు గిన్నె లక్ష్మణ్, వంగపల్లి సూర్య ప్రకాష్, వీరన్న, కట్ట సంతోష్, డి సత్యానంద్, ఆర్ నరసయ్య, పి శ్రీనివాస్ లతోపాటు క్రీడా పాఠశాల కోచ్ లు ఇందిరా, పవన్, శ్రీకాంత్, శ్యాం,చంద్రశేఖర్, వి కిష్టయ్య,విక్రమ్, సంపత్ మరియు జిల్లాలోని 100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు,ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శంకరపట్నం మండలంలో ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలు

శంకరపట్నం:జులై 11(ప్రజా జ్యోతి)
శంకరపట్నం: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలను శంకరపట్నం మండల బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఏనుగు అనిల్ అధ్యక్షతన కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కేక్ కట్ చేసి కార్యక్రమాలు నిర్వహించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు బండి సంజయ్ దీర్ఘాయుష్షు కోసం గుడుల్లో ప్రత్యేక పూజలు చేశారు. మండల అధ్యక్షుడు మాట్లాడుతూ బండి సంజయ్ గారు పేదల కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. వారి



నాయకత్వంలో బీజేపీ రాష్ట్రంలో మరింత బలోపేతం అవుతుంది. మా మండలం నుంచి కేంద్ర మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు అని తెలిపారు.బీజేపీ నాయకులు మాట్లాడుతూ సంజయ్ అన్న నాయకత్వంలో బీసీ, పేద, దళిత వర్గాలకు న్యాయం జరుగుతుంది. మోదీ గారి పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయి. రాబోయే రోజుల్లో శంకరపట్నం మండల అభివృద్ధికి కేంద్ర నిధులు తీసుకొస్తాంఅని అన్నారు.

## బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో బండి సంజయ్ జన్మదిన వేడుకలు

వేములవాడ,జులై,11:ప్రజాజ్యోతి.
కేంద్రమంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ గారి పుట్టినరోజు సందర్భంగా వేములవాడ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా భీమేశ్వర ఆలయంలో అభిషేకం అర్చన కార్యక్రమాలు నిర్వహించి స్వామివారికి ప్రీతిపాధ్యమైన జోడీ కోడెమొక్కు సమర్పించుకొని అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ హిందూ జన సంరక్షకుడు సనాతన ధర్మ పరిరక్షకుడు సంజయ్ అన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ రాష్ట్ర ప్రజలకు పార్లమెంట్ పరిధి ప్రజలకు మరెన్నో సేవలు చేయాలని కోరుకున్నారు కౌన్సిలర్స్ కుమ్మరి శంకర్ కండ్లేపు ముత్యం వంగల శ్రీనివాస్ మైలారం శ్రీనివాస్ నాయకులు రేగుల శ్రీకాంత్ మామిండ్ల లక్ష్మీరాజ్యం కటకం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ బండ మల్లేశం తదితరులు మాట్లాడుతూ రాజేశ్వర భీమేశ్వర స్వామివారిని సంజయ్ అన్న ఆరోగ్యంగా ఉంటూ రాష్ట్రంలో పార్టీ



అధికారంలకు తెచ్చేలా వారికి బలాన్ని ఇచేలా దీవించాలని కోరుతున్నామని అన్నారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ కేవలం వేములవాడ లోనే కాకుండా భారతదేశం రాష్ట్రవ్యాప్తంగా బిజెపి ఎదుగుదలకు ఎంతగానో కృషి చేస్తున్న బండి సంజయ్ గారి పుట్టినరోజు వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు ఈ సందర్భంగా భీమేశ్వర స్వామిని వారికి వారి కుటుంబానికి ఆరోగ్య సిరిసంపదలు మరెన్నో సేవలు చేసే భాగ్యాన్ని కల్పించాలని కోరుకున్నామని అన్నారు కావాలని వారిపై నిందలు వేసే ఇతర పార్టీల వారికి దేవుడే బుద్ధి చెప్తాడు అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రేగుల రాజ్ కుమార్ జిల్లా నాయకులు రేగుల మల్లికార్జున్ మహిళ మోర్చ రాధిక డాక్టర్ వెంకన్న పట్టణ కమిటీ నాయకులు అన్నం నరసయ్య బిల్ల కృష్ణ రేడికింది అశోక్ చిక్కుడు మల్లేశం నామాల శేఖర్ సగ్గు రాహుల్ కిరణ్ హరీష్ అభిషేక్ జగన్నాథం శ్రీనివాస్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఇందిరమ్మ గృహప్రవేశం లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

గంభీరావుపేట జూలై 11 (ప్రజా జ్యోతి)!
గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో శనివారం నూతనంగా నిర్మించబడ్డ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశము చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి తహసిల్దార్ మారుతి రెడ్డి పాల్గొన్నారు. పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఎల్లవేళలా పేద ప్రజలకు అండగా ఉండే పార్టీ ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకోవాలి మన తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని , హామీలను నెరవేర్చుకుంటూ ఆరు గ్యారెంటీలను అమలు చేసుకుంటూ ఎన్ని ఒడిదుడుకులు ఉన్న ప్రభుత్వాం ఇచ్చిన హామీలను సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఇట్టి గృహప్రవేశంలో ఆర్ ఐ ప్రశాంత్ ,కొత్తపెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్ మార్కెట్ కమిటీ ఆజాం



వంగరాజరామిరెడ్డి మాజీ ఎంపీటీసీ వంగ గోపాల్ రెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ అక్క పెల్లి రాజనర్సింహారెడ్డి మాజీ ఉపసర్పంచ్ కుకునూరు రాయనర్సు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ మెంబర్లు ఎలుక రాజు పెద్దూరు గణేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడ కుమార్ ఎండి హేదుల్ ఎస్ కే కాజా తదితరులు పాల్గొన్నారు.

### గొర్రెలు మేకల పెంపకం దారుల

## సంఘం బలోపేతానికి కృషి చేయాలి



**ముదిగొండ జులై 11 (ప్రజాజ్యోతి)** నిబద్ధతతో ఎలాంటి అవినీతికి తావు ఇవ్వకుండా మండలంలో ఎంపీపీగా బాధ్యత కలిగిన ప్రజా ప్రతినిధిగా ప్రజలకు అనేక సేవలందించి, గొల్ల కురుమల అభివృద్ధి కోసం, గొర్రెలు మేక పెంపకం దారుల సంఘాన్ని బలోపేతం చేసిన వ్యక్తి పుచ్చకాయల వెంకటేశ్వర్లు.పుచ్చకాయ వెంకటేశ్వర్ల ఆశ సాధనకు అనుగుణంగా సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి.సంఘం డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధించుకునేందుకు గొల్ల కురుములు ప్రతి ఒక్కరు సంఘనికి అండాగా నిలవాలి ముదిగొండ మండలం రాఘవాపురం లో పుచ్చకాయల వెంకటేశ్వర్లు నివాసంలో ఏర్పాటు చేసిన గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం సమావేశం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన గొర్రెల పెంపకం దారుల సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడతా రవీందర్, రాష్ట్ర అధ్యక్షులు కీళ్ల గోపాల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి అశోక్ , రాష్ట్ర కమిటీ సభ్యులు జల్లెల్ల పెంటయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### తహసీల్దార్ కార్యాలయంలో

## డిప్యూటీ తహసీల్దార్, సర్వేయర్ లేక రైతుల ఇక్కట్లు



**అశ్వాపురం, జూలై 11,ప్రజాజ్యోతి** అశ్వాపురం: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్, సర్వేయర్ పోస్టులు ఖాళీగా ఉ ఒడటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భూముల కొలతలు, హద్దుల నిర్ధారణ, భూ వివాదాల పరిష్కారం, భూభారతి సంబంధిత సమస్యలు నెలల తరబడి పెండింగ్‌లో ఉ ఒడటంతో రైతులు కార్యాలయం చుట్టూ తిరుగుతూ అవస్థలు పడుతున్నారు.వ్యవసాయ భూముల పట్టాదారు పాస్‌పుస్తకాల మార్పిడి, వారసత్వ నమోదు, భూమి హక్కుల మార్పిడి, నాలా మార్పిడి వంటి పనులు పూర్తిస్థాయి అధికారులు లేక ఆలస్యమవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్వేయర్ లేకపోవడంతో భూముల కొలతలు, సరిహద్దుల నిర్ధారణ జరగక రైతులు సాగు పనులతో పాటు ఇతర అవసరాల కోసం కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.భూమి రికార్డుల్లో ఉన్న లోపాల కారణంగా ప్రభుత్వ పథకాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకునే సమయంలో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని, దీంతో అర్హులైన రైతులు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందలేకపోతున్నారని వారు పేర్కొంటున్నారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు కార్యాలయం చుట్టూ పలుమార్లు తిరగాల్సి రావడం వల్ల సమయం, ధనం వృథా అవుతున్నాయని వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అశ్వాపురం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్, సర్వేయర్ పోస్టులను తక్షణమే భర్తీ చేసి రైతుల సమస్యలను పరిష్కరించాలని మండల రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కొండపల్లి శ్రీనును పరామర్శించిన సోయం వీరభద్రం

◇ ఆరోగ్యంపై ఆరా తీసి మనోధైర్యం నింపిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు

**అశ్వరావుపేట, జూలై 11 (ప్రజా జ్యోతి):** సుధాపల్లికి చెందిన కొండపల్లి శ్రీనును బి.ఆర్.ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు సోయం వీరభద్రం శనివారం పరామర్శించారు. ఇటీవల గుండె సంబంధిత సమస్యతో బాధపడిన శ్రీను ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందగా, వైద్యులు స్టెంట్ అమర్చారు. ప్రస్తుతం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయి సత్తుపల్లిలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న సోయం వీరభద్రం శ్రీను నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సూచించిన జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే శ్రీనుకు, ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు కీసరి మల్లికార్జునరావు, సోయం వెంకన్నబాబు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్టిజం సేవల్లో అంతర్జాతీయ గుర్తింపు

◇శ్రీలంక ప్రభుత్వం నుండి ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్న డాక్టర్ లక్ష్మి ఆకుల

◇ ఆర్టిజంతో బాధపడుతున్న పిల్లల కోసం 'బటర్‌ఫ్లై స్పెషల్ వింగ్' ద్వారా అసాధారణ సేవలందిస్తున్న డాక్టర్ లక్ష్మి ఆకుల.

◇ తల్లిదండ్రుల్లో మనోధైర్యం నింపుతూ, పిల్లలను సాధారణ స్థితికి తెచ్చేందుకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు.

◇ దాతలు సహకరిస్తే అత్యాధునిక పరిజ్ఞానంతో గ్రామగ్రామానికీ బటర్‌ఫ్లై స్పెషల్ వింగ్ సేవలను విస్తరిస్తామని వెల్లడి.



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ఆర్టిజంపై సమాజంలో అవగాహన పెంచడమే లక్ష్యంగా ప్రత్యక్ష శిక్షణా సదస్సులు. అంతర్జాతీయ వేదికపై తెలుగు తేజంమానసిక వికాస లోపాలు, ముఖ్యంగా ఆర్టిజం బారిన పడిన చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ప్రముఖ సామాజిక సేవాకర్త, థెరపిస్ట్ డాక్టర్ లక్ష్మి ఆకుల అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. ఆర్టిజం రంగంలో ఆమె చేస్తున్న నిరంతర కృషిని,నిరుపమాన సేవలను గుర్తిస్తూ శ్రీలంక ప్రభుత్వం ఆమెకు ప్రతిష్టాత్మక అవార్డును అందజేసింది. శ్రీలంకలో జరిగిన ఒక అంతర్జాతీయ సదస్సులో అక్కడి




ప్రభుత్వ ప్రతినిధులు,ప్రముఖుల చేతుల మీదుగా డాక్టర్ లక్ష్మి ఆకుల ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ అవార్డు ఆమె సేవా నిరతికి దక్కిన అంతర్జాతీయ గుర్తింపు మాత్రమే కాదు,తెలుగు రాష్ట్రాలకే గర్వకారణంగా నిలిచింది.మనోధైర్యాన్ని ఇస్తున్న

**'బటర్‌ఫ్లై స్పెషల్ వింగ్'**

ఆర్టిజంతో బాధపడుతున్న పిల్లల తల్లిదండ్రులు అనుభవించే మానసిక వేదన అంతా ఇంతా కాదు. తమ పిల్లల భవిష్యత్తు ఏమిటా అని కుంగిపోయే అలాంటి తల్లిదండ్రులకు 'బటర్‌ఫ్లై స్పెషల్ వింగ్' ఒక సంజీవనిలా మారింది. ఈ సంస్థ అధినేత డాక్టర్ లక్ష్మి ఆకుల కేవలం పిల్లలకు చికిత్స అందించడమే కాకుండా, వారి తల్లిదండ్రులలో కొండంత మనోధైర్యాన్ని నింపుతున్నారు. "ఆర్టిజం అనేది నయం చేయలేని జబ్బు కాదు. సరైన సమయంలో గుర్తిస్తే, ప్రత్యేక శిక్షణ ద్వారా ఆ పిల్లలు కూడా సమాజంలో అందరిలాగే సొంత కాళ్లపై నిలబడగలరు" అని డాక్టర్ లక్ష్మి ఆకుల భరోసా ఇస్తున్నారు.

**ఆర్టిజం అంటే ఏమిటి ఎవరికి వస్తుంది. ఎలా గుర్తించాలి.**

సమాజంలో ఆర్టిజం పట్ల ఇంకా పూర్తిస్థాయి అవగాహన లేకపోవడం వల్ల చాలామంది పిల్లలు సకాలంలో సరైన శిక్షణకు దూరమవుతున్నారు. ఈ నేపథ్యంలో డాక్టర్ లక్ష్మి ఆకుల ఆధ్వర్యంలో బటర్‌ఫ్లై స్పెషల్ వింగ్ నిరంతరం ప్రత్యక్ష శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

**ఆర్టిజం అంటే ఏమిటి**

ఆర్టిజం లేదా ఆర్టిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ అనేది మెదడు ఎదుగుదలకు సంబంధించిన ఒక సంక్లిష్టమైన స్థితి. ఇది పిల్లల ప్రవర్తన, ఇతరులతో మాట్లాడే విధానం మరియు



సామాజిక సంబంధాలపై ప్రభావం చూపుతుంది.

**ఏ వయసులో వస్తుంది ఎవరికి వస్తుంది**

ఇది సాధారణంగా పిల్లలు పుట్టినప్పటి నుంచే అంతర్గతంగా ఉంటుంది.అయితే, 18 నెలల నుండి 3 సంవత్సరాల వయస్సు లోపు దీని లక్షణాలు స్పష్టంగా బయటపడతాయి.ఇది ఆడ, మగ అనే తేడా లేకుండా ఎవరికైనా రావచ్చు (అయితే పరిశోధనల ప్రకారం మగ పిల్లల్లో దీని ప్రభావం కొంచెం ఎక్కువగా కనిపిస్తుంది). దీనికి నిర్దిష్ట కారణాలు లేనప్పటికీ, జన్యుపరమైన మరియు పర్యావరణ మార్పులు కారణం కావచ్చని నిపుణులు చెబుతున్నారు.

అర్టిజం లక్షణాలు ఎలా గుర్తించాలి

తల్లిదండ్రులు తమ పిల్లలలో క్రింది లక్షణాలను గమనిస్తే వెంటనే అలర్ట్ అవ్వాలి.

ఐ కాంటాక్ట్ లేకపోవడం: పిలిచినా పలకకపోవడం, కళ్లలోకి చూసి మాట్లాడకపోవడం.

భాష సరిగ్గా రాకపోవడం: వయస్సుకు తగ్గట్టుగా మాటలు రాకపోవడం, లేదా ఒకే మాటను పదే పదే అనడం .

ఒంటరిగా ఉండటం: తోటి పిల్లలతో కలవకుండా, తనలో తాను ఒంటరిగా ఆడుకోవడం.పునరావృత ప్రవర్తన: చేతులు విదిల్చడం, ఒకే చోట గుండ్రంగా తిరగడం, వస్తువులను ఒకే వరుసలో అమర్చడం.అతిగా స్పందించడం లేదా అస్సలు స్పందించకపోవడం: శబ్దాలు, కాంతి లేదా తాకిడికి వింతగా ప్రవర్తించడం.

బటర్‌ఫ్లై స్పెషల్ వింగ్ ప్రత్యేక శిక్షణ – అత్యాధునిక విధానాలు

డాక్టర్ లక్ష్మి ఆకుల నేతృత్వంలోని బటర్‌ఫ్లై స్పెషల్ వింగ్ ఆర్టిజం పిల్లల కోసం సరికొత్త, శాస్త్రీయ శిక్షణా పద్ధతులను అవలంబిస్తోంది. కేవలం మందుల ద్వారా కాకుండా, థెరపీల ద్వారా పిల్లల్లో మార్పు తీసుకురావడమే వీరి ప్రత్యేకత. హేవియరల్ థెరపీ: పిల్లల ప్రవర్తనలో మార్పులు తీసుకురావడం. స్పీచ్ అండ్ లాంగ్వేజ్ థెరపీ




మాట్లాడటం, ఇతరులతో కమ్యూనికేట్ చేయడం నేర్పించడం. ఆక్యుపేషనల్ థెరపీ: రోజువారీ పనులు స్నానం చేయడం, బ్రష్ చేయడం, తినడం స్వయంగా చేసుకునేలా శిక్షణ ఇవ్వడం. సోషల్ స్కిల్స్ ట్రైనింగ్: సమాజంలో ఇతరులతో ఎలా మెలగాలో నేర్పడం.

**లక్ష్యం: ప్రతి గ్రామానికీ సేవలు – దాతలకు పిలుపు**

ప్రస్తుతం పట్టణాలకే పరిమితమవుతున్న ఈ అత్యాధునిక కార్పొరేట్ స్థాయి థెరపీ సేవలను గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు కూడా అందుబాటులోకి తేవాలన్నదే డాక్టర్ లక్ష్మి ఆకుల ముఖ్య ఆశయం.ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలోని ప్రభుత్వం,దాతలు,స్వచ్ఛంద సంస్థలు,పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి బటర్‌ఫ్లై స్పెషల్ వింగ్‌కు సహకరిస్తే, మేము అత్యాధునిక పరిజ్ఞానంతో కూడిన మెడికల్ పరికరాలను కొనుగోలు చేస్తాం. తద్వారా ప్రతి గ్రామ గ్రామానికి వెళ్లి, పేద ఆర్టిజం పిల్లలకు ఉచిత లేదా రాయితీపై అంతర్జాతీయ స్థాయి శిక్షణను అందిస్తాం. ఈ సేవ చేసే గొప్ప భాగ్యాన్ని,అవకాశాన్ని నాకు కల్పించాలని అందరినీ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని ఆవేదనతో కూడిన అభ్యర్థన చేశారు.

**ముగింపు: తల్లిదండ్రుల నవ్వే మా బహుమతి**

ఆర్టిజం పిల్లల తల్లిదండ్రుల ముఖాల్లో సంతోషాన్ని చూడటమే బటర్‌ఫ్లై స్పెషల్ వింగ్ యొక్క ఏకైక ప్రత్యేకత, లక్ష్యం.నిరాశలో ఉన్న ఎంతోమంది తల్లిదండ్రులకు ఆశల దీపంగా మారుతూ, అంతర్జాతీయ అవార్డులతో తెలుగు జాతి ఖ్యాతిని పెంచిన డాక్టర్ లక్ష్మి ఆకులను బటర్‌ఫ్లై స్పెషల్ వింగ్ బృందాన్ని పలువురు ప్రముఖులు అభినందిస్తున్నారు.

# భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతగా చేపట్టాలి

◇ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

◇ భూ భారతి విజయవంతమైన అమలుకు భూ రీ-సర్వేనే కీలకం

◇ మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయాలి

◇ రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ. 60 చెల్లింపు

◇ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీని వేగవంతం చేయాలి

◇ ఆగస్టు 15 నాటికి ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందించాలి

◇ భూ రీ-సర్వే, ఇందిరమ్మ ఇండ్లు, సాదా బైనామా దరఖాస్తులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు,2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ,పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై మంత్రి, శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరలేకపోయామని తెలిపారు.ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.26 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి,హైకోర్టు సమస్యను కూడా పరిష్కరించినప్పటికీ అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉ ఒదని, తిరస్కరణ లకు గల కారణాలను గుర్తించి పరిష్కరించా లని అధికారులను ఆదేశించారు.భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు.ఇందు కోసం శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు.పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి ములుగుమాడు గ్రామ రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు.తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపట్టినట్లు తెలిపారు.రీ-సర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అవసరమైన సిబ్బంది,పరికరాలు, మౌళిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు.ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని, మార్చి-2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్లకు గడువిచ్చి,గడువులోగా చేరని వారి లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. లైసెన్స్ సర్వేయర్లకు బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా తీసుకుంటామని వెల్లడించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి నోటీసులు త్వరిత గతిన జారీ చేయాలని సూచించారు. పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీ-సర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు.మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండవ విడతలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్ మాట్లాడుతూ తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూ రీ-సర్వేను నవంబర్ లోపు పూర్తి చేయాలని, రెండవ విడతలో మరో 70 గ్రామాల్లో మార్చి-2027లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే పూర్తయితే సాదాబైనామా దరఖాస్తుల తిరస్కరణలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు.తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో గుడిసెలను గుర్తించిన వాటిలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి ఆగస్టు నాటికి రెండు లక్షల ఇళ్ల లక్ష్యాన్ని చేరుకోవాలని,పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సూచించారు.సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు,గురుకులాల విద్యార్థుల యూనిఫాంలన్నీ స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారానే కుట్టిస్తున్నామని తెలిపారు.టెండర్ ఆలస్యంతో వస్త్రం ఆలస్యంగా వచ్చినప్పటికీ జూలై 15లోపు రెసిడెన్షియల్ బాలికలకు, జూలై 30లోపు బాలురకు యూనిఫాంలు అందించాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతివిద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు, డీఆర్‌డీఏ, గురుకులాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల టైలర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని తెలిపారు.ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో భూ రీ-సర్వే చేపట్టామని, నాలుగు యంత్రాలను సీఎస్ఆర్ నిధుల ద్వారా కొనుగోలు చేశామని తెలిపారు. గ్రామాల మధ్య సరిహద్దు సమస్యలపై ప్రత్యేక సమన్వయంతో ముందుకు సాగుతున్నామని, భూ రీ-సర్వేపై ప్రజలు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సర్వే అనంతరం నోటీసులు జారీ చేస్తుండగా ఇప్పటివరకు కుటుంబ వివాదాలు మినహా పెద్దగా అభ్యంతరాలు రాలేదన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి,కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ ఎన్.శ్రీనివాస్,తహసీల్దార్లు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఎలుకల మందు తాగిన

## వ్యక్తిని కాపాడిన 108 సిబ్బంది

**సత్తుపల్లి జూలై11(ప్రజా జ్యోతి)** ఓ వ్యక్తి మద్యానికి బానిసై, కుటుంబ కలహాలతో ఎలుకల మందు తాగి ఆత్మహత్యకు



పాల్పడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాలు ప్రకారం, మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన సానిక పుల్లయ్య ఎలకల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి సమాచారం అందించగా ఈఎంటి గొల్లమండల కృష్ణ, వాహన చోదకుడు కట్టం మహేష్ సంఘటన స్థలాన్ని చేరుకొని,ఆక్సిజన్ అందిస్తూ,ఇంజక్షన్లు ఇస్తూ, ధైర్యాన్ని అందిస్తూ,స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చినారు. సత్వర వైద్య సదుపాయం అందించడం ద్వారా, ప్రాణాపాయ స్థితి నుంచి కోరుకున్నాడు.వీరి సేవలను చూసి ప్రోగ్రాం మేనేజర్ షేక్ నజరుద్దీన్, 108 మేనేజర్ ఆవులూరి దుర్గా ప్రసాద్, గ్రామస్తులు అభినందించారు.

## సర్ కార్యక్రమంలో ఇంటింటి సర్వే

◇ నిర్వహించిన ముత్తారం బీఆర్ఎస్ నాయకులు



**ముదిగొండ జులై 11(ప్రజాజ్యోతి)** ముదిగొండ మండలం ముత్తారం గ్రామంలో కొనసాగుతున్న సర్ కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఎల్ఏలు నారాపొంగు కిరణ్, తాళ్ల రమేష్ ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ, అవసరమైన చోట ఓటర్ పత్రాలను నింపించారు.ఈ సందర్భంగా ఓటర్లకు నమోదు ప్రక్రియ, వివరాల సవరణ, అవసరమైన పత్రాల గురించి అవగాహన కల్పించారు.ప్రతి అర్హులైన ఓటరు తమ వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు మూల శ్రీనివాస్,అమరగాని రామరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మూడో డిస్కం సేవలు

మొదటిపేజీ తరువాయి..

స్పష్టం చేసింది. రాష్ట్రంలో మూడో డిస్కం ఆవిర్భవించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న తెలంగాణ రైతు విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఆర్ పీడీసీఎల్)కు విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) లైసెన్స్‌ను జారీచేసింది. తెలంగాణ రైతు విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఆర్ పీడీసీఎల్)కు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్ సీ) విద్యుత్ పంపిణీ లైసెన్స్ మంజూరు చేసింది. ఉగాది పర్వదినం అయిన మార్చ్ 19న టీజీఆర్‌పీడీసీఎల్ లైసెన్స్ కోసం టీజీఎస్‌పీడీసీఎల్, టీజీఎన్ పీడీసీఎల్ దాఖలు చేసిన దరఖాస్తులను కూడా కమిషన్ ఆమోదించింది. టీజీఆర్‌పీడీసీఎల్ కార్యకలాపాలు ప్రారంభమైన తేదీ నుంచి బదిలీ అయ్యే వినియోగదారుల వర్గాలను ఈ రెండు డిస్కంల పరిధి నుంచి తొలగిస్తూ వాటి లైసెన్సులను సవరించింది. మిగతా వినియోగదారులకు సేవలు అందించే బాధ్యతలు, భౌగోళిక పరిధిలో ఎలాంటి మార్పు ఉండదు. మార్పిడి ప్రక్రియ సజావుగా జరిగేలా కమిషన్ కీలక



టీజీఆర్సీకి దరఖాస్తు చేసింది. ఈ లైసెన్స్ దరఖాస్తు పై మే 29న ఈఆర్సీ బహిరంగ విచారణ నిర్వహించింది. బహిరంగ విచారణలో ఈఆర్సీ రైతు సంఘాలు, ఉద్యోగ సంఘాలు, వినియోగదారుల సంస్థలు, విద్యుత్ రంగ నిపుణులు తమ అభ్యంతరాలు, సూచనలను పరిశీలించి, అందిన అన్ని అభిప్రాయాలను అంశాల వారీగా పరిగణనలోకి తీసుకుని కమిషన్ తన ఉత్తర్వుల్లో సమాధానాలు ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కొత్త డిస్కం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు, మిషన్ భగీరథ, సంయుక్త రక్షిత తాగునీటి పథకాలు, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ), ప్రత్యేక పంపిణీ ట్రాన్స్ఫార్మర్ల ద్వారా విద్యుత్ పొందుతున్న మున్సిపల్ తాగునీటి కనెక్షన్లకు సేవలు అందిస్తుంది. ఈ ఉత్తర్వు తేదీ నుంచి నాలుగు నెలల తర్వాత టీజీఆర్‌పీడీసీఎల్ వ్యాపార కార్యకలాపాలు ప్రారంభమవ్వాలని కమిషన్ స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చట్టంలోని సెక్షన్ 131 ప్రకారం చట్టబద్ధమైన ట్రాన్స్ఫర్ స్కీమ్‌ను జారీ చేసిన తర్వాతే టీజీఆర్‌పీడీసీఎల్ లైసెన్స్ అమల్లోకి వస్తుంది. విద్యుత్ చట్టంలోని సెక్షన్ 18 ప్రకారం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం సెక్షన్ 131 ప్రకారం ట్రాన్స్ఫర్ స్కీమ్ జారీ చేసి సంబంధిత ఆస్తులు, అప్పులు, వినియోగదారులను టీజీఆర్ పీడీసీఎల్‌కు బదిలీ చేయాల్సి ఉంటుంది. అయితే 2027-28 టారిఫ్ ప్రతిపాదనలను ఈ ఏడాది నవంబర్ 30లోపు సమర్పించాలి. ఉద్యోగుల హక్కులు, సీనియారిటీ, పెన్షన్, రిజర్వేషన్ రోస్టర్, పదోన్నతి అవకాశాలకు ఎలాంటి నష్టం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయాలని కమిషన్ స్పష్టం చేసింది. రాష్ట్రంలోని వ్యవసాయ వినియోగదారులకు ఉచిత విద్యుత్ సరఫరా యథావిధిగా కొనసాగుతుందని తెలిపింది. భవిష్యత్తులోనూ ఈ విధానంలో ఎలాంటి మార్పు ఉండదని ఈఆర్ సీ స్పష్టం చేసింది. వ్యక్తిగత వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు ఏర్పాటు చేయబోమని ప్రభుత్వం ఇచ్చిన హామీని కూడా కమిషన్ ఉత్తర్వుల్లో నమోదు చేసింది. టీజీఆర్‌పీడీసీఎల్ కూడా ఇతర డిస్కంల మాదిరిగానే టారిఫ్, సేవా ప్రమాణాలు, వినియోగదారుల హక్కులు, నివేదికల సమర్పణ తదితర అన్ని అంశాల్లో తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి పర్యవేక్షణలో పనిచేస్తుంది. మార్పిడి ప్రక్రియను కమిషన్ నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైతే ప్రజాహిత దృష్ట్యా మరిన్ని ఆదేశాలు జారీ చేస్తుంది.

# భూ సమస్యలకు శాశ్వత పరి ష్కారమే భూ రీ-సర్వే లక్ష్యం

### జిల్లా కలెక్టర్లతో వీడియో కా న్ఫరెన్స్‌లో రాష్ట్ర మంత్రి పొం గులేటి శ్రీనివాస్ రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో, జూలై 11, (ప్రజా జ్యోతి) భూ సమస్యలకు శాశ్వత పరి ష్కారం చూపడంతో పాటు భూ భారతి చట్టాన్ని సమర్థ వంతంగా అమలు చేయాలం టే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ- సర్వేను అత్యంత ప్రాధాన్యంతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌ ర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధి కారులను ఆదేశించారు. శని వారం ఖమ్మం సమీకృత కలె క్టరేట్ నుంచి భూ రీ-సర్వే,భూ భారతి అమలు, సాదా బై నా మా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, విద్యార్థులయూ నిఫాంల పంపిణీ తదితర అం శాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ని ర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లో కేష్ కుమార్ పాల్గొన్నారు. క లెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రా జర్షి షా పాల్గొన్నారు. ఈ సం దర్భంగా మంత్రి మాట్లా డు తూ ధరణి స్థానంలో భూభా రతి చట్టాన్ని తీసుకువచ్చి రై తుల భూములకు పూర్తి భద్ర త కల్పించడమే



ప్రభుత్వ ల క్ష్యమన్నారు. ధరణి కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖా స్తుల పరిష్కారానికి కారణా లను గుర్తించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్క రించాలని అధికారులను ఆదేశించారు. భూ భారతి విజయవంతమైన అమలుకు భూ రీ-సర్వే తప్పనిసరి అని నిపుణుల సూచనల మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుం దని తెలిపారు. ఇందుకోసం శి క్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను విని యోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయ ర్లు సమన్వయంతో పనిచే యాలని సూచించారు.పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో చేపట్టిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమైనట్లు మంత్రి తెలిపా రు. తొలి విడతలో ప్రతి జిల్లా లో 70 గ్రామాలను ఎంపిక చే సి రీ-సర్వే చేపడుతున్నామ ని పేర్కొన్నారు. అలాగే సాదా బైనామా దరఖాస్తులను నిబం ధనల మేరకు పరిష్కరించి, అర్హులైన వారికి నోటీసులు త్వరితగతిన జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చి త్రు, ఆర్డీవో జగదీశ్వర్ రావు, ఉట్నూర్ ఆర్డీవో మోహన్ సిం గ్, ఏవో వర్ణ తదితర అధికా రులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించడమే ప్రతి పోలీసు అధికారి లక్ష్యం

**బాసర జోన్ డీఐజీ ఆర్. భా స్కరన్ ఐపీఎస్**

**సమాచార వ్యవస్థను మరింత పటిష్టం చేసుకుని నేరాలను ముందస్తుగా అరికట్టాలి**

**బేసిక్ పోలీసింగ్, విజిబుల్ పోలీసింగ్, ప్రో-యాక్టివ్ పోలీ సింగ్‌ను సమర్థవంతంగా అ మలు చేయాలి**

**సోషల్ మీడియాపై నిరంతర నిఘా కొనసాగిస్తూ విద్వేష పూరిత ప్రచారాన్ని అరికట్టాలి**

**ప్రతి ఎస్‌హెచ్‌ఓ నాయకత్వ లక్షణాలతో పనిచేసి నేర ని యంత్రణలో తనదైన ముద్ర వేయాలి**

ఆదిలాబాద్ బ్యూరో, జూలై 11, (ప్రజా జ్యోతి): ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించడమే ప్రతి పోలీసు అధికారి లక్ష్యమని బాసర జోన్ డిఐజి ఆర్.భాస్కరన్ స్పష్టం చేశారు. శనివారం బా సర జోన్ డీఐజీ ఆర్. భాస్క రన్ ఐపీఎస్ ఆదిలాబాద్ జి ల్లా పర్యటన సందర్భంగా పో లీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా



పోలీసు అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశా రు. ఈ సందర్భంగా జిల్లాకు నూతనంగా విచ్చేసిన డీఐజీకి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పూల మొక్కను అం దజేసి సాదరంగా స్వాగతం ప లికారు. అనంతరం పోలీసు సాయుధ సిబ్బంది ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని డీఐ జీ స్వీకరించి, జిల్లాలోని డీ ఎ స్పీలు, సీఐలు, ఎస్ హెచ్ ఓ లతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. మొదటగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎ స్ జిల్లాలోని శాంతిభద్రతల పరిస్థితులు, నేర నియంత్రణ చర్యలు, పోలీస్ స్టేషన్ల పనితీ రు, బందోబస్తు నిర్వహణ, గ తంలో జరిగిన ముఖ్య సంఘ టనలు, ప్రత్యేక డ్రైవ్‌లు, పో లీసింగ్ విధానాలపై సమగ్రం గా వివరించారు. ఈ సంద ర్భంగా డీఐజీ ఆర్. భాస్కరన్ ఐపీఎస్ మాట్లాడుతూ జిల్లా లో పోలీసుల పనితీరు అభి నందనీయంగా ఉందని, ఇదే క్రమశిక్షణ, అంకితభావంతో ముందుకు సాగాలని సూచిం చారు. ప్రతి ఒక్క ఎస్ హెచ్ ఓ తో ప్రత్యేకంగా మాట్లాడి వివ రాలను అడిగి తెలుసుకున్నా రు. పోలీస్ స్టేషన్ పరిధిలో స మాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసుకుంటూ నేరా లను ముందస్తుగా గుర్తించి సమర్థవంతంగా ని యంత్రిం చాలని తెలిపారు. ప్రతి అధి కారి బేసిక్ పోలీసింగ్‌తో పా టు విజిబుల్ పోలీసింగ్‌కు ప్రా ధాన్యత ఇస్తూ ప్రజల్లో భద్రతా భావం పెంపొందించేలా విధు లు నిర్వహించాలని సూ చిం చారు. ప్రో-యాక్టివ్ పోలీసింగ్ ద్వారా సమస్యలు తలెత్తక ముందే చర్యలు చేపట్టాలని, సోషల్ మీడియాపై నిరంతర నిఘా కొనసాగిస్తూ రెచ్చగొట్టే పోస్టులు, తప్పుడు ప్రచారం, విద్వేషపూరిత సందేశాలపై, మత ఘర్షణలు తలెత్తకుండా వెంటనే స్పందించాలని ఆదే శించారు. ప్రతి ఎస్‌హెచ్‌ఓ నా యకత్వ లక్షణాలను పెంపొం దించుకుని తన పరిధిలో నేర నియంత్రణలో ప్రత్యేక గుర్తిం పు సాధించాలని సూచించా రు. ప్రజలందరితో సమానంగా వ్యవహరిస్తూ వారి



సమస్యల ను సత్వరమే పరిష్కరించే వి ధంగా పనిచేయాలని అన్నా రు. జిల్లా అంతరాష్ట్ర సరిహ ద్దు ప్రాంతం కావడంతో గంజా యి, మాదకద్రవ్యాలు, అక్రమ రవాణా, ఇతర నేర కార్యకలా పాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించా రు. దర్యాప్తు నాణ్యతను మె రుగుపరుస్తూ శాస్త్రీయ, సాం కేతిక ఆధారాలతో కేసుల వి చారణ నిర్వహించి నిందితు లకు కోర్టుల్లో శిక్షలు పడేలా దర్యాప్తు చేపట్టాలని ఆదేశిం చారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో 5 ఎస్ విధానాన్ని అమలు చే స్తూ పరిశుభ్రత, క్రమశిక్షణ, పారదర్శకతకు ప్రాధాన్యత ఇ వ్వాలని, ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణే పోలీసుల ప్రధాన బాధ్యతగా భావించి విధులు నిర్వర్తించాలని తెలిపారు. భ విష్యత్ పోలీసు వ్యవస్థకు ది శానిర్దేశం చేసే నాయకత్వ ల క్షణాలను ప్రతి అధికారి అల వరచుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ గెస్ట్ హౌస్ ప్రాంగణంలో డీఐజీ ఆర్. భా స్కరన్ ఐపీఎస్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ క లిసి మొక్క నాటారు. ఈ కా ర్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) పి. మౌనిక ఐపీ ఎస్, ఉట్నూర్ ఏఎస్పీ రుత్వి క్ సాయి కొట్టే ఐపీఎస్, డీ ఎ స్పీ లు ఎల్. జీవన్ రెడ్డి, ఎం. వెంకట నరసయ్య, కమతం ఇంద్రవర్ధన్, పోలీస్ కార్యాల య ఏవో శివకుమార్, సూప రింటెండెంట్లు సులోచన, సం జీవ్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐ లు, డీసీఆర్‌బీ, ఐటీ కోర్, క మ్యూనికేషన్ విభాగం సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

## కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ కరువు

మొదటిపేజీ తరువాయి..

ఫోటోలు చూపి కన్నెపల్లి మునిగిందని అడ్డమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒకవైపు నీళ్లు లేక రైతులు ఏడుస్తుంటే.. రేవంత్ రెడ్డి ఏమో మా మీద కోపంతో నీళ్లు ఉన్నా కూడా ఇవ్వడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఎక్కడా నీళ్లు లేకపోయినా కన్నెపల్లిలో మాత్రం నీళ్లు ఉన్నాయని.. మేడిగడ్డను ముట్టకుండా కన్నెపల్లి నుండి అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి, మిడ్ మానేరు అన్ని జలాశయాలు నింపొచ్చునని కేటీఆర్ వివరించారు. రిటైర్డ్ ఇంజనీర్ల నివేదిక చూసి అయినా సోయి తెచ్చుకో రేవంత్ రెడ్డి అని కేటీఆర్ హితవు పలికారు. మేడిగడ్డ గేట్లు మూసివేయకుండానే కన్నెపల్లి పంప్ హౌస్ నుండి నీళ్లు లిఫ్ట్ చేయవచ్చు అని రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం ప్రభుత్వానికి లేఖ రాసింది. కన్నెపల్లి వద్ద ప్రస్తుతం 96.79 మీటర్ల నీళ్లు ప్రవహిస్తున్నాయి, కానీ 94 మీటర్లకే పంపులు ఆన్ చేయవచ్చు. మరో 100 రోజులు కన్నెపల్లి వద్ద ఇదే తరహా ప్రవాహం ఉంటుంది. 100 రోజుల్లో రోజుకి 2 టీఎంసీల చొప్పున 200 టీఎంసీలు లిఫ్ట్ చేస్తే, గోదావరి బేసిన్లో ఉన్న అన్ని రిజర్వాయర్లు నింపి సస్యశ్యామలం చేసే అవకాశం ఉందని ప్రభుత్వానికి రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం ప్రభుత్వానికి లేఖ రాసిందన్నారు. మా మీద కక్షతో రైతుల నోట్లో మట్టి కొట్టకు.. కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేసే కుట్రలో రైతులకు నీళ్లు ఇవ్వకుండా వాళ్లని ఆగం చేయకు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ కోరారు. గోదావరిలో కళ్ల ముందు లక్ష క్యూసెక్కుల నీళ్లు వరదలాగా కిందకి పోతుంటే అక్కడ ఎత్తిపోయడానికి నీళ్లు లేవు అన్నవాడు బుద్రతక్కువ వాడా..? లేదా రైతుల కోసం ఈ పని చేయమన్నోడు బుద్రతక్కువ వాడా..? అని కేటీఆర్ అన్నారు. కన్నెపల్లి వద్ద 93 మీటర్ల నుండే నీళ్లు ఎత్తిపోసే అవకాశం ఉంటే.. రాజకీయ ద్వేషంతో కళ్లు మూసుకున్న రేవంత్ రెడ్డి బుద్రతక్కువ వాడివో కాదో చెప్పాలన్నారు. అలాగే మేడిగడ్డ వద్ద 97 మీటర్ల ఎత్తులో నీళ్లు పోతుంటే కళ్లు ఉండి చూడలేని నువ్వు బుద్రతక్కువ వాడివా.. లేదా వాస్తవాలు చూపించే మేము తెలివి లేనివాళ్లమో చెప్పాలని డిమాండ్ చేశారు. పోలవరం వల్ల మునిగే భద్రాచలాన్ని పట్టుకొని మేడిగడ్డ వల్ల మునిగిపోతుంది అంటున్న నీకు బుద్రలేదు.. అంటూ మండిపడ్డారు. రైతాంగం మొత్తం కన్నెపల్లి నుండి నీళ్లు ఇవ్వమంటే పట్టించుకోని వాడిని బుద్రతక్కువ వాడు అనాలా లుచ్చా అనాలా..? అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. గురువు కోసం నీళ్లు కిందకి వదులుతున్నావా..? అని రైతులు అడిగితే దానికి సమాధానం చెప్పే దమ్ము లేని దద్దమ్మ అనాలా, దరిద్రుడు అనాలా, ఏమనాలో చెప్పాలని కేటీఆర్ అడిగారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నది కాలం తెచ్చిన కరువు కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కుటిల బుద్ధితో తెచ్చిన కరువు అని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. గోదావరి నదిలో కావలసినన్ని నీళ్లు ఉన్నప్పటికీ, కేసీఆర్‌కు ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న ఈర్ష్యతో కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లను ప్రభుత్వం కావాలనే ఆన్ చేయడం లేదని విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం తిమ్మాయ్ పల్లి గ్రామంలో జరిగిన పెద్దమ్మ దేవాలయ ఉత్సవాల్లో హరీష్ రావు పాల్గొని మాట్లాడారు. సిద్దిపేట జిల్లా పెద్దమ్మ తల్లి రేవంత్ రెడ్డికి సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుకున్నట్లు వెల్లడించారు. ఎంతటి కరవు వచ్చినా రైతాంగానికి నీరందించేలా కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని, మోటార్లు ఆన్ చేస్తే రంగనాయక సాగర్ నిండి, సిద్దిపేట నియోజకవర్గంలోని దాదాపు 70 నుంచి 80 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని స్పష్టం చేశారు. కాళేశ్వరంతో ఒక్క ఎకరం కూడా పండలేదని వెల్లడించిన ముఖ్యమంత్రి తిమ్మాయిపల్లి గ్రామానికి వచ్చి ప్రజలతో మాట్లాడితే అర్థమవుతుందని అన్నారు. తిమ్మాయిపల్లిలో తాగునీటి కోసం మహిళలు ఖాళీ బిందెలతో ఎదురుచూసే పరిస్థితి ఉండేదని, కాళేశ్వరం జలాల రాకతో ఈ ప్రాంతం బంగారు పంటలతో కళకళలాడుతోందని సంతోషం వ్యక్తం చేశారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు నర్మెట ఫ్యాక్టరీ ద్వారా అద్భుతమైన ఆదాయం లభిస్తోందని తెలిపారు.

# బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో వికసిత్ భారత్-2047.. సాంకేతికత పాత్ర' అనే అంశం నిర్వహించిన సదస్సులో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్, చెన్నై, బెంగళూరును కలుపుతూ బుల్లెట్ ట్రైన్లు రానున్నాయని తెలిపారు. యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఏపీకి ఇచ్చిన రైల్వే బడ్జెట్ రూ.880 కోట్లు మాత్రమే.. మోదీ సర్కార్ కేవలం తెలంగాణకే రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ఆధునికంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. దేశ వ్యాప్తంగా 1,300 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పనులు చేపట్టామని వివరించారు. ఇప్పటికే 260 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పూర్తయ్యిందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణలో 40 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు నిధులు ఇచ్చామన్నారు. దేశంలో 7 బుల్లెట్ ట్రైన్స్ ప్రకటిస్తే.. అందులో తెలంగాణకు 3 దక్కాయని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కారణంగానే తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్స్ దక్కాయని వెల్లడించారు. ఇవి అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్ నుంచి విజయవాడకు కేవలం 1 గంట 10 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి ముంబైకి 2 గంటల 20 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి చెన్నయ్‌కి రెండు గంటల్లో వెళ్లవచ్చని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ దేశంలో పెద్ద మార్పునకు శ్రీకారం చుట్టబోతోంది. కొంతమంది దీని క్రెడిట్ తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రెడిట్ కేవలం నరేంద్ర మోదీకి మాత్రమే దక్కుతుందని అన్నారు. 'వికసిత్ భారత్-2047' లక్ష్య సాధనలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని అశ్విని వైష్ణవ్ అన్నారు. వందేభారత్ రైళ్లు ప్రపంచస్థాయి సాంకేతిక ప్రమాణాలతో రూపొందించబడ్డాయని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. తెలంగాణకు ఇప్పటికే ఐదు వందేభారత్ రైళ్లు అందుబాటులోకి వచ్చాయని, త్వరలో మరిన్ని సేవలు ప్రారంభమవుతాయని చెప్పారు. గత 12 ఏళ్లలో దేశవ్యాప్తంగా 36,000 కి.మీ. కొత్త రైల్వే ట్రాక్‌లు నిర్మించామని తెలిపారు. అలాగే 2,700 కి.మీ. డెడికేటెడ్ ÷-రెట్ కారిడార్ పూర్తి చేసినట్లు వెల్లడించారు. దేశంలోని రైల్వే నెట్‌వర్క్‌లో 99.4శాతం విద్యుద్దీకరణ పూర్తయిందని, దీంతో డీజిల్‌పై ఆధారపడటం దాదాపు పూర్తిగా తగ్గిపోయిందని చెప్పారు. తెలంగాణకు ఇప్పటికే ఐదు వందేభారత్ రైళ్లు అందుబాటులోకి వచ్చాయని, త్వరలో మరిన్ని సేవలు ప్రారంభమవుతాయని చెప్పారు.
ప్రపంచవ్యాప్తంగా సెమీకండక్టర్ పరిశ్రమలో దాదాపు 10 లక్షల మంది నైపుణ్యం కలిగిన ఉద్యోగుల కొరత ఉందని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

# ప్రభుత్వంపై ప్రతిపక్షాల దుష్ప్రచారం



మొదటిపేజీ తరువాయి..

కాళేశ్వరంపై ఎంపీ ఈటల అవాస్తవాలు చెప్పారని ధ్వజమెత్తారు. ఎంపీ ఈటల అంటే తమకు గౌరవమేనని తెలిపారు. ఆ వ్యాఖ్యలతో ఈటల తన గౌరవం పోగొట్టుకున్నారని విమర్శించారు. ప్రజలకు వాస్తవాలు తెలిపేందుకే తాము ప్రయత్నిస్తున్నామని అన్నారు.
శనివారం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ప్రజలను తప్పుదోవ పట్టించేలా బిఆర్ఎస్ నేతలు, ఎంపి ఈటెల చేస్తున్న ప్రకటనలు దారుణమని అన్నారు. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కూడా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఎన్‌డిఎస్ఏ ఇచ్చిన నివేదిక, ఆదేశాల మేరకు తాము నడుచుకుంటున్నామని స్పష్టం చేశారు. కేంద్రంలో పలుకుబడి ఉన్న బిజెపి ఎంపిగా ఈటెల రాజేందర్ జలశక్తి మంత్రిత్వ శాఖను కలిసి, ఎన్‌డిఎస్ఏ ఆధ్వర్యంలో కాళేశ్వరం నీటిని ఎత్తి పోస్తే తమకు అభ్యంతరం లేదని తేల్చి చెప్పారు. ఎన్‌డిఎస్‌ను కలసి నీటిని ఎత్తి పోసేందుకు అనుమతి తెస్తే అందుకు ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం ఉండబోదన్నారు. ఎన్‌డిఎస్ఏ ఆదేశాల మేరకు మేడిగడ్డ గేట్లు ఎత్తే ఉంచామని అన్నారు. మేడిగడ్డ గేట్లు మూస్తేనే కన్నెపల్లి వద్ద పంపులు నడపడానికి వీలుంటుంద న్నారు. అలా కాకుండా పారుతున్న నీటని ఎత్తిపోయడం సాధ్యం కాదన్నారు. ఇకపోతే పట్టిసీమ కోసం నీటిని వదులుతున్నామని చేస్తున్న ఆరోపణలపైనా సిఎం మండిపడ్డారు. పోలవరం పూర్తి చేసుకునే వరకు పట్టిసీమను కట్టుకున్న విషయం ఆనాటి మంత్రి హరీష్ రావుకు తెలియదా అన్నారు. కావాలనే బురదజల్లే ప్రయత్నాలు చేయడంపై మండిపడ్డారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నీటిని ఎత్తి ప ఓయడం కుదరదని సిఎం తేల్చారు. ఒకవేళ గేట్లు మూస్తే భద్రాచలం వరకు ముంపు తప్పదని ఎన్‌డిఎస్ఏ తెలిపిందని అన్నారు. కేసీఆర్ హయాంలో 2019 జూన్ 21వ తేదీన కాళేశ్వరం ప్రారంభించాక, కేసీఆర్ హయాంలోనే మేడిగడ్డ లోపాలు బయటపడ్డాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ప్రారంభించిన 11 నెలల్లోనే లోపాలు బయటపడ్డాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణంలో లోపాలు ఉన్నాయని.. 2020 మే 18వ తేదీన ఈఈ రమణారెడ్డి కేసీఆర్ ప్రభుత్వానికి లేఖ రాశారని ప్రస్తావించారు. లోపాలు సవరించాలని అప్పట్లోనే ఇంజినీర్లు సూచించారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యంతో లోపాలు పెరిగి పెద్దవై బ్యారేజ్ కుప్పకూలిందన్నారు. 2022 జులై 14వ తేదీన వరదలకు కన్నెపల్లి పంప్‌హౌస్ దెబ్బతిందని చెప్పారు. ఇప్పటికీ కన్నెపల్లి పంప్‌హౌస్ వినియోగంలోకి రాలేదని తెలిపారు. 2023 అక్టోబర్ 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని ప్రస్తావించారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై.. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే ఎన్డీఎస్ఏ కమిటీ ఏర్పాటు చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు నీటి నిల్వకు అనుకూలం కావని ఎన్డీఎస్ఏ తేల్చిచెప్పిందని అన్నారు. ప్లానింగ్, డిజైనింగ్, నిర్మాణం, నిర్వహణ లోపాలపై.. గతంలోనే ఎన్డీఎస్ఏ కమిటీ నివేదిక ఇచ్చిందని ప్రస్తావించారు. ప్రాథమిక, తుది నివేదికల్లో ఎన్డీఎస్ఏ అదే విషయం చెప్పిందని అన్నారు. లోపాలు సవరించాలని నిపుణులు చెప్పినా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. మొదట్లోనే స్పందించకపోవడంతో ఈ సమస్య పెద్దది అయిందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీశ్‌రావు తమ ప్రభుత్వంపై పదేపదే అబద్దాలు ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.


## వియత్నాం బోటు ప్రమాదంపై సిఎం దిగ్భ్రాంతి

హైదరాబాద్,జులై 11(ప్రజాజ్యోతి): వియత్నాంలో జరిగిన బోటు ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. వియత్నాంలోని ఫూ క్వాక్ ద్వీపంలో పర్యటనకు వెళ్లిన భారతీయులు బోటు ప్రమాదంలో మృతిచెందారనే సమాచారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు. వియత్నాం పర్యటనకు వెళ్లిన తెలుగు రాష్ట్రాలకు చెందిన కొందరు పర్యాటకులు అక్కడ బోటు ప్రమాదంలో మరణించారనే సమాచారంపై సీఎం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద వివరాలను తెలుసుకోవడంతో పాటు సహాయక చర్యలను ముమ్మరం చేయడంలో కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు వియత్నాంలోని భారతీయ ఎంబసీ కార్యాలయ అధికారులతో సంప్రదింపులు జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ ప్రమాదంలో తెలుగువారు ఉన్నారని ప్రాథమిక సమాచారం అందిన నేపథ్యంలో పూర్తి సమాచారం తెలుసుకోవాలని సీఎం సూచించారు. ఈ ఘటనలో క్షతగాత్రులకు అవసరమైన వైద్యం అందించడానికి చర్యలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. బాధితులకు తమ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా కల్పించారు. బాధితుల కుటుంబాల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. 4 హెల్ప్‌లైన్ నంబర్లు విడుదల చేసినట్లు చెప్పుకొచ్చారు. సమాచారం కోసం వెంటనే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## సీఎం రేవంత్‌తో ఎమిరేట్స్ ప్రతినిధుల భేటీ

మొదటిపేజీ తరువాయి..

ఎమిరైట్స్ విమాన సర్వీసులను మరిన్ని పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. తెలంగాణలో మరో రెండు కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు కాబోతున్న నేపథ్యంలో అక్కడ కూడా ఎమిరైట్స్ ఆపరేషన్స్ కొనసాగించాలని సీఎం సూచించారు. విమాన సర్వీసులకు కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గచ్చిబౌలి స్పోర్ట్స్



యూనివర్శిటీలో క్రీడాకారులకు శిక్షణ అందించేందుకు స్పాన్సర్‌షిప్‌నకు ముందుకు రావాలని సీఎం కోరారు. ఈ విషయంపై ఎమిరైట్స్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సానుకూలంగా స్పందించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967